

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 42 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మే. 28, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




### ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతి సృష్టిస్తే

## మౌనంగా ఉండబోం:మోదీ

**న్యూఢిల్లీ,మే,27:** దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు. "ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది.

## రెండో విడత పద్మ పురస్కారాలు

### శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

### ఢిల్లీలో ఘనంగా పద్మ పురస్కారాల రెండో విడత కార్యక్రమం






**న్యూఢిల్లీ,మే,27:** దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పుర స్కారాలను అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వంమొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19మందికి పద్మభూషణ్,113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

### రాజీవ్ యువ వికాసం ద్వారా..

## యువతకు ప్రయోజనం

- రాజీవ్ యువ వికాసం పథకం.. డిప్యూటీ సీఎం కీలక ప్రకటన
- రాజీవ్ యువ వికాసం పథకంపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క సమీక్ష
- జూన్ 2 నుంచి 9 వరకు మంజూరు పత్రాల పంపిణీకి నిర్ణయం
- జూన్ 15 తర్వాత యూనిట్ల గ్రౌండింగ్ ప్రారంభం
- అక్టోబర్ 2 నాటికి 5 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక
- తొలి దశలో లక్ష రూపాయలలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ జారీ





**హైదరాబాద్, మే,27, తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్‌యువ వికాసం పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా యువతకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సం బంధించిన మంజూరు పత్రాలను జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం, జూన్ 15వ తేదీ తర్వాత ఎంపికైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 5 లక్షల మంది యువతకు ఈ పథకం ద్వారాలబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు.



### దేశవ్యాప్తంగా 106 శాతం

## అధిక వర్షపాతం నమోదు అంచనా..!

### మధ్య, దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వానలు

**హైదరాబాద్,మే,27,తెలంగాణ పత్రిక:** యావత్ భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 2025 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగ ళవారం కీలక ప్రకటన చేసింది. దేశ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఊరటనిస్తూ, ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో (జూన్ నుంచి సెప్టెం బర్ వరకు) దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమో దవుతుందని ఐఎండీ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది.



## జ్యోతి మల్హోత్రా ఫోన్, ల్యాప్‌టాప్‌లో 12 టీబీల డేటా

### పాక్ ఏజెంట్లతో నేరుగా చాటింగ్..!

*పాక్ ఐఎస్ఐతో మాట్లాడుతున్నానని జ్యోతికి ముందే తెలుసు: దర్యాప్తు వర్గాలు!*

**న్యూఢిల్లీ,మే,27:** పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేసిన ఆరోపణలతో అరెస్టైన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాను సంప్రదిస్తున్న పాకిస్థానీ అధికారులు ఐఎస్ఐతో కలిసి పనిచేస్తున్నారన్న విషయం జ్యోతికి ముందే తెలుసని దర్యాప్తు సంస్థల వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ ఆమె ఏమాత్రం భయపడకుండా వారితో సంబంధాలు కొనసాగించినట్లు పేర్కొన్నాయి. జ్యోతి మల్హోత్రా నుంచి స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపగా అధికారులు కీలక సమాచారాన్ని గుర్తించారు. ఆమె ఇదివరకే డిలీట్ చేసిన డేటాను కూడా అధికారులు రికవరీ చేశారు. ఈ డేటా మొత్తం సుమారు 12 టెరాబైట్ల వరకు ఉందని సమాచారం. ఈ భారీ డేటాను ప్రస్తుతం అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తాను ఐఎస్ఐకి చెందిన వ్యక్తులతోనే మాట్లాడుతున్నానని స్పష్టంగా తెలిసినప్పటికీ జ్యోతి వారితో సంబంధాలు కొనసాగించినట్లు ఈ డేటా ఆధారంగా ప్రాథమికంగా నిర్ధారించారు. జ్యోతిమల్హోత్రా నేరుగా నలుగురు పాకిస్థానీఐఎస్ఐ ఏజెంట్లతో మాట్లాడినట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి.వీరిలో డానిష్, అహ్సన్,షాహిద్ అనే ముగ్గురి పేర్లు బయటకు వచ్చాయి. ఐఎస్ఐలో ఈ ఏజెంట్ల హోదాలు, వారి బాధ్యతలు ఏమిటనేది నిర్ధారించుకునే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. మరోవైపు, జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌లో ఉన్న సమయంలో ఆరుగురు వ్యక్తులు ఏకే47 తుపాకులతో ఆమెకు భద్రత కల్పించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. వారు ధరించిన జాకెట్లపై "నో ఫియర్" అని రాసి ఉండటం గమనార్హం. 2023లో వీసా కోసం పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినప్పుడు తనకు తొలిసారిగా డానిష్ అనే వ్యక్తి పరిచయమయ్యాడని జ్యోతి విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. పాక్ హైకమిషన్ కార్యాలయానికి వీసా కోసం వచ్చే వారిని డానిష్ ట్రాప్ చేసి, వారిని గూఢచర్యం కోసం వాడుకునేవాడని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే యూట్యూబర్ జ్యోతి కూడా వీసా కోసం వెళ్లగా, ఆమెను డానిష్ తన వలలో వేసుకున్నట్లు తెలుస్తోంది.

### కేసీఆర్ కుటుంబంలో తారాస్థాయికి

## అంతర్గత విభేదాలు

### పార్టీలతో కుదిరిన డీల్ బయటపడిందనే కవిత ఆందోళన: బీజేపీ నేత ప్రభాకర్

### బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని ఆరోపణ..!

### రాబోయే ఆరు నెలలు తెలంగాణకు, బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్య



**హైదరాబాద్, మే,27, తెలంగాణ పత్రిక:** ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాసిన అంశంపై బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో త్వరలో మరో సంచలనం చోటు చేసుకోనుందని ఆయన అన్నారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,ఆకుటుంబంలో అంతర్గత కలహాలు తీవ్ర స్థాయికి చేరాయని, కవిత భవిష్యత్తులో మరో షర్మిలగా మారే అవకాశాలున్నాయని జోస్యం చెప్పారు."కవిత బాధ... తాను కేసీఆర్‌కు రాసిన లేఖ బయటపడిందని కాదు.. రాజకీయ పార్టీలతో రహస్యంగా కుదిరిన ఒక ఒప్పందం బహిర్గతమైందనేదే ఆమె అసలు ఆవేదన" అని ప్రభాకర్ ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడిన వారిని కాపాడుకోవడానికి వీరంతా ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని, ఇరు పార్టీల నేతల మధ్య రాజీ కుదిరిందని ఆయన ఆరోపించారు. ఈ రహస్య ఒప్పందం విషయం ఎలా బయటకు పొక్కిందనే అంశంపై కేసీఆర్ కుటుంబంలోని నలుగురు కీలక సభ్యుల మధ్య తీవ్రంగా చర్చలు, వాదోపవాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అలాగే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అత్యంత కీలకం కానుంది" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నిజ స్వరూపాలను ప్రజల ముందుంచుతామని, వారి బండారాన్ని బయటపెడతామని హెచ్చరించారు.



## ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు గడువు పెంపు

### జులై 31 నుంచి సెప్టెంబర్ 15కు గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,మే,27:**ఆదాయ పన్ను రిటర్నులదాఖలుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. 2025-26 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఈ గడువు 2025 జులై31తో ముగియాల్సి ఉండగా,ఇప్పుడు దానిని సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్‌ను జారీ చేయడంలో కొంతజాప్యం జరగడం ఈ గడువు పొడిగింపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ విషయంపై ఆదాయపు పన్ను శాఖ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేసింది. "2025-26మదింపు సంవత్సరానికి నోటిఫైచేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం అవసరం.


## పహల్గామ్‌లో జమ్ము కశ్మీర్ కేబినెట్ భేటీ..

- పహల్గామ్ ఉగ్రదాడి ఘటన స్థలంలో జమ్ముకశ్మీర్ కేబినెట్ ప్రత్యేక సమావేశం
- పిరికిపంద చర్యలకు భయపడబోమంటూ ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక
- పర్యాటకాన్ని ప్రోత్సహించి, స్థానికులకు ధైర్యం చెప్పడమే లక్ష్యం
- ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాజధానుల బయట తొలి కేబినెట్ భేటీ ఇదే



**న్యూఢిల్లీ,మే,27:** ఉగ్రవాదుల పిరికిపంద చర్యలకు ఏమాత్రం భయపడేది లేదని జమ్ముకశ్మీర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల ఉగ్రదాడి జరిగిన పహల్గామ్ లోనే తాజాగా ప్రత్యేక కేబినెట్ సమావేశాన్ని నిర్వహించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమదృఢ సంకల్పాన్ని చాటింది. తననేతృత్వంలో జరిగిన ఈ సమావేశం, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో వేసవి రాజధాని శ్రీనగర్ లేదా శీతాకాల రాజధాని జమ్ము వెలుపలజరగడం ఇదే మొదటిసారని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్వయంగా వెల్లడించారు. గత ఏప్రిల్ 22న పహల్గామ్ లోని ప్రకృతి అందాలకు నెలవైన బైసరన్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పో యారు. ఈ దారుణ ఘటనతో పర్యాటకుల రాక గణనీ యంగా తగ్గిపోయింది. దీంతో, ప్రధానంగా పర్యాటకం పైనే ఆధారపడి జీవిస్తున్న స్థానిక ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు,వారిలో నెలకొన్న భయాందోళనలను దూరంచేసేందుకు ఈసమావేశం నిర్వహించినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మీడియాకు తెలిపారు. "ప్రజల ధైర్యానికి మేం సెల్యూట్ చేస్తున్నాం. పర్యాటకాన్ని తిరిగిప్రోత్సహించేందుకేపహల్గామ్ వచ్చాం. ఆ దిశగా మా చర్యలు కొనసాగుతాయి" అని ఆయన అన్నారు. పహల్గామ్ క్లబ్‌లో జరిగిన ఈ సమావేశానికి సంబంధించిన దృశ్యాలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "ఉగ్రవాదుల పిరికిపంద చర్యలకు ఏమాత్రం భయపడేదిలేదనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చేందుకే ఇక్కడకు వచ్చాం.

## త్వరలో కొండాపూర్ కొత్త ఫ్లైఓవర్ ప్రారంభం



**హైదరాబాద్, మే,27, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వాహనదారులకు ఇది శుభవార్త. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ఒకటి తుది దశకు చేరుకుంది. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి నేరుగా కొండాపూర్ వెళ్లేందుకు వీలుగా నిర్మిస్తున్న అత్యాధునిక మల్టీలెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ కొత్త వంతెన అందుబాటులోకి వస్తే, ఐటీ హబ్‌కు ప్రయాణం మరింత సులభతరం కానుంది. ఈ ప్రతిష్ఠాత్మక ఫ్లైఓవర్‌ను జూన్ మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# జర్నలిస్టు మునీర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్ కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణంలో, మునీర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి, సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ.. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు. అని దేశంలో ఏ మారు మూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో, ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. సింగరేణి ప్రాంతంలో దిక్కు మొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్టయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిలబడి కొట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి, వెలుగు, నమస్తే తెలంగాణ, జనం సాక్షి పత్రికలో బ్యూరో చీఫ్, కాలమిస్ట్ గా వ్యవహరించారు. హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు. 'న్యూస్ ఈజ్ పీపుల్. పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్. లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని సల్మాన్ అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్, పి వై ఎల్, రంగాల నాయకులు కూడా పాల్గొని మునీర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు శెట్టి వరకరాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూజల సందీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిదతపల్లి యాకయ్య, పి వై ఎల్ నాయకులు రాయుడు, ఐజేయు ముఖ్య సలహాదారుడు బొజ్జ సునీల్, మండల ప్రచార కార్యదర్శి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్, తాటి సుదర్శన్, దేవేందర్, వినయ్, దేసూ వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫాములు సిద్ధంగా ఉంచాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, మే 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** పాఠశాలలో ప్రారంభానికి ముందే యూనిఫాం లు సిద్ధంగా ఉంచాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యూనిఫాం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫాం లను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో 72,081 యూనిఫాం లకు గాను, 34428 మంది మగపిల్లలు, 37653 మంది ఆడపిల్లలకు యూనిఫాం పంపిణీ చేయవలసి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు సిద్ధం చేసిన వివరాలు, విద్యార్థుల కొలతలు, కుట్టు విధానం, కటింగ్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 183 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 3.20 కోట్ల రూపాయలు బెనిఫిట్ పొందడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం. పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని బోర్వెల్ రేవర్స్ ట్రక్కర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో కేటాయించిన రేవర్స్ ట్రక్కర్స్ లను త్వరగా నిర్మించాలని, రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మండల ప్రత్యేక అధికారిణి, జిల్లా ఉద్యాన అధికారిణి జ్యోతి, డిపిఎం రమేష్, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరినగర్ గ్రామంలో ఆక్టివ్ టిబి కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం క్యాంప్ నిర్వహించడం జరిగింది

### - పాల్గొన్న డాక్టర్లు. నేహా అఫ్రిన్. డాక్టర్ శ్యాంప్రసాద్







**కొత్తగూడెం ఆర్ సి మే 27 (తెలంగాణ పత్రిక).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో టీబీ ముక్త్ భారత్ క్యాంపియన్ లో భాగంగా. డి ఎం అండ్ హెచ్ ఓ. %్ఠ% జిల్లా కలెక్టర్. ఆదేశాల మేరకు. టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ వారి సూచనలతో. పెనగడప వైద్యాధికారి ఆదేశాల మేరకు. ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది..క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్సే.పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని మరియు క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల ?1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుంది. క్షయ వ్యాధి అనుమానితులకు జిల్లా కలెక్టర్ గారి సహకారంతో అందింపబడిన,ఏ ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం కలిగిన హ్యాండ్ హెల్డ్ ఎక్సే పరికరము, ద్వారా చాతి పరీక్ష చేసి వారి వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పెనగడప మెడికల్ ఆఫీసర్ డా. నేహా అఫ్రిన్ గారు హెచ్ ఇ ఓ. కారం. వెంకటేశ్వర్లు. మరియు హెచ్ వి, కారం,చిట్టెమ్మ, మరియు టీబీ సూపెర్వైజర్ రాఫెల్, ఎం ఎల్ హెచ్ పి.లతా జ్ఞానేశ్వరి.ఆశా వర్కర్. సాలెమ్మ దేవి. ఏఎన్ఎం.ఐట్టు. మౌనిక. కోఆర్డినేటర్ టీబీ అలెర్ట్ ఇండియక్ ఎన్జీవో.చిర సాయి కృష్ణ. ఎక్సే. టెక్నీషియన్ , ఆర్ ఎ ఎస్ కె టీం . శేషగిరి నగర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని. టీబీ క్షయ. ఎక్సే వంటి. స్కానింగ్లు తీసుకొని. సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం ప్రత్యేక రైళ్లు





**తెలంగాణ పత్రిక మే 27సంగారెడ్డి** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు %×=జుజ% టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ %జూ•ల% కిషోర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర–%జ్జుడీ+44):%ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %–జ్జుడీ+%43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %–% ఓంకారేశ్వర్) %–% త్రయంబకేశ్వర్ – భీమశంకర్ %–% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ్?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకూరుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712 ,9281495845, 9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరాలకు %ఙ్ఙ. ఱతీష్ఱశీఱబీఱంఎ .ఙశీ% వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు. డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సీటిసి – టూరిజం

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ చట్టాలను అధికారులే వదిలేస్తే ఎలా..?

### - అధికారుల నిలదీసిన. సేవాలాల్ బంజారా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్



**కొత్తగూడెం ఆర్ సి మే 27 (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, సేవాలాల్ బంజారా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ పరిధిలో ఉన్నాయి. కానీ 1/70 చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కేస్తున్నారు. జిల్లాలో అక్రమ కట్టడాలు ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా జి o3 మరియు జి o5 అంతస్తుల వరకు నిర్మిస్తున్నారు కానీ అధికారులు కూడా ఎటువంటి చర్యలు తీసుకోవట్లేరు. ఆదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ కోటర్ అయిన చుంచుపల్లి మండలంలో, విద్యానగర్ గ్రామపంచాయతీ, ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ, లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ, ఏజెన్సీ పరిధిలో ఉన్న 1/70 చట్టాల ప్రకారం బహుళ భవనాలు అంతస్తులు నిర్మిస్తున్నారు.
గ్రామ పంచాయతీ కార్యదర్శులు అనుమతులు ఎలా ఇస్తున్నారో అర్థం కావడం లేదు. బఫర్ జోన్లో ఉన్న స్థలాలు, ప్రభుత్వ స్థలాలకు ప్లానింగ్ అధికారులు కూడా ఎలా అనుమతులు ఇచ్చి సంతకం పెడుతున్నారో పెట్టకపోతే కమిషన్లు రావేమో అని భయం తో చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారా. భద్రాద్రి కొత్తగూడెం లో హెడ్ కోటర్ అయినా మండల పరిధిలో , పంచాయతీ, మున్సిపాలిటీ హైడ్రా అధికారుల ఇంత అవినీతి జరుగుతున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, పట్టణ ప్రజలకు యొక్క అంతకు విడ్డూరంగా అనిపిస్తుంది, చెరువు లు కుంట లు బఫర్ జోన్ లో ఉన్న అపార్ట్మెంట్ కు కట్టేందుకు స్థానిక సంస్థ అధికారులే అనుమతి ఇచ్చారు అంటే వారికి ఎంత వరకు ముడుపులు ముడుతున్నాయో ఇక్కడే అర్థం చేసుకోవచ్చు కొత్తగూడెంలో హఠాత్తుగా హైడ్రా అధికారులు ఆయా అపార్ట్మెంట్ కు చర్యలు తీసుకోవాలన్ని తీసుకొని ఎదల హైడ్రా కమిషనర్. ను ఫిర్యాదు చేయడం జరుగుతుందని సేవాలాల్ బంజారా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# ఆది శీనన్న సాకారంతో నెర వేరిన అంధుడి కళ

### - వట్టెంలా గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం



**వేములవాడ రూరల్, మే,27, తెలంగాణ పత్రిక.** వేములవాడ నియోజకవర్గం పట్టెంల గ్రామంలో 22 మంది లబ్దిదారులకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కృషి, మాజీ ఎంపిపి రంగు వెంకటేశం సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల దక్కాయి. కాగా, రంగు ఎల్లయ్య అనే అంధుడికిఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆది శ్రీనివాస్ గెలిచిన అనంతరం ఇచ్చిన మాట మేరకు రంగు ఎల్లయ్యకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేశారు. ఇందిరమ్మ ఇళ్లు రావడంతో రంగు ఎల్లయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగు ఎల్లయ్య మాట్లాడుతూ ఏడుకొండల వెంకన్నకు ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకున్నానని, నా కష్టాన్ని చూసి సాక్షాత్తు ఏడుకొండల వారే ఆది శ్రీనివాస్ రూపంలో నా కళ సాకారం చేశాడని అన్నాడు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కృషి, మాజీ ఎంపిపి రంగు వెంకటేశం మేలు మరిచిపోలేనని, జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశాడు. గ్రామ ప్రజలు ఆందుడి కల నెరవేరడంతో వేములవాడ ఎమ్మెల్యే ఇచ్చిన మాట మీద కట్టుబడటంతో ప్రజలు ఎమ్మెల్యే కి అభినందలు తెలియజేశారు.

# గ్రామ పంచాయితిల్లో అక్రమ నిర్మాణాలు?

### - పంచాయితీ అధికారుల సహకారాలు
### -పట్టించుకోని జిల్లా పంచాయితీ అధికారి
### - ఫిర్యాదులు వస్తేనే చర్యలు
### -అక్రమనదారుల కే అధికారుల మద్దతు
### -ఫిర్యాదిదారుపై ప్రత్యక్ష పరోక్ష భౌతిక దాడులు
### -అక్రమార్కులు అధికారులు వాడుకుంటున్న "పెద్దాయన"కి ఈ విషయాలు తెలుసా?



**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) 26** మేమెదక్ జిల్లాలోని పలుగ్రామాల్లో మండలాల కేంద్రాలలో అక్రమార్కులు అక్రమని ర్మాణాలకు పాలపడుతున్నారు. పంచాయితీ అధికారులు వారికి వీలయినంతగ తమ సహాయ సహకారాలు అందిస్తు వారుకూడా అక్రమార్కులనుండి తగిన రీతిలో బహుమతులు పొందుతున్నారు.దీనికి వత్తాసుగా డివిజన్ జిల్లా స్థాయి అధికారులు జిల్లా స్థాయి పంచాయితీ అధికారి తమ తమ క్రీందిస్థాయి అధికారులతో ఉన్నా లావాదేవీలు ఇంకా రకరకాల వివిన్న పరిస్థితులు ఒత్తిడుల ప్రభుత్వపెద్దల వస్తే చట్టాం ఆ పిర్యాదు దారుడ్ని నయన బయన లొంగదీసుకుని ప్రయత్నాలను అక్రమార్కులకు నెర్పినెర్పి వారి పబ్బం వీర పని వెళ్లదీయడంలో కీలకపాత్ర పోషిస్తు అన్ని వర్గల వారిని సమస్యలు పడుస్తున్నారని తెలుస్తోంది.ఈ అక్రమార్కుల అక్రమ నిర్మాణాలకు రాష్ట్రం స్థాయి నేత ఒకరి పేరును వాడుకుంటూ ఎప్పుడో ఒకప్పుడు దిగిన ఫోటోలు చూపుతు పనీ కానిచేస్తున్నరన్నది వాస్తవము. జిల్లా స్థాయిలో ఎక్కడెక్కడ ఎలాంటి నిర్మాణాలు అనుమతులు లేనివి ఉన్నా తూతూమంత్రంగా అనుమతులతో నిర్మాణాలు చేపట్టి 'పెద్దమనిషి' పెనుక ఈరకంగా కుట్రలు జరుగుతూ పైకి మాత్రం నక్క వినయాలు నటిస్తు పెనకేసుకు గోతులు తీస్తు కాలం వెల్లదీస్తే అక్రమార్కుల, అధికారుల చిట్టాను త్వరలోనే తెలంగాణ పత్రిక బయటపెడుతుందనేది వాస్తవం.



# తెలంగాణ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా

### - డిస్ట్రిక్ట్ కొత్తగూడెంకు చెందిన మట్టపర్తి రమేష్ ఎన్నిక



**కొత్తగూడెం ఆర్ సి మే 27 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈనెల 26న హైదరాబాదులో స్టేట్ ఒలంపిక్ భవన్ లో స్టేట్ ప్రెసిడెంట్ సెక్రెటరీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు జరగగా కార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్ అశోక్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రతాప్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం సెక్రెటరీగా ధనుంజయ్ గౌడ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కే కృష్ణ ట్రెజర్ మెదక్ ఏ రాజు ఆదిలాబాద్ జాయింట్ సెక్రెటరీ గిరిబాబు రంగారెడ్డి జాయింట్ సెక్రెటరీ నరసింహ జాయింట్ సెక్రెటరీ వరంగల్ అధికారికంగా ప్రకటించడం జరిగినది ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ మరియు బాక్సింగ్ క్రీడాకారులు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మట్టపర్తి రమేష్ ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి హాజరు అయినారు.

# ఘనంగా మాజీ మంత్రి కుమారుడు జన్మదిన వేడుకలు



జగిత్యాల పట్టణం తెలంగాణ పత్రిక మే 27 జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నివాసమైన ఇందిరా భవన్ లో జీవన్ రెడ్డి పెద్ద కుమారుడైన రాంచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన జీవన్ రెడ్డి. ఈ జన్మదిన వేడుకల్లో కుటుంబ సభ్యులు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ద్రవ్యోల్బణం బలహీనం

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది.ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారు పేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మోహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి.

# లోహియా ఎడిబుల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

### - ప్రచార రథాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**జగిత్యాల జిల్లా తెలంగాణ పత్రిక మే 27**ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి హెచ్ ఎస్ ఓ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90 శాతం సబ్సిడీ పై 20 రూపాయలకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80 శాతం నుండి 100 శాతం సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200 రూపాయలు సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.డి ఏ ఓ భాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాల నుండి ఆయిల్ పామ్ సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారని, ఇక్కడి రైతులు కూడా వరి విస్తీర్ణన్ని తగ్గించి ఆయిల్ పామ్ సాగు చేయాలనీ సూచించారు.లోహియా సీఈఓ సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4 న ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని, ప్రతి రైతు ను బంగారు రైతుగా చేసే దిశగా కంపెనీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా కొత్తగా ఆయిల్ పామ్ పెట్టుకునే రైతులకు బంగారు వెండి స్కీమ్స్ గురించి వివరించారు.ఎల్ డి ఎం మాట్లాడుతూ ఆయిల్ పామ్ పెట్టె రైతులకు ఎకరానికి యాభై వేల రూపాయలు టర్మ్ లోన్ ఇస్తున్నామని తెలిపారుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించే వరి నిల్వలు అవసరానికి మించి ఉన్నాయని, కూలీల కొరత అధికంగా ఉందని, వరికి వచ్చే చీడపీడల సమస్య ఎక్కువగా ఉండడం వల్ల లాభసాటి పంటలు పండించాలని, ఆయిల్ పామ్ పంటనే దానికి ప్రత్యామ్నాయమని తెలిపారు.ఆయిల్ పామ్ లో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతరపంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని, ఈ సంవత్సరంలో 3750 ఎకరాలలో ఆయిల్ పామ్ నాటుటకు లక్ష్యం ఉందని తెలిపారు.ప్రతి గ్రామంలో ఆయిల్ పామ్ పైఅవగాహన పెంపొందించడానికి లోహియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, ఆర్డీవో జగిత్యాల లోహియా సిఇఒ సిద్ధాంత్ లోహియా, మార్కెటింగ్ మేనేజర్ ప్రదీప్ పట్నాయక్, జగిత్యాల ఎడిఎ తిరుపతి నాయక్, ఉద్యాన అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్, యుబిఐ చీఫ్ మేనేజర్,లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# టీజేఎఫ్ రజతోత్సవ సభకు తరలిరండి...

### - భువనగిరిలో రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన యాదాద్రి జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ
### - ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (టీజేఎఫ్) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభనకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టియూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ లు పిలుపునిచ్చారు.తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆనాటి సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసుకొని జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. స్వరాష్ట్ర సాధన కోసంఆనాడు ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను హైదరాబాద్ జల విహార్ ఆడిటోరియంలో 31 మే 2025న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారని,ఈ సభను విజయవంతం చేయడానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల రాజు,ఆసంఘం రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖాజా,నీల కిరణ్, బూడిద శ్రీహరి,కేతావత్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు హమీద్ పాషా,గడ్డమీది చంద్రం గౌడ్, జి సంజీవరావు, నర్సింగరావు, కన్నే కంటి శ్రీనివాసచారి,భువనగిరి మండల అధ్యక్షుడు కురిమిండ్ల రాజు గౌడ్, బోయిన మల్లేశం, పిన్నింటి బలరాంరెడ్డి,దండు కృష్ణ, సురుపంగ కుమారస్వామి,ఆలేరు మండల అధ్యక్షుడు గుండు మహేందర్, చెన్రాజు శేఖర్, పిట్టల రమేష్, బూడిద రిషికేష్,చుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మామడ మండలం నూతన ఎస్సై ని కలిసి సన్మానించిన తెలంగాణ పత్రిక విలేకారులు




**నిర్మల్ జిల్లా:- మామడ మండలం మే 27 తెలంగాణ పత్రిక** మామడ మండల పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన ఎస్సై శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది ఇందులో నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి కె. సాయన్న, మామడ రిపోర్టర్ అనిల్, సారంగా నర్సయ్య పాల్గొన్నారు.

# శనీశ్వరునికి తైలాభిషేకం చేసిన(ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై నరోత్తం



**జహీరాబాద్ ప్రతినిధి మే 27(తెలంగాణ పత్రిక)**శనైశ్చర జయంతి సందర్భంగా ఈ రోజు ఝరాసంఘం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమంలో శ్రీశనీశ్వరునికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు జరిపి దర్శించుకున్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం ఈ పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ సిద్దన్న పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లు మొగులయ్య, నారాయణ నాయకులు జి.నర్సింలు బసంత్ పాటిల్ మాణిక్ పాటిల్ చెంగల్ జైపాల్ ఆనందం దిలిప్ తదితరులు పాల్గొన్నారు

# గాయపడిన హమాలి కార్మికుడికి నష్ట పరిహారం చెల్లించాలి

### - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిసీపెల్లి రవీందర్





**పెద్దపల్లి, ప్రతినిధి మే 27 ( తెలంగాణ పత్రిక )** సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాయపడిన హమాలి కార్మికుడికి నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ కి డి సి ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ.నక్క లక్ష్మయ్య తండ్రి పేరు పోచయ్యగ్రామం పుట్టనూరు జయ్యారం పాలకుర్తి పెద్దపల్లి కి చెందిన మేడిపల్లి పీ ఏ సి ఎస్ సొసైటీ హమాలీకార్మికుడు వడ్లు లారిలోకి ఎక్కిస్తుండగా బస్తాలు జారి లారి పై నుండి కిందపడగావెన్ను పూస విరిగి తీవ్రంగా గాయపడ్డాడని అతనిని వెంటనే కరీంనగర్ లోని చందా న్యూరో ట్రామా కేర్ సస్పిటల్ కు తరలించగా డాక్టర్స్ వైద్యం చేసి వెన్ను పూస విరిగిందని వారి విద్యానికి ఇప్పటి వరకు దాదాపుగా 3 లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు.నక్క లక్ష్మయ్యనిరుకపేద కుటుంబానికి చెందిన వ్యక్తి.అని తను పని చేస్తే నే తప్పా కుటుంబం గడవలేని పరిస్థితిలో ఉన్నదని తను పనిచేయక పోవడం వలన కుటుంబ పరిస్థితి దీన స్థితికి చేరుకుందని. అతను ఇంకా కోలుకోవడావడానికి సంవత్సరం పాటు సమయం పడుతుందని.ఇప్పటి వరకు మేడిపల్లి పీ ఏ సి ఎస్ సొసైటీ అధికారులు,గాని సొసైటీ చైర్మన్ స్పందించక పోవడం సరైనది కాదని వారి కుటుంబ పోషనకు వైద్య ఖర్చులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు కోత్తూరి సదానందం,నక్క కుమార్, బిసిపెల్లి కొత్తూరు మల్లేష్,స్వామి,మల్లేష్,రాజయ్య, చంద్రమౌళి, నాంపల్లి భూమయ్య, లెక్కల విష్ణు, బోయిని లక్ష్మణ్, చింతకింది భూమయ్య, రాజేశం, ఐలయ్య, చింతకింది మల్లేష్, కాసర్ల రమేష్, మెరుగు పర్వతాలు, మెరుగు లింగయ్య,గద్దల సతీష్ బ్రహ్మం వడ్లకొండ తిరుపతి, కొత్తూరు హరికృష్ణ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు అందజేసిన డిపో మేనేజర్



**నర్సంపేట మే 27 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల ప్రగతి చక్రంఅవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నర్సంపేట డిపో లో పనిచేస్తున్న ఉద్యోగులు కండక్టర్లు సంతోష్,స్రవంతి, రమేష్, సుమీల డ్రైవర్ అశోక్ రెడ్డి, మెకానిక్ రవి, రమేష్ లకు డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు ప్రగతి చక్రం అవార్డు ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ , ఎఫ్ ప్రభాకర్ , సూపర్వైజర్లు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీరన్న ఉత్సవాలలో పాల్గొన్న పాడి సాయినాథ్ రెడ్డి, పాడి కార్తీక్ రెడ్డి..

### - శాలువా కప్పి,ఘన స్వాగతం పలికిన గొల్ల, కురుమలు..



**వీణవంక ప్రతినిధి, మే27( తెలంగాణ పత్రిక).** వీణవంక మండల కేంద్రంలో మే 21 నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం లగ్న బోనాలు ఘనంగా జరుగగా, బీరన్న గుడి స్థల దాత, విగ్రహ దాతలైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తండ్రిగారైన పాడి సాయినాథ్ రెడ్డి, సహోదరుడు పాడి కార్తీక్ రెడ్డి బీరన్న ఆలయ ప్రాంగణానికి చేరుకొని, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ.. గొల్ల, కురుమ కులస్తులకు బీరన్న ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. గొల్ల,కురుమలకు బీరన్న ఆశీస్సులు కలగాలన్నారు. వీరితోపాటు గొల్ల, కురుమ కుల బంధువులు, కుల పెద్దలు, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కొమ్మిడి రాకేష్ రెడ్డి....



**వీణవంక ప్రతినిధి,మే27( తెలంగాణ పత్రిక)**వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామం చెందిన సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అలాగే వల్బాపూర్ గ్రామానికి చెందిన కాల్వ సదాశివరెడ్డి తండ్రి మరణించగా వీరి కుటుంబాలను అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి పరామర్శించారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వీరి వెంట మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి పల్లె ఎల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సతీష్, కిరణ్, విద్యాసాగర్, రాజీరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రవణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ధర్మాలను వదిలేసి అధర్మ యుద్ధంలో మావోయిస్టులను చంపి విజయంగా భావించడం సిగ్గుచేటు

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి
## - కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం:-** మావోయిస్టుల ఉద్యమం అంటేనే భయపడిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ,కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చివరికి వారి శవాలను చూసి కూడ వణికి పోతున్నారని, అలాంటి వారికి ఈ దేశాన్ని పాలించే నైతిక హక్కు లేదని, వామపక్షాల పార్టీల నాయకులు, శాంతి చర్చల సంఘంనేతలు అన్నారు. అను క్షణం శ్రీరాముడి నామం జపించే బిజెపి పాలకులకు రావణుడు యుద్ధం మరణిస్తే ఆయన దహన సంస్కారాలకు సంబంధించి రాముడు చేసి హితబోధ తెలియదా అన్ని ప్రశ్నించారు. ఎన్ కౌంటర్లో మరణించిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు మరో 6 మంది మావోయిస్టుల మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకుండ పోలీసులే దహనం చేయడాన్ని వారు తీవ్ర ఖండించారు. హిందుత్వం పేరుతో ఊరేగే బిజెపి పాలకులు మరీ ఏ ధర్మం ప్రకారం మావోస్టుల మృతదేహాలను దహనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, శాంతి చర్చల కమిటీ నాయకులు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, జాన్ వెస్లీ సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి, చలపతి (సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, ) సి.హెచ్ .మురహరి(ఎస్ సుధాకర్(ఎంసిపిఐ(యు), హన్మేష్ ( మాస్ లైన్), జానకిరామ్ ఆర్.ఎస్.పి తదితరులు పాల్గొన్నారు. మావోయిస్టుల మృతదేహాలను అప్పగించకపోవడం అమానవీయం కూనంనేని సాంబశివరావు. ఎన్ కౌంటర్లో చనిపోయిన మావోస్టుల మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకుండా పోలీసులే దహన సంస్కారాలు నిర్వహించడం అమానవీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు వీటిని సుమోటాగా స్వీకరించి న్యాయ విచారణకు అదేశాలని ఆయన విజప్తి చేశారు. ఈ దేశ ప్రజలను కాల్చి చంపిన ఉగ్రవాదులపై పోరు పేరుతో పాకిస్తాన్ యుద్ధం ఆ దేశ ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి మద్దతు పలికితే ఇదే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ లొంగి పోయి శత్రు దేశంతో కాల్పుల విమరణ ఒప్పందం చేసుకున్నారని,ఇది ఈ పాలకుల నైజంని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. కగార్ ఆపరేషన్ పేరుతో ఈ దేశ ప్రజలైన 800 మందిని కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, చివరికి మావోయిస్టుల మృతదేహాలను కూడ వారి కుటుంబాలకు అప్పగించకుండా కేంద్రం అత్యంత కృరంగా వ్యవహరించిందన్నారు. ఇలాంటివి ప్రపంచం చరిత్రలో ఏదేశంలో కూడ ఇలాంటి అమానవీయంతమైన ఆధర్మంతో కూడిన ఘటన చోటు చేసుకోలేదన్నారు. రామాయణం, ఏ పూరణ హితిహాస్యం చూసిన ఇలాంటి ఆ ధర్మం యుద్ధాలు జరగలేదని తెలిపారు. ఆలాంటిది అన్ని మతాలు, కులాలు వర్గాల ప్రజలకు సమాన హక్కులను కల్పించిన రాజ్యాంగం ద్వారా చట్టబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగ విర్ధుద్ధంగా వ్యవహరించే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఇది యుద్ధం కాదని, ఏకపక్షంగా మావోయిస్టులను కాల్చి చంపుతున్నారన్నారు. ఇప్పుడు వారు అధికారంలో ఉన్నామని, ఏది చేసినా చెల్లుతుందని భావిస్తున్నారని కాని ఏనాటికైనా ఈ ఘటనలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తు ఉంచుకోవాలన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను కేంద్ర బలగాలను ఉపయోగించి తుపాకి మడపలతో ముఖాలపై గుద్ది గుద్ది చంపడం ఏమిటాని వారు ఏమి దోహం చేశారని ప్రశ్నించారు. ఇటు మావోయిస్టులు, ఎన్ కౌంటర్ల పేరుతో కేంద్ర బలగాలు ఎవరూ చంపిన తప్పేనని, అయితే మావోయిస్టులు తప్పులు చేస్తే వారిని చట్టబద్ధంగా శిక్షించే అధికారం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకు ఉందని, కాని ఇందుకు విరుద్ధగా ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను చంపివేయడం మావోయిస్టులకు, ప్రభుత్వానికి ఏమి తేడా ఉందని కూనంనేని ప్రశ్నించారు.

ఈ దేశ ప్రజలైన మావోయిస్టులను కాల్చి చంపి శత్రు దేశాలపై విజయం సాధించినట్లుగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సంబురాలు చేసుకుంటారా అసలు వారికి కనీసమైన మానవత్వం ఉన్న మనుషులు చేసే పనేనా అన్ని ప్రశ్నించారు. మావోయిస్టుల ఎన్ కౌంటర్ జరిగిన మరసటి రోజే కేంద్ర అటవి పర్యావరణ శాఖ కార్పొరేట్ కంపెనీకి అటవిని దారదత్తం చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిందని, దీన్నిబట్టి కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందని కూనంనేని పేర్కొన్నారు. పశ్యపద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తున్న నరమేధాన్ని ఇప్పటికైనా నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారించాలని డిమాండ్ చేశారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో అనేక ఘర్షణలు జరిగాయని, అనేక మంది చనిపోయారని, కానీ శవాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలకు పాల్పడిన చరిత్ర ఎక్కడా లేదన్నారు. ఒక్కరు చనిపోతే సంబురాలు చేసుకోవడం, ఇది గర్వకారణమని చెప్పడం బిజెపి పాలకులకు మాత్రమే చెల్లిందని పేర్కొన్నారు. రామ భక్తులమని, రామ మందిరం కట్టించామని చెప్పే బిజెపి నాయకులకు అసలు రామాయణం తెలుసా? తెలియకపోతే వాల్మీకి రామాయణం చదవాలని, తద్వారా యుద్ధకాండలో రాముడు స్వయంగా రావణాసురుడు చనిపోతే ఆయన అంతిమ సంస్కారాల కోసం చేసిన హితబోధను తెలుసుకోవాలన్నారు. మనిషి బతికున్నంత వరకు మాత్రమే శత్రువని, చనిపోయిన తర్వాత శత్రుత్వం అనేది మనుస్సులో ఉ ండకూడదని రాముడు విభూషణడికి చేసిన హితబోధ రావణాసురుడి అంత్యక్రియలకు అదేశించిన అంశం తెలుసుందన్నారు. మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడం అత్యంత దుర్మార్గమని, హిందుత్వ వారసులమని చెప్పుకునే బిజెపి నేతలకు ఇది కూడా తెలియకపోవడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ మావోయిస్టులు మృత దేహాలను ఏ ప్రమాణాలు పాటించి పోలీసులే దహనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మావోయిస్టుల మృతదేహాలను అప్పగిస్తే స్థానిక రాష్ట్రాల్లో శాంతి భద్రతల సమస్య వస్తుందని కేంద్రం ప్రకటించమంటే ఈ సమాజం కోసం పోరాడుతున్న మావోయిస్టుల ఉద్యమానికి మద్దతు పలుకుతున్నట్లే కాదా అన్నారు. ఒక వేళ మావోయిస్టుల ఉద్యమానికి ప్రజల మద్దతు లేకపోతే వారు ఎందుకు వస్తారని ప్రశ్నించారు. ప్రజా మద్దతు ఉన్న మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు కేంద్రం ఎందుకు వెనకడుగు వేస్తుందని నిలదీశారు. ఆదివాసీల ఉద్యమం ఇప్పటిది కాదని, 200 ఏళ్ల నుంచి ఉందని, భారత స్వాతంత్రపోరాటమంతా ఉద్యమాలమయమేనని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి అనేది ప్రజల కోసమైతే కేంద్రం మావోయిస్టులతో చర్చలు జరిపేదని, కాని వారి ఆరాటమంతా కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడమేనన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల మభ్యపెడుతూ అటవిని నాశనం చేస్తూ పర్యావరణానికి విఘతం కలిగిస్తోందని. ఇదే జరిగితే భవిష్యత్ మానవళి ఉనికికే ప్రమాదంలో పడనుందని హెచ్చరించారు. జానీ వెస్లీ మాట్లాడుతూ ఆదివాసీలను మహిళలను మావోయిస్టులను అక్రమంగా చంపివేసి కేంద్ర బలగాలు నృత్యాలు చేయస్తుంటే దేశ ప్రధాని, హెూంమంత్రిలు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకోవడం ఇది ఏ పాలనకు నిదర్శనమని ప్రశ్నించారు. కేంద్ర పాలకులకుగాని కేంద్ర బలగాలకు గాని మనుషులను చంపే హక్కు ఎవరిఇచ్చారు. ఈ హత్యలకు పాల్పడిన వారితో పాటు మావోస్టుల ఏరివేత్తకు సమయం నిర్ణయించి ప్రొత్సహించిన హెూంమంత్రి చట్టప్రకారం జైళ్లలో ఉండాలి కదా అన్నారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించుకుండా మావోయిస్టులను చంపివేసి అటవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని చేస్తున్న కుట్రలను ఆపాలని ట్రంప్ చెప్పితే తప్ప కేంద్ర ప్రభుత్వం ఆపాలే లేదని ఎద్దెవా చేశారు. నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రాణాలతో పట్టుబడిన మావోయిస్టులను పైశాచికంగా కాల్చి చంపుతూ ఆటవిక పాలన కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. అంతర్జాతీయ న్యాయ సుత్రాలు, బిజెపి చెప్పే భారతీయ, హిందూ సంస్కృతికి విరుద్ధంగా మావోయిస్టుల శవాలను కూడా కుటుంబ సభ్యులకు అప్పగించకుండా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా బిజెపి సర్కార్ కొనసాగిస్తున్న పరిపాలన గర్హనీయమన్నారు. కేంద్ర అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా పౌర సమాజం సంఘటితం కావాలని ఆయన కోరారు. మురహరి మాట్లాడుతూ బిజెపి పాలకులు కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం తప్ప వారు ఎప్పుడు మాట్లాడే హిందుత్వం కాని, మరేమి పట్టవని ఆయన పేర్కొన్నారు. హన్మేష్ మాట్లాడుతూ గతంలో పాలకులు చట్టవిరుద్ధంగా మావోయిస్టులను చంపించేందుకు ప్రైవేట్ సంస్థలను ఏర్పాటు చేసేవని, కాని నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రం స్వయంగా ఆ పాత్రను తీసుకోవడం ఎంతో దుర్మార్గమే ప్రజలు అలోచించాలని కోరారు. జానకీరాములు మాట్లాడుతూ బిజెపి అఆదివాసీలను నిర్ధాక్షంగా కాల్చి చంపుతూ అటవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి పీఠాన్ని కట్టుబెట్టిందని ఆరోపించారు. వనం సుధాకర్ మాట్లాడుతూ రాజకీయ పరమైన మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యఅని సాకుగా చూపి వారిని కేంద్రం కృరంగా వేటాడి, వెంటాడి చంపుతోందన్నారు.

# ఆదివాసీ గ్రామాన్ని సందర్శించిన మలేరియా జోనల్ ఆఫీసర్ అసిస్టెంట్ డైరెక్టర్

**దుమ్ముగూడెం మే 27(తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పెద్ద కమలాపురం గ్రామాన్ని సోమవారం (26/05/2025) రాత్రి జోనల్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగయ్య, వారి మెడికల్ టీం సందర్శించారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి వెళ్లి వచ్చిన పెద్ద కమలాపురం గ్రామానికి చెందిన కంగాల రాంబాబు మలేరియా జ్వరంతో బాధపడుతుండగా ఆయన ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులతో తో మాట్లాడారు. హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న రాంబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ మలేరియా ఆఫీసర్ మాట్లాడుతూ జ్వరం వస్తే గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలని, మూడ నమ్మకాలతో దేవర్ల దగ్గరికి వెళ్లకూడదని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమతెరలను అందరూ కట్టుకోవాలని, నీటి నిలువలను వారానికి రెండుసార్లు శుభ్రపరుస్తూ ఉండాలని, కూలర్లు నీటిని తరచుగా మారుస్తూ ఉండాలని సూచనలు ఇచ్చారు. హెల్త్ సిబ్బంది ఇంటింటి సర్వే రికార్డులను, గ్రామంలో జరిగినటువంటి పోకల్ స్ప్రే రిజిస్టర్ ను, గేర్ ను



పరిశీలించి ఇంటింటికి తిరిగి వివరాలు తెలుసుకుని పరిశీలించారు. హెల్త్ సిబ్బంది ఏమ్ టీ లార్వల్ సర్వే చేసిన ఇళ్లకు వెళ్లి లార్వాలను పరిశీలించారు. లార్వా ఎక్కడ దొరకలేదని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య గారు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, ఏ ఎమ్ వో కుమార్ స్వామి, హెచ్ ఈ వో అజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్లు జే తురాం, ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ సాగర్, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గుమ్మడి శౌరీష్ రాజ్ ఫౌండేషన్ "డే" వేడుకలు




**కోటగిరి తెలంగాణ పత్రిక మే 27.**కోటగిరి మండల పరిధిలోని ఏక్లాస్ క్యాంప్ నందు గుమ్మడి ఆశ్రమ మూడవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ డే ఈ కార్యక్రమం సందర్భంగా ఆశ్రమ మూడవ వార్షికోత్సవం నిర్వహిస్తూ గుమ్మడి శ్రీధర్ సుచిత్ర దంపతులకు చెందిన శౌరిస్ రాజ్ చిత్రపటానికి మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఉమ్మడి మండలంలోని ఎక్లాస్పూర్ క్యాంప్ నందు గుమ్మడి శౌరిస్ రాజ్ జ్ఞాపకార్థం కోసం ఆశ్రమాన్ని నెలకొల్పి పేద విద్యార్థుల కోసం నూతన భవనాన్ని నిర్మించి విద్యార్థులకు విద్యాభ్యాసాన్ని నేర్పిస్తున్న ఎంతోమంది పేద తల్లిదండ్రుల పిల్లలకు ఆదర్శంగా నిలిచిన మహా గొప్ప వ్యక్తి గుమ్మడి శ్రీధర్ సుచిత్ర దంపతులకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. గుమ్మడి



ఆశ్రమాన్ని మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఆశ్రమాన్ని ఫౌండేషన్ "డే " గా ప్రకటించారు. ఆశ్రమంలోని విద్యార్థులకు, సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సహకార సంఘ చైర్మన్ కూచి సిద్దు ఎక్లాస్ పూర్ మాజీ సర్పంచ్ గుమ్మడి శ్రీహరి ఆశ్రమ నిర్వాహకులు మధు గ్రామ పెద్దలు రంగబాబు చౌదరి రాధాకృష్ణ ఆశ్రమ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రు గూడెంలో ప్రారంభించిన ఎస్సీ సబ్ ప్లాన్ సీసీ రోడ్ల నిర్మాణం పనులు

## - మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవతో, గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రు గూడెంలో, ఎస్సీ సబ్ ప్లాన్ సీసీ రోడ్ల ను పాలకాయను కొట్టి ప్రారంభించిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్



ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి. రసూల్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలమందల సమ్మయ్య, రాచర్ల నాగయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు సొసైటీ పాలకవర్గం లక్ష్యం

## - సొసైటీ చైర్మన్. కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి. మే 27 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని,సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు మంగళవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై జిలుగులు పంపిణీ ప్రక్రియను,కొత్వాల, ప్రారంభించారు. జిలుగులు 30 కిలోల బస్తా 4275 రూపాయలు ఉ ండగా 50 శాతం సబ్సిడీతో 2137.50 రు// లకు రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ మండలంలోని రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తున్నది అన్నారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎమ్మార్పీ ధరలకు ఎరువుల పంపిణీ, రుణాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం



చేసుకోవాలని,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి శంభో శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, బర్ల వెంకటరమణ, వ్యవసాయ శాఖ ఏఈవోలు ఎం సుజాత, సిహెచ్ శాంతి, సొసైటీ సీఈవో జీ లక్ష్మీనారాయణ,సురేందర్ రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ యూత్ నాయకులు..

**వీణవంక ప్రతి నిధి,మే27( తెలంగాణ పత్రిక)** వీణవంక మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ రజిత ను కాంగ్రెస్ యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే వారికి సకాలంలో న్యాయము చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, ఉపాధ్యాక్షులు గంధం బాలాసామి, ప్రధాన కార్యదర్శి సాగంటి చంద్రశేఖర్, దాసారపు రాకేష్, సెక్రటరీ ఓరెం అఖిల్, యువజన నాయకులు ఆవాల రామకృష్ణ, మడ్డి కిషోర్ , మురహరి అజయ్ చింతల గణేష్



ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, దాసారపు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలి
# బీజేవైఎం మండల అధ్యక్షులు నేనావత్ అశోక్

**నార్సింగి మే 27 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నేనావత్ అశోక్ ఆధ్వర్యంలో గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఏఎస్ఐ కాజా మిస్బొద్దీన్,ఆర్ఐ శ్రీధర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టితో మొదలుకుని పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం అలాంటి గోవులను ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకుంటున్నారు. ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా ఈ గోవధ మరీ రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుదన్నారు. ఇప్పటికై నా గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు యెన్నం లింగారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సత్యపల్ రెడ్డి,లక్ష్మణ్ ,నర్సింలు, గురుపదం,రమేష్,హరిబాబు,నితిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన యాట రవి కుటుంబానికి ఒక క్వింట బియ్యం అందజేత

**నర్సంపేట మే 27 (తెలంగాణ పత్రిక)**దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామ వాస్తవ్యులు యాట రవి ముదిరాజ్ కొద్ది రోజుల క్రితం ఎండ తీవ్రతకు అనారోగ్యానికి గురై ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించినారు .వారికి మెపా జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ మండల అధ్యక్షులు ఓరుగంటే తిరుపతి ముదిరాజ్ కార్యదర్శి జట్టబోయిన రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలోమెపా నాయకులు నిరాటి మురళి దండు బిక్షపతి మేక నవీన్ ముదిరాజ్ లు కె ఎస్ ఆర్ కాన్సెప్ట్ స్కూల్ నర్సంపేట సహకారంతో కుల బంధువు యట రవి కుటుంబ సభ్యులకురేఖంపెల్లి గ్రామ ముదిరాజ్ కుల పెద్దమనుషులు తౌటి రవి ముదిరాజ్ నీరటి సాంబయ్య సమక్షంలోకీర్తి శేషులు యటా రవి కుటుంబ సభ్యులకు అందచేయునైనది ఇట్టి కార్యక్రమంమునకు ముఖ్యఅతిదిలు గా మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్ దండు చిరంజీవి సంయుక్తంగా మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే భర్తను కోల్పోయి నుదుటి బొట్టుకు దూరం పిల్లలు తండ్రినీకోల్పోవడం చాలా బాధాకరంవీరి. పిల్లల చదువు,భవిష్యత్ నిమిత్తం మెపా ఎల్లవేళలా వీరి కుటుంబానికి అండగ ఉంటుందని మానవతా దృక్పథం కలిగిన పెద్దల సహకారం ,కుల బంధువులు ఉద్యోగ పెద్దల ఆర్థిక సహాయ.సహకారాలు వీరికి అందించాలన్నారు ముదిరాజ్ జాతి బిడ్డల కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి అయి జాతి బిడ్డలకు దానం చేసే స్థాయికి ఎదగాలి అన్నారు .మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ దుగ్గొండి మండల అధ్యక్షులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజు కుల బంధువులు అన్ని గ్రామలల్లో రాజకీయలకు అతీతంగా ఒకటై ఇలాంటి నీరు పేద బిడ్డలను అదుకుంటు సేవ కార్యక్రమములో ముందు వరుసలో ఉండాలని రిజర్వేషన్ అంశాన్ని ప్రతి ముదిరాజ్ బిడ్డ భుజస్కందాల మీద వేసుకోనీ ఐక్యంగా పోరాడాలి అవసరం ఉంది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్ మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ దుగ్గొండి మండల అధ్యక్షులు ఓరుగంటీ తిరుపతి ముదిరాజ్ కార్యదర్శి జట్టబోయిన రాజేందర్ ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ ఓరుగంటి అశోక్ ముదిరాజ్ ప్రచార కార్యదర్శి నీరటి మురళి ముదిరాజ్మండల నాయకులు మేక నవీన్ ముదిరాజ్



. బొల్ల శ్రీకాంత్ ముదిరాజ్ దండు బిక్షపతి ముదిరాజ్ రేఖంపెల్లి గ్రామ కుల పెద్దలు తౌటీ రవి ముదిరాజ్ నీరాటి సాంబయ్య ముదిరాజ్ కానుగుల నరసింహస్వామి, సుధాకర్ ,రమేష్,కుమారస్వామి పొన్నం శ్రవణ్ కానుగుల బాను ,శ్రీను యటా నరేశ్ కనుగుల మొగిలి , సుధాకర్మాదరపు రమేష్ ముదిరాజ్ దండు నర్సయ్య కుల బంధువులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## వీణవంక పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ సిపి గౌస్ ఆలం..



**వీణవంక ప్రతినిధి, మే27( తెలంగాణ పత్రిక)**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సోమవారం సాయంత్రం వీణవంక పోలీసు స్టేషన్ ఆకస్మిక ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ను సందర్శించి, స్టేషన్ కార్యకలాపాలను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. అనంతరం, ఈ ప్రాంతాల్లో ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై ఆరాదీశారు. రద్దీ ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలని, నేరాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పోలీస్ కమిషనర్ వెంట జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్,స్థానిక ఎస్సై తోట తిరుపతి, ట్రైనీ ఎస్సై సాయిక్రిష్ణ ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీ

## - మున్సిపల్ అధికారులతో మెదక్ ఆర్డీవో రమాదేవి సమీక్ష



**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 27**మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగ మెదక్ ఆర్డిఓ రమాదేవి బాధ్యత ను స్వీకరించారు. అందులో భాగంగా రామాయంపేట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, చెత్త సేకరణ, సీజనల్ వ్యాధులు, ఫాగింగ్ సంబంధిత అంశాలపై సంబంధిత మున్సిపల్ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ , మెదక్ రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడవాలనే ఉద్దేశంతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలోయుద్ద ప్రతిపాదికన చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున శానిటేషన్ మరియు క్లోరినేషన్ పై , పారిశుద్యం పై చర్యలు తీసుకుంటూ సీజనల్ వ్యాధుల ప్రజలకు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించిసుదీర్ఘంగా వివరించడం జరిగిందన్నారు. నిరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్ వేయుట%శీ% మరియు ఫాగింగ్ చేయడం, తడి పొడి – చెత్త సేకరణ,నీరు నిలిచిన సామాను అనగా పాత టైర్లు కూలర్ పాత బాట్లు కుండలు తదితరులు వస్తువులలో నీరు నిల్వ ఉంటుంది కనుక వాటినితొలగించడం వంటివి చేయాలన్నారు, దోమల మందు పిచికారి బయోలార్వాను స్ప్రే చేయడం, మురికి కాలువలు వెంటనేచెత్తను తొలగించాలని. చెప్పారు. చేపట్టిన అన్ని అంశాలకు సంబంధించి ఒక రిజిస్టర్లు రోజు తేదీల వారిగా ఎక్కడ ఏం పని చేసారు అనేది నమోదుచేయాలన్నారు. ఈ సమావేశంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్, తాసిల్దార్ రజని, సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## - అదనపు కలెక్టర్ డి.వేణు







**పెద్దపల్లి, ప్రతినిధి మే 27 ( తెలంగాణ పత్రిక )** జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకల దయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ %ఙ%బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటుచే యాలనిఅవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులుమున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశంరూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం,ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలన్నారు. ఈ సమావేశంలో డి సి పి. కరుణాకర్ ఏ సి పి.జి. కృష్ణ ఆర్ డి ఓ గంగయ్య కలెక్టరేట్ ని విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్,జిల్లా అధికారులు, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు



# సామూహిక భవనం కోసం వికలాంగుల వినతి

**చేర్యాల,మే27 (తెలంగాణ పత్రిక)** చేర్యాల,కొమురవెలి ,మద్దూరు,దూల్మిట్ట మండలాల వికలాంగులు కొరకు చేర్యాలలో వికలాంగుల కమ్యూనిటీ భవనం ఏర్పాటు కొరకు పూర్తి మద్దతు తెలపాలని చేర్యాల మండలం బిజెపి నాయకులకు వినతి పత్రాన్ని అంద జేశారు ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతు చేర్యాల, కొమురెల్లి కమద్దూర,దూలిమిట్ట మండలాలలోని వికలాంగులు అంతా కలిసి సుమారు రెండువేల మంది వికలాంగులు ఉన్నారు మా సాధక బాధకాల గురించి అలాగే ప్రతి నెల మేము నిర్వహించుకునే సమావేశాల కొరకు అలాగే వికలాంగులను సమాజంలో గుర్తింపు కొరకు,అలాగే మా అభివృద్ధికి అన్ని విధాలుగా నాలుగు మండలాలు కలుపుకొని వికలాంగుల కమ్యూనిటీ భవనం ఎంతో అవసరం ఉన్నదన్నారు. చేర్యాలలో వికలాంగులకు ప్రభుత్వ స్థలం కేటాయించేంతవరకు భవన నిర్మాణం అయ్యేంతవరకు బిజెపి పార్టీ పూర్తి మద్దతు తెలిపి,సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామన్నారు అనంతరం బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వర్దకొండ సంజీవులు గౌడ్ సానుకూలంగా స్పందించి ఆపతి సంపదలో వికలాంగుల విషయాలలో ఎల్లవేళలా మద్దతు అలాగే సహాయ



సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,ఉపాధ్యక్షుడు వోటం గణేష్,ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,కోశాధికారి పర్వతం మల్లయ్య,సంయుక్త కార్యదర్శి మేకల అందాలు,కార్యవర్గ సభ్యులు తాంద్ర సత్తయ్య తుమ్మలపల్లి అనిల్ కుమార్,సింగారపు యాదగిరి పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి.!

## - ఉపాధి హామీ కూలీలకు పోలీసుల అవగాహన..!!





**హుస్నాబాద్ (ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక)**హుస్నాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి, మంగళవారం హుస్నాబాద్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ మాట్లాడుతూ"సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని, ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు వివరాలు ఎవరికీ తెలుపవద్దని చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు. అనుకోకుండా ఎవరైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి తెలుసుకోవాలనిఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలని కోరారుఈ అవగాహనకార్యక్రమంలో హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ, హెడ్ కానిస్టేబుల్ శంకర్, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

## - జంపన ప్రతాప్

## -పాల్గొన్న పాండు యాదవ్, టింకు గౌడ్





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 27 తెలంగాణ పత్రిక :** అమావాస్య పురస్కరించుకొని మంగళవారం న్యూ బోయిన్ పల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ,జయనగర్ చౌరాస్తా లోని నల్లపోచమ్మ ఆలయం,చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల్లో ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,పాండు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ హిందూ మతంలో అమావాస్య రోజున అన్నదానం చేయడం పుణ్యకార్యంగా భావిస్తారని చెప్పారు. ఇరవై ఏళ్ళ క్రితం బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయంలో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం బోర్డు పరిధిలోని వివిధ వార్డుల్లోని వివిధ ఆలయాల్లో చేపట్టారు అభినందనీయమని పేదలకు ఒక పూట కడుపునిండా భోజనం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాన్యాల, వివిధ ఆలయాల కమిటీ సభ్యులు దుర్గయ్య, అజిత్,రామారావు,ప్రేమ్ ముదిరాజ్, పుట్టీనర్సింహా,రాము గౌడ్,శశిధర్ గౌడ్,జాజుల క్రాంతి,సాయి,విటల్ రావు,పవన్ తదితరులు పాల్గొన్నారు..

# ఖాతా -ధూల్మిట్ట -లింగాపూర్ కు నడిచే ఎక్స్ ప్రెస్ బస్సు రద్దు...

**నంగునూరు, మే 27 (తెలంగాణ పత్రిక)**:సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రం ద్వారా ఖాతా -ధూల్మిట్ట - లింగాపూర్ గ్రామాలకు నడిచే ఎక్స్ ప్రెస్ బస్సు రద్దు చేశారని ఆయా గ్రామాల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తోన్నారు. కేసీఆర్ బస్సు అని ఈ మండలాల ప్రజల దృష్టిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది. ఈ ఎక్స్ ప్రెస్ బస్సు రద్దు కావడంతో సిద్దిపేట వరకు వెళ్లి మరో బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ఈ బస్సు ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. నంగునూరు మండల కేంద్రం గుండా గట్ల మల్యాల, కొండం రాజు పల్లి, ఖాతా, జాల పల్లి, ధూల్మిట్ట, లింగాపూర్ నైట్ అవుట్ బస్సు తీసేసి, దే సమయంలో మాత్రమే ఆర్డినరీ బస్సు నడిపిస్తున్నారు. రెండు మండలాల పరిధిలో ఉన్న గ్రామాల నుంచి సికింద్రాబాద్ కు ప్రతి రోజూ చాలా మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తూ ఉంటారు. రెగ్యులర్ గా నడుస్తున్న బస్సును తీసేసి ఆర్డినరీ బస్సును కండక్టర్ లేకుండా బది బస్సు వేరుశో నడిపిస్తున్నారని ప్రయాణికులు తెలిపారు. గతంలో ఎక్కువ ఆదాయంతో నడిచే బస్సులను సిద్దిపేట ఆర్టీసీ అధికారులే రద్దు చేశారని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఈ రూట్ లో నడిచే బస్సులను వేరే రూట్ లోకి మళ్ళించారని ఆర్టీసీ అధికారులే చెబుతున్నారు. ఏ రూట్ లో రాని ఆదాయం ఈ రూట్ లో నడిస్తే ఎక్కువగా ఆదాయం వస్తుందని తెలిసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ బస్సు పునరుద్దరణ చేయాలని ఆయా గ్రామాల ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

## - దేశానికి నెహ్రూ సేవలు చిరస్మరణీయం

**వేంసూరు, మే 27 (తెలంగాణ పత్రిక)**సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్ ఆ దేశాల మేరకు మండల కేంద్రమైన వేంసూరు గ్రామంలో భారతదేశ మొదటి ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేంసూరు మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మహమ్మద్ ఫైజుద్దీన్ పూలమాలతో ఘన నివాళులు అర్పించి దేశానికి నెహ్రూ సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మట్టా చెన్నారావు, సత్తుపల్లి దయానంద్ యువసేన యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఫక్రుద్దీన్, వేంసూరు గ్రామ కమిటీ కాంగ్రెస్ నాయకులు మల్లెల్ల నరసింహ స్వామి, మాజీ ఎంపీటీ మోటపోతుల జగన్నాథం, మల్లెలు చెన్నారావు, బొంతు భాస్కర రావు,



మల్లెల్ల నరసింహారావు, మాజీ వార్డ్ మెంబర్ ఇజ్జిగాని వెంకట్ రెడ్డి, కిన్నెర నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక..

**తెలంగాణ పత్రిక .మే 27కూసుమంచి**:జీళ్లచెరువు హైస్కూల్ లో ఇటీవల విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నలుగురు పేద విద్యార్థులకు పై చదువుల కోసం మన స్కూల్ పూర్వ విద్యార్థి సువర్ణకంటి రామారావు వారి తండ్రి గారైన సువర్ణకంటి శంకర్ గారి జ్ఞాపకార్థంగా ప్రతి ఒక్కరికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించగా, ఈ రోజు కూసుమంచి తహసిల్దార్ వి.రవి కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వ విద్యార్థులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, సువర్ణకంటి లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయుడు తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు కారుమంచి కృష్ణయ్య,



పాగోలు సన్నిరాజా, తల్లిదండ్రులు మల్సూరు, రమేష్, వెంకన్న,వీరబాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన ఒకరి రిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27 పోలీస్ విధులకుఆటంకం కలిగించిన ఒకరిని సోమవారం రిమాండ్ కు పంపించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని కంఠేశ్వర్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో భాగంగా విధులు నిర్వహిస్తున్నారు. చీలం గౌతం రెడ్డి అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడుపుతున్నాడు.ఇది గమనించిన ట్రాఫిక్ పోలీసులు అతని వాహనాన్ని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించేందుకు ప్రయత్నించారు.కానీ అతను పోలీసులకు సహకరించకుండా పోలీసులపై దాడి చేసి వారి విధులకు ఆటంకం కలిగించాడు.దీంతో గౌతంరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం కోర్టు ముందు హాజరుపరిచారు. మెజిస్ట్రేట్ నిందితునికి జైలు శిక్ష విధించారు. దీంతో నిందితున్ని రిమాండ్ కు తరలించారు.

## వర్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27 వర్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు.నిజామాబాద్ నగరంలోని నెహ్రూ పార్క్ నుంచి అర్సపల్లి వరకు రోడ్డుకు ఇరువైపుల ప్లకార్డులతో నిరసన తెలిపారు. తాము వర్ఫ్ బిల్లుకు వ్యతిరేకమని, దీన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా వర్ఫ్ బిల్లును తీసుకొచ్చిందని విమర్శించారు.వర్ఫ్ సవరణ బిల్లు రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

## ప్రజల అవసరాల కోసం బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్ టౌన్,మే27(తెలంగాణ పత్రిక)తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

## క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

**- టీబి సూపర్ వైజర్ మహేష్ వెల్లడి**



మే 27 (తెలంగాణ పత్రిక)ధర్మపురి రూరల్క్షయ వ్యాధి ప్రాణంతకం కాదని, దీనికి చికిత్స ఉందని టీబి సూపర్ వైజర్ మహేష్ అన్నారు.టీ బి ముక్తభారత్ కార్యక్రమం జిల్లాలోని బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు.క్షయ ప్రాణాంతకం కాదని ట్రీట్మెంట్ గలదని డాక్టర్ల ద్వారా నిరూపితమైందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మహేందర్ , పంచాయతీ కార్యదర్శి సతీష్,సిహెచ్ఓ శ్రీనివాస్ , హెల్త్ స్టాఫ్,ఏఎన్ఎం జయసుధ, వెలుగొండ ఆశా కార్యకర్తలు చిన్నాపూర్ ప్రజలు పాల్గొనగా వైద్య సిబ్బంది టీబి పరీక్షలు నిర్వహించారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 27 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తు బుక్స్ ,అడ్మిషన్ చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారురోజురోజుకు ప్రవేటు పాఠశాలలు ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగులోనే పుట్టుకస్తూ ,బుక్స్ , అడ్మిషన్లు ముందస్తు చేస్తూ ఫీజుల మోత పెంచుతూ యజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు దృష్టి సాధించాలని ముఖ్యంగా ప్రవేట్ పాఠశాలల పై ప్లే గ్రౌండ్ ఫిట్నెస్ బస్సుల పై అధికారులు దృష్టి పెట్టాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు దాడులు చేపడతామని హెచ్చరించారు

## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**- వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**




మే 27 (తెలంగాణ పత్రిక) వెల్గటూర్ రూరల్ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్,5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాల్లపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్ లుగా,బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, ఎస్ఐ లు సతీష్, ఉమా సాగర్ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, మే 27(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లిలోగల ప్రసిద్ధి చెందిన నృసింహ స్వామి దేవాలయం లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి మంగళవారం నిత్యకళ్యాణం దేవాలయ అర్చకులు తుమాటి శ్రీనివాసచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మి నరసింహ మూర్తి వార్లచే శాస్త్రో తముగా నిర్వహించడం జరిగింది. కళ్యాణం లో పీటలపై నవీన్, పోలిశెట్టి శ్రీధర్, శ్రీకాంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## పంటలలో సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలి నేల పరీక్ష చేయించాలి

**- యూరియా వినియోగం తగ్గించాలి**





మే 27 (తెలంగాణ పత్రిక) నిజామాబాద్ రూరల్రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా పోతంగల్ మండల కేంద్రంలోని కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం యందు ప్రాంతీయ చెరుకు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమం ను నిర్వహించారు. ఇందులో భాగంగా సాయి చరణ్ కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ అవసరం మేరకే యూరియా వినియోగించి పంట సాగు ఖర్చు తగ్గించుకోవాలని, పొలం లో ఎకరాకు 4-6 లింగాకర్షక బుట్టలను అమర్చడం ద్వారా కాండం తొలుచు పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని సూచించారు. రైతులు పంట ను చీడ పీడల నుండి రక్షించడం కోసం రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎం.ప్రశాంతి అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ పంట కి సాగు నీరు అవసరం మేరకు అందించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు.అధిక రసాయనాల వాడకం ద్వారా కలిగే ఆరోగ్య సమస్యల ను గురించి వివరించారు. వ్యవసాయ అధికారి నిషిత మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా వేసవి దుక్కులు చేసుకోవాలని వీలును బట్టి ఫాస్పరస్ సొల్యూబిలైసింగ్ బాక్టీరియా ఉపయోగించాలని అదేవిధంగా విత్తనాన్ని మందులను కొన్న తర్వాత వాటికి సంబంధించిన బిల్లులను పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా రైతులు తప్పనిసరిగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమానికి హాజరైన వెటర్నరీ అండ్ లైవ్ స్టాక్ ఆఫీసర్ నారాయణ రైతులకు పశుసంపదలో ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సుప్రియ,విస్తరణ అధికారి ప్రతాప్, పంచాయతీ సెక్రటరీ లింగప్ప మాజీ సర్పంచ్ రామిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లుగౌండ, కో ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేతన్నకు నిరంతరం పని కల్పించేందుకు ప్రభుత్వ కృషి...





**- చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రాఘవరావు వెల్లడి**

సిరిసిల్ల టౌన్ మే 27(తెలంగాణ పత్రిక)సిరిసిల్లలో నేతన్నల కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి లోకి రావాలని చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రాఘవరావు పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రభుత్వ సాధారణ వైద్యశాల లోని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ సైకాలజీ సైకాలజిస్ట్ కే. పున్నం చందర్ కార్మిక కుటుంబాలకు చంద్రంపేట లో మంగళవారం కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరావు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులు వస్త్ర పరిశ్రమ కోసం మహిళా శక్తి చీరలను ప్రత్యేక పథకంగా అమలు చేస్తుందన్నారు. చేతి నిండా పని కల్పించే ఉద్దేశంతో సంక్షేమ శాఖలకు, సర్వ శిక్ష అభియాన్ స్కూల్ యూనిఫామ్ ను ఇస్తోందని, అలాగే ఇతర ప్రైవేట్ ఆర్డర్లను కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. నిరంతరం పని కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశంగా పేర్కొన్నారు. వస్త్ర పరిశ్రమకు సంబంధించి యారన్ సబ్సిడీ, త్రిఫ్ట్ పథకం, నేతన్న భీమా వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడవద్దని ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్ మాట్లాడుతూ బలవన్మరణం సమస్యకు పరిష్కారాన్ని చూపించదని, సమస్య మరింత పెరగడానికి దోహదపడుతుందన్నారు. ఇలాంటి ఆలోచనలు వచ్చినప్పుడు, మానసిక సమస్యలు ఎదురైనప్పుడు మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ ను సంప్రదించాలని సూచించారు. నిద్రలేమి, మద్యపాన వ్యసనం, తంబాకు వంటి అలవాట్లు మానుకోవాలని కార్మికులకు సూచించారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కమ్యూనిటీ ఫెసిలిటేటర్లను ఏర్పాటు చేసిందని, ఎలాంటి సమస్యలు ఎదురైన పరిష్కరించడానికి తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత జోలి శాఖ పక్షాన జక్కని దేవదాసు, మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది కొండ ఉమా, బూర శ్రీమతి మ్యాన బాలకిషన్, కోడం శ్రీనివాస్, పులి మహేంద్ర, మ్యాన వేణు కార్మికులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 27 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగపూర్ గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మోతే నర్సింహారెడ్డి కి 40,000 రూపాయల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షులు కూరెల్లి రామచంద్రం అందించారు ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ తనకు సీఎంఆర్ఎఫ్ రావడానికి సహకరించిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు హమీద్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కురెల్లి రామచంద్రం,నాయకులు మాజీ సర్పంచ్ పూజం భూమరాజు, ఎర్ర కిషన్ గౌడ్,%బా% రాజయ్య, నాంపల్లి, రాంరెడ్డి, సత్తయ్య, రాజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

## మదన్ లాల్ అకాల మృతి పట్ల ఎమ్మెల్యే దంపతులు సంతాపం



సత్తుపల్లి, మే 27 (తెలంగాణ పత్రిక)వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ అకాల మరణంపట్ల సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ సంతాపం ప్రకటించారు. మదన్ లాల్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు



**- యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్**
**- ఈనెల 27 నుంచి యోగా కార్యక్రమాలు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,మే, 27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భం గా యోగా, యోగా వాక్, యోగా సంగమం, యోగా ప్రభావ అనే నాలుగు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆయుష్ జిల్లా నోడల్ అధికారి,డా.శశి ప్రభ (మెడికల్ ఆఫీసర్) ,అదనపు నోడల్ అధికారి డా.సౌమిని (వైద్యాధికారి),అదనపు నోడల్ అధికారి డా.శ్వేత (మెడికల్ ఆఫీసర్) మరియు కన్వీనర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (డీపీఎం) ,ఎన్.తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి జూన్ 21 వరకు గ్రామ, మండల స్థాయిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారుల పర్యవేక్షణలో యోగా శిక్షకుల చేత ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరు పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు బోయినిపల్లిలో మొదటి రోజు కార్యక్రమం గ్రామ పంచాయతీ, సిబ్బంది సహాయ సహకారాలతో యోగ శిక్షకులు కృష్ణహరి, అఖిల ,ఆశ వర్కర్స్ మరియు గ్రామ ప్రజలు ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ షాహాన బేగం, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ట్రాఫిక్ నియంత్రణ పట్ల ప్రత్యేక దృష్టి



**- ఎస్ ఐ పి. బాబు**

మఠంపల్లి మే 27 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాల రాకపోగాలకు ఇబ్బందులు కలిగిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ, ఇష్టానుసారంగా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను, రోడ్డు పైకి వచ్చిన షాపులను, తొలగించి ట్రాపిక్ నియంత్రణ పై మఠంపల్లి ఎస్సై బాబు ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం పోలీస్ సిబ్బంది తో కలసి రోడ్డుకు ఇరువైపులా దుకాణ షాపులు ఏర్పాటుచేసుకున్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా యస్. ఐ బాబు మాట్లాడుతూ కిరాణా దుకాణం దారులు. ఇతర షాపులు యాజమాన్యం ఇష్టాను సారంగా రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీ బోర్డులు వంటివి ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నారని నిత్యం భారీ వాహనాలు తిరుగుతుంటాయి ఇలా బోర్డులు రోడ్డుపై ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రోడ్లపై ఫ్లెక్సీ బోర్డు పెట్టవద్దని వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మంగళవారం రహదారి ఇరువైపుల ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ నడిరోడ్డుపై ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి

సత్తుపల్లి, మే 27 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపూరి కాలనీ రోడ్డు నెంబర్ 7 గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నవ భారతానికి పునాదులు వేసిన దేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు, భారత రత్న, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ ఒక అధికారిగా, కార్యనిర్వహకుడిగా, రచయితగా, పండితుడిగా, నెహ్రూ జీవితం నేడు ప్రతి ఒక్కరికి ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల అప్పగించాలి...







**- జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహణ**
**- ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ కనెక్షన్ అందించాలి**
**- పెద్దపెల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన**
**- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు ఎంపిక చేసిన లబ్ధిదారులకు వాటిని అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలి.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రతినిధి మే 27 ( తెలంగాణ పత్రిక) పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి,రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరుచేసిన రోడ్డు , త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా,డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యేతెలిపారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని ఎమ్మెల్యే తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని, ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరుచేయాలని జూన్ 10 లోపు మంత్రి వర్యుల సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్ధిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప సంబంధిత అధికారులు మరియు మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్టర్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలి...

**- రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు.**

పోతంగల్ తెలంగాణ పత్రిక మే 27.పోతంగల్ మండల కేంద్రంలోని కల్లూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా కల్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం యందు ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎం. సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ.... నేల పరీక్ష చేయించాలి యూరియా వినియోగం తగ్గించాలని రైతులకు సూచించారు. అవసరం మేరకే యూరియా వినియోగించి పంట సాగు ఖర్చు తగ్గించుకోవాలన్నారు. పొలంలో ఎకరాకు 4-6 లింగాకర్షక బుట్టలను అమర్చడం ద్వారా కాండం తొలుచు పురుగు ఉధృతి, ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని రైతులకు సూచించారు. రైతులు పంటను చీడ పీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందుల్ని విచక్షణా రహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎం. ప్రశాంతి రుద్రూర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ..... పంటకి సాగు నీరు అవసరం మేరకు అందించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు, అధిక రసాయనాల వాడకం ద్వారా కలిగే ఆరోగ్య సమస్యల పై వివరించారు.మండల వ్యవసాయ అధికారి నిషిత మాట్లాడుతూ.... రైతులు తప్పనిసరిగా వేసవి దుక్కులు చేసుకోవాలని, వీలును బట్టి ఫాస్ఫరస్ సొల్యూబిలైసింగ్ బాక్టీరియా ఉపయోగించాలన్నారు. విత్తనాన్ని, మందులను కొన్న తర్వాత వాటికి సంబంధించిన బిల్లులను పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా రైతులు తప్పనిసరిగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వెటర్నరీ అండ్ లైవ్‌స్టాక్ ఆఫీసర్ నారాయణ మాట్లాడుతూ... రైతులకు పశుసంపదలో



ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను, ప్రభుత్వ పథకాలను వివరించారుఈ కార్యక్రమంలో అధికారులు ఏఈఓ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, కోపరేటివ్ సొసైటీ ఇన్చార్జ్ మల్కొండ నాయకులు గ్రామ పెద్ద లింగప్ప, మాజీ ఉప సర్పంచ్, రామిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ,పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు.ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు,రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు,భార్యాభర్తలకు గడ్డపార,తట్ట,పార,కొడవలి,గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో పని దగ్గర త్రాగునీరు, నీడకు టెంట్, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు,కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలి నర్సింహ కోరారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను,సీనియర్ మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, అర్హత ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు.సంవత్సరం మొత్తం పనులు కల్పించాని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాని కోరుతూ ఈనెల 30న జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు, పేదలు



అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.ఇంకా ఈ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ, ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం, ఎర్వ సబిత, బోనాల బాలలక్ష్మి, కోడేల పద్మ, ముచ్చనపల్లి మౌనిక, కటిక సంధ్య, జాప కృప,బొల్లు కవిత,బోనాల పద్మ, బోనాల అండాలు, వెంకటేష్,ఎర్ల బాల్ రెడ్డి,జాప అనీల్,నాగమణి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలి

**- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్**

డోర్నకల్ మే 27(తెలంగాణ పత్రిక)స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికీ కార్మిక, కర్షక, విద్యార్థి యువజన సమస్యల తోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలు పరిష్కారం కాలేదని వాటి పరిష్కారానికి మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులాల్లో భాగంగా మంగళవారం జాతీయ ఉద్యమ చరిత్ర-"తెలంగాణ సాయుధ పోరాటం"అంశంపై మూడో రోజు క్లాసును బోధించడానికి టీ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి సాగర్ మాట్లాడుతూ మనకంటే వెనకాల స్వాతంత్రం వచ్చిన చైనా ఇవాళ ప్రపంచ దేశాలకు సవాలు చేస్తు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం అమెరికాను చూసి భయపడుతున్నామన్నారు. ఈ దేశంలో కులం మతం ప్రాంతం మధ్య తేడాలను చూపుతో దేశ సంపద పెట్టుబడిదారులకు ధరదాస్తం చేస్తున్న పాలకులు అమెరికాకు అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆరోపించారు. స్వతంత్ర ఉద్యమం కా నుండి అనేక ప్రజాసంఘాల పేరుతో ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు ముందున్నాయన్నారు. వీర తెలంగాణ




రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఒక మైలురాయిలుగా మిగిలిందన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ పోరాటం లో వేలాదిమంది కమ్యూనిస్టులు బలిదానమయ్యారని. లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచడం జరిగిందన్నారు. కానీ ఈరోజు ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి సంస్థలు ఆ పోరాటానికి మేమే నిజమైన వారసులమని చెప్పుకోవడం సిగ్గు సెట్ అన్నారు. ఆ పోరాటం జరిగినాడు ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు అడ్రస్ లేవని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలు పరిష్కారం అవ్వటానికి కమ్యూనిస్టు పోరాటాలే ఏకైక మార్గమని రానున్న కాలంలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ పోరాటంలో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సుర్న పు సోమయ్య, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, దుండి వీరన్న, జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, తదితరులు ఉన్నారు.

# శ్రీవ్యల్ సార్ (స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్) పుట్టినరోజు శుభాకాంక్షల తో....

**- కల్లూరు బస్టాండులో ఉచితంగా మజ్జిగ పంపిణీ,**

కల్లూరు, మే 27 (తెలంగాణ పత్రిక)వేసవిలో ప్రయాణికుల కు, ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలి అనే సంకల్పంతో మంగళవారం పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న ఎందరో విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలిచిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యల్ సార్ పుట్టినరోజు సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కల్లూరు మండలం, తెలంగాణ వరక రామారావు సౌజన్యంతో, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కల్లూరు బస్టాండులో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున శ్రీవ్యల్ సార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మజ్జిగ దాత, పూర్తి ఫౌండేషన్ సభ్యుల కు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



# నిండు గర్భంతో పాడి గేదె మృతి..

నిర్మల్ జిల్లా ప్రతినిధి సాయన్న మే 27( తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ నిండు గర్భంతో ఉన్న పాడి గేదె మేతకు వెళ్లి వచ్చిన నైట్ టైం లో హనుమంతు రాజన్న పాడి గేదె నోటి నుండి నురగ రావడంతో అందుబాటులో ఉన్న పశువుల డాక్టర్ ని తీసుకురావడం జరిగింది డాక్టర్ చికిత్స చేస్తుండగానే పాడి గేదే మృతి చెందింది అక్కడ ఉన్న రైతుని అడగగా మేతకు వెళ్లి వచ్చిన సమయంలో గడ్డి మందు మేత తిని చనిపోయిందని రైతు ఆవేదన చెందారు మరణించిన గేదె విలువ సుమారుగా 50వేల రూపాయలకు ఉంటుందని రైతు వ్యక్తం చేశారు ప్రభుత్వం ఆదుకోవాలని హనుమంతు రాజన్న విజ్ఞప్తి చేశారు



# అధికారం ఉన్నప్పుడు పనిచేయని బీఆర్ఎస్ కోల్పోయిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటు

**- కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక)తాగునీటి జలాల విషయంలో అధికారంలో 10 సంవత్సరాల కాలం పాటు ఉన్న టిఆర్ఎస్ గద్దె దిగిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ విమర్శించారు.రాజపేట మండల కేంద్రంలో రాజపేట మండలం అభివృద్ధి కొరకు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీలో ఉండి సాగు జలాలు రైతులను పట్టించుకో ని వాళ్లు ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత అన్ని గుర్తుకొస్తున్నాయన్నారు. ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య సాగునీరు పైన అభివృద్ధి విషయంలో ప్రతిరోజు ప్రజలతో మమేకమై అనేక సంక్షేమ పథకాలు రాజపేట మండలానికి, నియోజకవర్గానికి అందిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసారని, సన్న వడ్లకు బోనస్ కాంట వద్ద తరుగు లేకుండా రైతుల అకౌంట్లో ఇప్పటికే డబ్బులు జమ చేయడమై0దన్నారు.రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ శక్తి పథకాలు పెన్షన్స్ త్వరలోనే అమలు అవుతున్నాయని, అధికారులు పంపిణీకి సిద్ధం చేస్తున్నారన్నారు.ప్రజా సంక్షేమ పథకాలు అన్ని చూసి ఓర్వలేదన్నారు. ఎమ్మెల్యే పై స్థాయి మరచి విమర్శలు చేయడం మానుకోవాలని,రాబోయే రోజుల్లో ప్రజా పాలన లో అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందుతాయని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజపేట నాయకులు ఆడెపు లక్ష్మీనారాయణ, ఆడెపు శ్రీశైలం, సీనియర్ నాయకులు కేదార్ గౌడ్,టౌన్ అధ్యక్షుడు ఐరేణి నవీన్ కుమార్ రేగు సిద్ధులు పుల్లంగారు పోచయ్య యూత్ అధ్యక్షుడు పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రికమాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని మంగళవారం ఉదయం రాజపేట పోలీసులు అరెస్టు చేశారు.సర్పంచుల పెండింగ్ బిల్లుల మంజూరి కోసం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ప్రజావేదిక లో పాల్గొనేందుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అరెస్టు చేసినట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు వెయ్యి మంది సర్పంచులను అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. పెండింగ్ బిల్లులు 1503 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు ప్రభుత్వం చెప్పిన విషయం అబద్ధమని మధుసూదన్ రెడ్డి చెప్పారు.మధుసూదన్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల పోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, నరసాపురం మాజీ సర్పంచి నాగిర్తి గోపి,భాస్కర్,సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తదితరులు మద్దతు పలికారు.



# రాజన్న సన్నిధానంలో ప్రజలకు జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

వేములవాడ, మే,27, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణం లో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో. సైబర్ క్రైమ్,వేముల టౌన్ బ్లూ కోర్ట్ సిబ్బంది. వేములవాడ టెంపుల్ లో భక్తులకు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం ఎలా జాగ్రత్త తీసుకోవాలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమం లో జాబ్ ఫ్రాడ్ మరియు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్టు క్రెడిట్ కార్డు ల నుండి డబ్బులు పోవడం మరియు రాష్ట్ర ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పేరిట జరుగుతున్న ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సైబర్ క్రైమ్ సిబ్బంది రాజు,శ్రీకాంత్, వేములవాడ టౌన్ బ్లూ కోర్ట్ సిబ్బంది రమేష్,మహేంద్ర, శ్రీను, లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

మల్లాపూర్ మే 27 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సకినపల్లి శంకర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు ఆధ్వర్యంలో 15 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని సకినపల్లి శంకర్ అన్నారు ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నానం రాకేష్ మిట్టపల్లి జలపతి రెడ్డి, నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, అచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు



# అనురాధ పిల్లలకు సహాయం చేసిన తోటి విద్యార్థులు

గంగాధర (తెలంగాణ పత్రిక మే 27) గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి అనురాధ భర్త గుండెపోటుతో 2019 సంవత్సరంలో చనిపోయాడు. అనురాధకు ఇద్దరు కుమారులు వారిని చదివిపిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తుంది. కొన్ని రోజుల క్రితం బావుపేట ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం లో మరణించింది. దురదృష్టవశాత్తు తల్లి తండ్రి నీ కోల్పోయిన ఇద్దరు పిల్లలకు 2001 -02 సంవత్సరం అనురాధతో ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదివిన తోటి విద్యార్థులు అనురాధ పిల్లలపై 80 వేల రూపాయలు జమ చేసి ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ ను అలువాల గణేష్, తడిగొప్పుల రమేష్, చిందము శ్రీనివాస్, మిట్టపల్లి కరుణాకర్, ధ్యావనపల్లి నాగరాజు, అందజేశారు. వారు చేసిన సహాయానికి గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# మదన్ లాల్ మృతి పట్ల తల్లాడ టిఆర్ఎస్ తీవ్ర దిగ్భ్రాంతి

తల్లాడ,(తెలంగాణ పత్రిక)మే 27ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గత మూడు రోజుల నుంచి హైదరాబాద్ ఎఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు ఆయన మరణం పట్ల తల్లాడ మండలం టిఆర్ఎస్ పార్టీ అలాగే మండలం యువజన విభాగం .సంతాపం ప్రకటించారు.మదన్ లాల్ మరణం వైరా నియోజకవర్గం ప్రజలు విషాదఛాయలు అలుముకున్నాయి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప ప్రార్థిస్తూశోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు బీరస్ పార్టీ అండగా ఉంటుందని మండల బిఆర్ఎస్ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# పోతంగల్ లో యోగ దశాబ్ది ఉత్సవాలు

పోతంగల్ తెలంగాణ పత్రిక మే 27 పొతంగల్ మండల కేంద్రంలో ని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆయుష్ డిపార్ట్మెంట్ నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు ఆయుష్ డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో యోగ ఇన్స్ట్రక్టర్లు సతీష్ గౌడ్ జ్యోతి యోగ పై ఆరోగ్య సూత్రాలను నిత్యజీవితంలో ఆసనాలతో ప్రాణాయామాలు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వారికి యోగ ద్వారా సూచనలు చేస్తూ గ్రామపంచాయతీ సిబ్బందికి యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ యోగ కార్యక్రమం నిర్వహించారు.మే నెల 27 తేది నుండి జూన్ నెల 23 వరకు ఇంటర్నేషనల్ యోగ ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యోగా కార్యక్రమాలను పొతంగల్ మండలం కేంద్రంలోని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని వారు కోరారు. నేడు పోతంగల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో యోగా పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయుష్ డాక్టర్ రాధిక గ్రామ ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ రాధిక ఈవో చంద్రకాంత్ యోగ ఇన్స్ట్రక్టర్లు సతీష్ గౌడ్ ఇందూరు జ్యోతి గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధిక ధరకు మద్యం విక్రయాలు, పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..

తల్లాడ, (తెలంగాణ పత్రిక) మే 27మందు బాబులకు అందని మద్యం అధిక ధరకు మినీబెల్ట్ షాపులకు విక్రయిస్తున్న వైన్స్ యాజమాన్యం, పట్టించుకోని సంబంధిత అధికారులు. ఆందోళన వ్యక్తం చేస్తున్న మందుబాబులు.ఒక కోటర్ ధర 180 ఉండగా దానిని బెల్ట్ షాపులకు 200 కి అమ్ముకోవడం జరుగుతుంది వారు దానికి 40 కలిపి 240కి అమ్ముకోవడం జరుగుతుంది అడిగిన మందు వైన్ షాప్ లో దొరక్క మందుబాబులు ఎక్కువ ధరకు తీసుకోవాల్సి వస్తుంది అని వాపోతున్నారు తక్కువ ధరకు మద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను మందుబాబులు వేడుకుంటున్నారు.



# ఆటో ఆకలి కేకల మహా సభను విజయవంతం చేస్తాం

మందమర్రి టౌన్ మే 27 (తెలంగాణ పత్రిక)మందమర్రిపట్టణంలో ఆటో యూనియన్ నాయకుల అక్రమ అరెస్టు లు కాంగ్రెస్ ప్రభుత్వం చేయిస్తున్నటువంటి అక్రమ అరెస్టులతో ఆటో ఆకలి కేకల మహాసభను అడ్డుకోలేరు ఆటో ఆకలి కేకల మహాసభను విజయవంతం చేస్తామని మందమర్రి పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు తెలియజేశారు ఇలాంటి అరెస్టులతో ఆటో కార్మికులను భయాభ్రాంతులకు గురి చేయలేరు ఇలాంటి అరెస్టులు చేసి ఆటో కార్మికులను భయభ్రాంతులకు గురి చేయాలంటే ఇంకా ఉద్యమం పువ్వెత్తిన ఉగిసిపడుతుందని తెలియజేశారుఅనేక సంవత్సరాల నుంచి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారంక కుంట ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, కొత్తగా ఎన్నికల్లో హామీలను కూడా ప్రవేశపెట్టింది. ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇస్తామని, ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని, మీటర్ చార్జీలు పెంచుతామని, కొత్త ఆటో పర్మిట్లు జారీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి ఉంది. కానీ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి ఆటోలో మహిళలు ఎక్కకుండా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం మూలంగా ఆటో డ్రైవర్ల ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన అనేకమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు



## నేడే బాన్స్ వాడలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం




కోటగిరి తెలంగాణ పత్రిక మే 27. బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ తాడ్కోల్ రోడ్డు( బాన్సువాడ) లో బుధవారం నాడు ఉదయం 10 గంటలకు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముఖ్య కార్యకర్తల సర్వసభ్య సమావేశం, కార్యకర్తల అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయులతో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బలమూరు వెంకట్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి , కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ఉమ్మడి జిల్లా మాజీ డీసీసీబీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సంస్థ గత అబ్జర్వర్లు కోట తిరుపతి, సత్యనారాయణ గౌడ్ ,వేణుగోపాల్ యాదవ్ హాజరవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## న్యాల్కల్ మండల మాజీ సర్పంచ్లను మళ్లి మాజీ సర్పంచ్



**- పెండింగ్ బిల్లుల కొరకు కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న**

తెలంగాణ పత్రిక మే 27 న్యాల్కల్ మండల మాజీ సర్పంచ్లను మళ్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మీర్జాపూర్ మాజీ సర్పంచ్ మల్లా రెడ్డి మామిడ్గి మాజీ సర్పంచ్ చంద్రన్న లను మధ్య మార్గంలో అరెస్టు చేసి హద్నూర్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది, ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వం నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు సర్పంచుల పదవీకాలం ముగిసి 15 నెలలు అవుతున్న ఇంకా కూడా బిల్లులు చెల్లించినందుకు సిగ్గుపడాలి, సర్పంచులు గ్రామ అభివృద్ధి కొరకు అప్పులు చేసి బాధలు అనుభవిస్తున్నారు కావున రేవంత్ రెడ్డి గారు మరియు వారి ప్రభుత్వం వెంటనే సర్పంచుల బిల్లులను చెల్లించి సర్పంచులను ఆదుకోవాలని కోరుకుంటున్నాము

## మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్ర



మందమర్రి టౌన్ మే 27 (తెలంగాణ పత్రిక )నిర్మాణాలు మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతుండగా , అనుమతులు అందుగుల పేట గ్రామపంచాయతీలో తీసుకుంటున్నారని అంతేకాకుండా వేరే సర్వే నెంబర్లలో భూమి ఉన్నప్పటికీ కొంతమంది ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టారనీ, ఇట్టి విషయమై అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారి పై విషయాలపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మందమరి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ రిటర్న్స్... ఆదాయపు పన్ను శాఖ కీలక నిర్ణయం

ఆదాయ పన్ను రిటర్నుల దాఖలుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. 2025-26 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఈ గడువు 2025 జులై 31తో ముగియాల్సి ఉండగా, ఇప్పుడు దానిని సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది.ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ను జారీ చేయడంలో కొంత జాప్యం జరగడం ఈ గడువు పొడిగింపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ విషయంపై ఆదాయపు పన్ను శాఖ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేసింది.

# చెక్కపల్లి గ్రామంలోని 333 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**





వేములవాడ రూరల్, మే,27, తెలంగాణ పత్రిక.ప్రభుత్వ విప్ కామెంట్స్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచాలనతో జిల్లా కలెక్టర్, నా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రలు అందజేయడం జరుగుతుంది.గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు.ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగింది.పేదలకు అపన్న హస్తనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుంది.వేములవాడ రూరల్ మండలం వెంకటం పల్లి లో పైలెట్ ప్రాజెక్టుగా ఇల్లు నిర్మాణం చేస్తున్నాం.ప్రతి లబ్ధిదారులు 400 ఎస్ ఎఫ్ టి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్ టి మించ కుండా నిర్మాణం చేసుకోవాలి. దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది.నిధుల మంజూరు ఎవరికి ఇలాంటి డబ్బులు ఇవ్వకూడదుఅధికారులకు వచ్చి చూసి కొలతలు తీసుకొని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు మంజూరు చేస్తాం.త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం.మొన్నటి రోజున మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రుద్ర%శీ%గి వచ్చినప్పుడు అదనంగా 1750 ఇల్లు మంజూరి చేశారు.ప్రతి లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలి.ప్రతీ పేద వారి కల స్వంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది.వచ్చే దసరా దీపావళి మి స్వంత ఇంట్లో జరుపుకోవాలి.చీర సారే తీసుకొనికి మీ బిడ్డగా మీ ఇంటికి వస్తాను.తొందరగా మీరు ఇల్లు నిర్మాణం చేపట్టాలి.ఇన్ని మంచి పనులు చేస్తున్న ప్రభుత్వం పై కొందరు కావాలని అభాండాలు వేస్తున్నారు. రాష్ట్రంలో కొందరు ప్రభుత్వం పడిపోవాలని పగటి కలలు కంటున్నారు.ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,500 కి సిలిండర్,10 లక్షల అరోగ్య శ్రీ వంటివి ఇవ్వడం జరుగుతుంది..200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఏక కాలంలో రైతు రుణమాఫీ,500 సన్నం వడ్లకు బొనస్ ఇస్తున్నాంగత ప్రభుత్వం పావలా పావలా రుణమాఫీ చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తినాలని సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నాం.సన్నం బియ్యం రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేస్తే బిజేపి వారు మేము పంపిణీ చేస్తున్నాం అంటున్నారు.మరి మి బిజేపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పంపిణీ చేయడం లేదు..??గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది.ప్రతీ గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ను ప్రారంభం చేశాం.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు.రాష్ట్రాన్ని గత పాలకులు ఆర్థిక విధ్వంసం చేశారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. కానీ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నాం.మన ప్రాంతంలో గతంలో రోడ్డు ఎక్కితే గాని నీటి విడుదల చేయలేదు.కానీ మి బిడ్డగా రోడ్డు ఎక్కాక మునుపే నీటిని సాగుకు విడుదల చేశాం.మల్రిపల్లి ప్రజెక్ట్ నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయి.తద్వారా భూగర్భ జలాలు పెరిగి సాగుకు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులూ ఉండవు.రాజన్న ఆలయాన్ని, పట్టానన్ని అభివృద్ధి చేస్తాం.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం పేదలకు ఉచితంగా ఇసుకా పంపిణీ చేయడం జరుగుతుంది.

# దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచారు...

**- :జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు**
**-కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా..**
**- ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ వైఫల్యమే..**
**- ప్రధాని పార్లమెంటు సమావేశం ఎందుకు ఏర్పాటు చేయరు..**
**- మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు ఇవ్వరా..**



మఠంపల్లి, మే 27(తెలంగాణ పత్రిక)దేశంలో నాలుగు మూలస్తంభాలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కేంద్ర పాలకులు బలహీనపరిచారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి లో ఆయన విలేకరుల తో మాట్లాడు తూ పెట్టుబడిదారుల నిండిపోయిందని,వారికి అనుకూలమైన చట్టాలుచేస్తూ, పార్లమెంట్ వ్యవస్థ మొత్తం వాళ్ళకే ఉపయోగపడుతుందన్నారు. ఎన్నికల వ్యవస్థ పూర్తిగా బ్రష్ట పట్టిందన్నారు,ఐఏఎస్ అధికారులు సైతం అనే కుంభకోణాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారు. న్యాయవ్యవస్థ సైతం పట్టాలు తప్పి ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో కాకుండా పోయిందన్నారు. మీడియా మొత్తం కార్పొరేటర్ శక్తుల చేతుల్లో బంది అయిపోయిందన్నారు. ప్రజాస్వామ్యానికి కావలసిన నాలుగు పిల్లర్లు గాడి తప్పి పనిచేస్తున్నాయని మండపడ్డారు. ప్రజలే చైతన్యవంతులై రాజ్యాంగాన్ని,అన్ని సంస్థలను కాపాడుకోవాలని,మోడీ 11 ఏళ్ల పరిపాలనలో సామాన్య అతితరగతి ప్రజలను పేదలను దోచి కేవలం కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే ఉపయోగపడుతున్నారన్నారు.దేశ ప్రజల దృష్టి మళ్ళించడానికి మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఒకే భాష, ఒకేభాష,ఒకే దేశం,ఒకే మతం,జమిలి ఎన్నికల వంటి వాటిని ముందుకు తీసుకొచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.పహల్గాం ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వ వైఫల్యం మాత్రమే అన్నారు.పర్యాటక కేంద్రాల వద్ద భద్రత ఎందుకు లేదని ప్రశ్నించారు. పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదు,ఎక్కడ ఉన్నారు,ఏమైనారాని ప్రశ్నించారు. ఆక్రమిత భూభాగాన్ని వెనక్కి తీసుకోకుండానే ఎందుకు యుద్ధం విరమించినట్లన్నారు,ట్రంప్ చేతుల్లో మోడీ ఇరుక్కుపోయారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చెప్పాలన్నారు,పార్లమెంటు సభ్యుల కమిటీలు వేసి దేశాలు తిప్పితే ఏంఫలితమని,పార్లమెంటు సమావేశపరిచి దేశ ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని హితవు పలికారు.ప్రతిపక్షాలకు భయపడి పార్లమెంటు సమావేశపరచడం లేదన్నారు.దాడిని సొంత రాజకీయాలకు వాడుకుంటున్నారే తప్ప మరొకటికాదన్నారు. మావోయిస్టులుకాల్పులు విరమించి ప్రభుత్వంతో చర్చలు చేస్తామని చెప్పినా,ప్రభుత్వం కాల్పులు విరమించుకోకుండా మావోయిస్టులను కాల్చిచంపు తున్నారన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో కాల్చిచంపే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు.చతిస్గడ్ ప్రాంతంలోని గిరిజన,గిరిజనేత రుల సంపద కార్పొరేటర్ శక్తులకు దోచి పెట్టేందుకే ఆప్రాంతాన్ని జల్లుల పడుతున్నారన్నారు.కనీసం కాల్పుల్లో మృతి చెందిన వారి మృతదేహాలను వారి బంధువులకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.హింస మంచిది కాదని పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించి,శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ముందుకు వస్తుందని రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని,వ్యవసాయ అధికారులు సైతం రైతులకు కావలసిన అన్ని సూచనలు చేయాలని కోరారు.ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్,పల్లె వెంకటరెడ్డి,ఎస్ కే యాకూబ్,వట్టెపు సైదులు,దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శులు మాలోత్ జగన్ బాలునాయక్, పోసనబోయిన హుస్సేన్,శాగంరెడ్డి జగన్మోహన్ రెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,సయ్యద్ రన్మియా, పొడిశెట్టి రాము తదితరులు ఉన్నారు.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

**- దేశానికి నెహ్రూ సేవలు చిరస్మరణీయం.**
**- పెద్ది కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.**





హుజురాబాద్ మే 27 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నెహ్రూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం రావడానికి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలను ఐక్య పరిచి బ్రిటీష్ వాళ్లకు దీటుగా ఉద్యమించి, బ్రిటీష్ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన యోధుడు నెహ్రూ అని కొనియాడారు.నెహ్రూ తొలి ప్రధానిగా, పండితుడిగా, చరిత్రకారుడిగా భారత రాజకీయలలో కీలకంగా వ్యవహరించారు., శక్తివంతమైన నాయకత్వ పటిమతో నెహ్రూ చేసిన కృషి మరువలేనిది.గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడని అన్నారు.సహాయనిరాకరణ ఉద్యమం నుంచి పూర్ణ స్వాతంత్ర్యం వరకు అనేక ఉద్యమాలు చేసి దేశం కోసం జైలు కెళ్లి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు జవహర్ లాల్ నెహ్రూ అని తెలిపారు. భారత దేశ మొదటి ప్రధానమంత్రి, విదేశాంగమంత్రిగా, జవహర్లాల్ నెహ్రూ నవ భారత ప్రభుత్వ విధానాలను, రాజకీయ సంస్కృతిని, శక్తివంతమైన విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో ముఖ్య పాత్ర వహించారు. సార్వత్రిక ప్రాథమిక విద్య పథకాన్ని ప్రారంభించి, దేశంలోని మారుమూల గ్రామీణ బాలలకు విద్య అందించ గలిగినందుకు అయన ప్రశంశించబడతారు. ప్రపంచ స్థాయి విద్యా సంస్థలైన అల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్,ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్లు అభివృద్ధి చేసిన ఘనత నెహ్రూ విద్యా విధానానిదే.నెహ్రూ జీవితం నేటి విద్యార్థులు, యువత అధ్యయనం చేసి ఆ మహనీయుని స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, ఆయన మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, కన్మల్ల రామకృష్ణ, ఎక్కేటి సంజీవరెడ్డి, గంగారం మహేష్, ధర్మకర్తలు కురుమిళ్ళ చిరంజీవి,కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, యం తిరుపతిరెడ్డి, భోగం సాయిరామ్, బండి మల్లయ్య, మూరెడ్ల రమేష్, తోడేటి కీషన్, తెడ్ల బీరయ్య, ఆకుల రాము, గోరుకుంట్ల స్వామి,గొడుగు మానస, దంసానితిరుపతి, గూడెపు ఓదెలు, రేణిగుంట రవీందర్, పుట్టా రాజు, పెద్ది అభిలాష్, మారేపల్లి వంశీ, మేకల సుధాకర్ రెడ్డి, మురహరి తిరుపతి, మోత్కూరి శ్రీనివాస్, మారేపల్లి రమేష్, ఉప్పుల మల్లారెడ్డి, ఆవుల మోహన్ రెడ్డి,తోట రాజు, కట్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చదువు...

చదువుకునుటకు ఆసక్తి, జ్ఞాపకశక్తి చాలు
కార్పొరేట్ స్కూళ్ళల్లో ర్యాంకులు విజ్ఞానానికి
కొలమానం కాదని గుర్తించండి ..!
విద్యార్థులలో ప్రతిభను వెలుగులోకి
తెచ్చే విధానం కావాలి అని గుర్తించండి..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు పూట పూటకు పరీక్షలు పెట్టి
విద్యార్థులను యంత్రాల్లా తయారు చేస్తూ...
చదువాలి అన్న ఆసక్తి లేకుండా చేస్తున్నాయి..!
సమయస్ఫూర్తిలేని చదువులు మనకెందుకు
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు బండెడు హోమ్ వర్క్ ఇచ్చి
చిన్నారుల చిట్టి మెదడుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి..!
విలువలు నేర్పిన విద్య చిన్నారులకు కావాలి..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు అధునాతన బిల్డింగ్స్ చూపిస్తూ
డాంబికత్వం ప్రదర్శిస్తూ అధిక ఫీజులు వసూలుచేస్తూ
స్పెషల్ క్లాసులు అంటూ గంటల కొద్దీ పాఠాలు చెప్తూ
పిల్లల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారు..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

కార్పొరేట్ స్కూళ్లు వసూలు చేసే అధిక ఫీజుల వల్ల
తల్లితండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోయి
పిల్లల భవిష్యత్తు మధ్యలోనే తుంచేస్తున్నారు..!
చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో
చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!



రచన: మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా,

# అగ్రహారం శ్రీ కన్వెన్షన్ లో 371 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**- ప్రభుత్వ విప్ కామెంట్స్.**





వేములవాడ, మే,27, తెలంగాణ పత్రిక.సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో పెట్టి తీరాల్సిందే.అది కేటీఆర్ సొంత ఆఫీసు కాదు ఆయన అందులో శాశ్వతంగా ఉండరు.సిరిసిల్ల ఎమ్మెల్యే ఎవరు ఉంటే వారికి అధికారికంగా కేటాయించే క్యాంప్ ఆఫీస్ అది.ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం క్యాంప్ ఆఫీస్ లు నిర్మాణం చేసింది.అది ప్రభుత్వ ఆఫీస్ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో కచ్చితంగా సీఎం గారి ఫోటో పెట్టాలి.ముఖ్యమంత్రి ఫోటో పెట్టడానికి కేటీఆర్ కు ఎందుకంత నామోషీ. కేటీఆర్ అహంకారం తగ్గించుకోకపోతే ఈ సారి సిరిసిల్ల క్యాంపు కార్యాలయాన్ని కూడా ప్రజలు ఖాళీ చేయిస్తారు. మా ముఖ్యమంత్రి ఫోటో ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు అడగడంలో తప్పు లేదు.మా కార్యకర్తలు ప్రశ్నిస్తే సహించలేక బీఆర్ఎస్ నాయకులే దౌర్జన్యానికి దిగారు.మేమే ఇంకా అధికారంలో ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారు. ఇలాంటి వైఖరి వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో జీరో గా మారారు. ఇక ముందు అడ్రస్ కూడా ఉండదు జాగ్రత్త.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచాలనతో జిల్లా కలెక్టర్, నా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రలు అందజేయడం జరుతుంది.గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు.ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగింది.ముంపు గ్రామాల ప్రజలకు 240 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దుపేదలకు అపన్న హస్తనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుంది.

# ప్రోటోకాల్ కోసం మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు..

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్..**
**- రెండు దశాబ్దాలుగా ఏ పదవి లేకున్నా ప్రజలతోనే కేకే**
**- జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి..**
**- ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఉండాల్సిందే**
**- బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్ష హన్మ%శీ%డ్లు..**





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 27రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి,బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఏపని లేక విలవిల్లాడుతూ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి బిఆర్ఎస్ నాయకులు ఒక కొత్త అంశాన్ని ప్రోటోకాల్ అనే అంశాన్ని ముందుకు తీసుకువచ్చి మాట్లాడుతున్నటు వంటి సందర్భాన్ని ఈరోజు గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తా ఉన్నాము మరి గత తొమ్మిది సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు తెలవదా ప్రోటోకాల్ సిస్టం ఏమిటో ఆనాడు ప్రజాప్రతినిగా ఓడిపోయినటువంటి నాయకులు అసలు ప్రజల్లో గుర్తింపు లేనటువంటి నాయకులను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో మంత్రి పక్కన కూర్చున్న పెట్టుకొని ఏ విధంగా మీరు ప్రభుత్వ కార్యక్రమాలు నడిపించిరో ప్రజలందరికీ తెలుసన్నారు, అటువంటి నాయకులు మీరు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే ని ఆశీర్వదించకపోయినప్పటికి ఈ ప్రాంత ప్రజల మౌలిక వసతులు అభివృద్ధి పనుల కోసం ఎప్పుడు పని చేస్తూ ఉంటారు మహేందర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజల సమస్యలపై కెకె పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి ప్రజాసమస్యలు తీరుస్తూ ఒక పరోక్ష ప్రజాప్రతినిగా ఇవాళ ప్రజలకు చేరువై ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చేస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు కేకే మహేందర్ రెడ్డిపై అదేవిధంగా ప్రోటోకాల్ పై మాట్లాడతా ఉన్నట్టయితే నిజంగా దయాలు వేదాలు వల్లించినట్లు%శీ%ది ఒక్కసారి మీరు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలంటూ హితువు పలికారు, ప్రజల చేత ఎన్నుకోబడిన ఇక్కడి శాసనసభ్యులు సంవత్సర కాలం నుంచి ప్రజలకు ముఖం చాటేసి అమెరికా పర్యటనలు హైదరాబాదులో సినీ తారలను పరామర్శించడానికి హైదరాబాదులో పరిమితమైనాడె తప్ప ఇవాళ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నటువంటి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సొంత నియోజకవర్గం లో ప్రజలకు ఇబ్బందులు పడుతూ ఉంటే కెటిఆర్ మాత్రం జల్సాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు, ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ప్రశ్నించండి మేం కాదనడం లేదు,అంతే కానీ గెలికి కయ్యం పెట్టుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు అంటూ హమీద్ ఘాటుగా వాక్యానించారు,తిరుపతి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణకు చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలు తెలుసుకుంటు పలు అభివృద్ధి పనులు చేస్తుందన్నారు ఇవాళ పేద ప్రజలందరికీ గూడు కల్పించాలని ఆలోచన కొద్దీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తా ఉంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ విచక్షణ రహితంగా మాట్లాడుతు ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా బిఆర్ఎస్ ప్రవర్తిస్తుంద న్నారు, ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజుల్లో ప్రజలే బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు, రాబోయే శాసనసభ ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తపరిచారు, పర్శ హన్మండ్లు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం చేయాలని మంచి ఆలోచనలతో పలు అభివృద్ధి పనులు చేస్తుందన్నారు, ఈరోజు అనేకమైన సంక్షేమ పథకాలు సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి పనులు తీసుకొస్తాఉంటే బిఆర్ యస్ నాయకులకు ప్రోటోకాల్ ప్రకారం పిలిచినప్పటికీ కూడా కేటీఆర్ కార్యక్రమాలకు దుమ్మా కొట్టి కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలనే దురుద్దేశంతో మీ నాయకుల చేత ప్రెస్ మీట్ లు పెడుతూ దాడులు చేయించడానికి మీరు చేసినటువంటి ప్రయత్నం ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు, నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి పట్ల కేటీఆర్ ని ప్రశ్నించినప్పుడు మౌనంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు, ఎమ్మెల్యే కార్యాలయంలో కచ్చితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఉండాల్సిందె అనే నినాదంతోటి మా నాయకులు వస్తే మీకెందుకు వనుకు పుట్టిందన్నారు, నిన్నటి రోజున బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఏ విధంగా పత్రిక సమావేశం నిర్వహిస్తారు అంటూ ఒక్కసారి మహేందర్ రెడ్డి ఏ కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరూ ఆయనను స్వాగతిస్తున్నారని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఏఎంసీ డైరెక్టర్లు పాక్స్ డైరెక్టర్లు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బీసీ సెల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలోని రెండు సొసైటీలలో జిలుగు వరి అందుబాటులో ఉన్నాయి

**- చర్ల వ్యవసాయ శాఖ అధికారి**

చర్ల మే 27( తెలంగాణ పత్రిక) చర్ల మండలంలోని రెండు సొసైటీలలో జిలుగు, వరి (బీపీటీ 5204) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు తమ యొక్క పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పర్మిట్ తీసుకుని, సొసైటీ వద్ద విత్తనాలు తీసుకోవాలని చర్ల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. జిలుగు 30%న్రస్త% సంచి రూ 2137.50/- లు, వరి (బీపీటీ 5204) 25%న్రస్త% సంచి రూ 1137.50/- లు, చర్ల సొసైటీ వద్ద జిలుగు విత్తన సంచులు 166, వరి విత్తన సంచులు 120, అదే విధంగా సత్యనారాయణ పురం సొసైటీ నందు జిలుగు 200 సంచులు, వరి విత్తనాలు 120 సంచులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

## గిగ్ ,ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలి

**- సహాయకార్మిక అధికారి ఎంకే హేమలత**

పెద్దపల్లి,ప్రతినిధి మే 27 ( తెలంగాణ పత్రిక) 2024-25 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేసే గిగ్, ప్లాట్ ఫాం కార్మికులను కలుపుకొని సామాజిక భద్రత విస్తరిస్తున్నట్లు తెలిపారు. 2025-26 సంవత్సరాలకు సంబంధించి ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి యోజన, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను ఇట్టి కార్మికులకు విస్తరిస్తున్నామని, ఈ శ్రమ పోర్టల్ లో కార్మికుల నమోదు చేసుకుంటే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 31 వరకు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని కొరియర్ హోమ్ సర్వీసెస్ ,ఫుడ్ డెలివరీ ,ఏసీ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్స్ తో పాటు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ,జొమాటో సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ వినియోగించుకోవాలని, తప్పనిసరిగా ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత తొలి ప్రధాని చాచా నెహ్రూకు జే బి ఎం ఆద్వర్యంలో ఘన నివాళులు





**- కొడారి వెంకటేష్ జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక భారత తొలి ప్రధాని, పిల్లల పక్షపాతి,అభివృద్ధి ప్రదాత పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి ని భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో జరుగుతున్న పిల్లల వేసవి శిక్షణా శిబిరం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.పిల్లలతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్(జే బి ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ..స్వాతంత్ర్య భారత్ లో తొలి ప్రధాని నెహ్రూ రూపొందించిన "పంచవర్ష ప్రణాళికలు" విద్య యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రాథమిక స్థాయి వరకు "ఉచిత నిర్బంధ విద్యను" అమలు చేసి, అందించారని ఆయన అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలోనే ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటి) మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ ) లను ఏర్పాటు చేసిన ఘనత జవహర్ లాల్ నెహ్రూకే దక్కుతుందని ఆయన అన్నారు.విద్యా రంగంతో పాటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను జవహర్ లాల్ నెహ్రూ అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. పిల్లల పక్షపాతి అయిన జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలు నెరవేర్చాలని, "నేటి బాలలే-రేపటి పౌరులు" గా బాలలందరూ ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో- ఆర్డినేటర్ ఎర్ర శివరాజ్,సమ్మర్ క్యాంపు కో- ఆర్డినేటర్ పిట్టల అంజయ్య, పిట్టల వెంకటేష్, ఇంద్రయ్య, శివ కుమార్,సాయి కుమార్, సాయినాథ్, సోహెల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసి విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను సమర్పించాలి

**- జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి**

పెద్దపల్లి, ప్రతినిధి మే 27 ( తెలంగాణ పత్రిక) 2024-25 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ నందు చదువుతున్న 9వ తరగతి %డ% 10వ తరగతి బీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను సమర్పించాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు మించి ఉండకూడదని, మీసేవ ద్వారా తహసిల్దార్ చేజారి చేయబడిన ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బీసీ కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ తో విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్%ఫ్త్రిజూ: ్వశ్రీఖఅ-స్త్రుఖువజూఖం.ఎన్త్రన్త్ర.స్త్రశీజ.అఅ%. ద్వారా దరఖాస్తు చేసుకొవాలని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు 9 10వ తరగతి బీసీ విద్యార్థిని విద్యార్థులు ఫ్రెష్ రెన్యువల్ ఉపకారవేతనాల దరఖాస్తులను చేసుకునేలా చూసి అట్టి దరఖాస్తులను వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని బీసి అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# .ప్రజలు నిన్ను గెలిపించింది ప్రజా సమస్యలు తీర్చడానికా? ఫారన్ టూర్లు పోవడానికా?

**- ప్రజల్లో ఉండని నాయకుడికి ప్రోటోకాల్ ఎందుకు?..**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 27 రాజన్న సిరిసిల్ల జిల్లా గంజిరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ పత్రికా సమావేశం నిర్వహించారు అనంతరం హమీద్ మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి ఎన్నికల్లో గెలవకపోయిన అధికార పార్టీ నేతగా..ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలే తన ప్రోటోకాల్ గా పనిచేస్తున్న వ్యక్తి కేటీఆర్ ఎమ్మెల్యే గా గెలిచి బాధ్యత మరిసి గాలికి తిరుగుతుంటె..ప్రజల పట్ల తనకున్న బాధ్యతను నిర్వసిస్తున్నారు.ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని పార్టీ నేతలకు,బర్త్డేపార్టీలకు,మందు పార్టీలకు ఉపయోగించుకుంటున్న మీరా ప్రోటోకాల్ గురించి మాట్లాడేది ప్రజాస్వామ్య బద్దంగా గెలిచిన కేటీఆర్ ప్రజల మధ్యలో ఉండకుండా ఎక్కడున్నడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్ని ఆగడాలు చేసిండో అందరికీ తెలుసు.ప్రజాసౌమ్య బద్దంగా గెలిస్తే ప్రజల్లో ఉండాలి ఫారన్ టూర్లు ఎందుకు బాధ్యతలు మరిసి గాలికి తిరిగితే బాధ్యత గుర్తుచేసినా వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నారు ఎన్నికల్లో గెలవకపోయినప్పటికీ అధికార పార్టీ నాయకుడిగా ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజల్లో ఉంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి .ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి ప్రజలకు అండగా ఉంటే బిఆర్ఎస్ నేతల కళ్ళు మండుతున్నాయిప్రోటోకాల్ గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ బిఆర్ఎస్ నాయకులకు అడ్డగా మారింది ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పోటోను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పెట్టకపోవడం బాధాకరం ప్రోటోకాల్ గురించి మాట్లాడే గులాబి నేతలకు ఈ విషయంలో ప్రోటోకాల్ గుర్తుకు రాలేద ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సిఎం రేవంత్ రెడ్డి పోటో పెట్టకపోతే కాంగ్రెస్ నేతలందరూ కదిలోచ్చి మేమే పెడతాం అధికారిక కార్యక్రమాల్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నప్పుడు ఎక్కడకి పోయింది ఈ ప్రోటోకాల్ ప్రజలకు అందుబాటులో లేని నాయకుడికి ప్రోటోకాల్ ఎందుకో గులాబీ నేతలు చెప్పాలి అంటూ హెచ్చరించారు

# జన్మదినాన అనాధాశ్రమంలో అన్నదానం

**- కాంగ్రెస్ నాయకులు సయ్యద్ బాబా ఎన్ఆర్ఐ -**



కోదాడ : మే 27 ( తెలంగాణ పత్రిక అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామిలేని ప్రమీల అన్నారు. 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ బాబా జన్మదిన వేడుకలను మంగళవారం కోదాడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలను పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు ఒక రోజు పాటు మూడు పూటల అన్నదాన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పాల్గొని మాట్లాడుతూ అనాధ శరణాలయంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషకరమని ఇలా ప్రతి ఒక్కరు వాళ్లకంటూ మనం ఉన్నామంటూ ఈ విధంగా వారి మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్లు మదర్ సాహెబ్, తిప్పిరి శెట్టి సుశీల రాజు, ధరావత్ స్వామి నాయక్, మరియు వేముల రవి, వల్లెపు ముత్యాలరావు, ఎస్.కె నజీర్, తురక వెంకన్న, శనగల సతీష్, శనగల రాధాకృష్ణ సిబ్బంది ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయులు టెక్నాలజీని ఉపయోగించుకుని బోధించాలి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి మే 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..%ా%. ఉపాధ్యాయులు నూతన టెక్నాలజీ ఉపయోగించుకొని బోధన చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని పేర్కొన్నారు. నూతన పద్ధతి కాకుండా కొత్త టెక్నాలజీ ప్రకారం విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులను చేర్చుకోవాలని ఆయన తెలపడం జరిగినది. ఓన్లీ బోధనే కాకుండా వారికి దృఢత్వం కోసం మనశ్శాంతి కోసం ఆటలు మరియు పాటలు మరియు క్రికెట్ వంటి పోటీలు నిర్వహించి మానసికంగా మంచిగా ఉండి చదువుకునే ఆలోచన విధానం నేర్పాలని ఆయన సూచించారు. సంగారెడ్డి జిల్లా రెండో శాతానికి వచ్చిందంటే ఉపాధ్యాయుల సేవలు బాగానే ఉన్నట్టు ఉన్నాయి కానీ సంగారెడ్డి జిల్లా ఇప్పుడు మొదటి స్థానానికి రావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ విద్యాసాగర్, నోడల్ అధికారి లింభాజీ పాల్గొన్నారు.

# మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్ర



మందమర్రి టౌన్ మే 27 (తెలంగాణ పత్రిక )నిర్మాణాలు మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతుండగా , అనుమతులు అందుగుల పేట గ్రామపంచాయతీలో తీసుకుంటున్నారని అంతేకాకుండా వేరే సర్వే నెంబర్లలో భూమి ఉన్నప్పటికీ కొంతమంది ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టారనీ, ఇట్టి విషయమై అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారి పై విషయాలపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మందమరి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



సంగారెడ్డి 26 మై (తెలంగాణ పత్రిక) న్యూస్ ఫర్ నీది.సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నేమ్స్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ నిమ్స్ రైతుల కోసం సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు అనంతరం కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగినది. రైతులకు ఇబ్బంది పెట్టకుండా హోటల్ లో పోయే భూములను ఇంచుమించు 50 నుంచి కోటి రూపాయల మధ్య ఎకరా నడుస్తున్న ఏరియాలో అతి తక్కువ ధరకు ఇవ్వాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తుంటే వ్యవసాయదారులు ఊరుకోరని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విషయంలోనూ రైతులను అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు తెలంగాణ గవర్నమెంట్ అలాంటివి మానుకోవాలని ఆయన యదవ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయరాజ్, మరియు కార్యవర్గ సభ్యులు రామచందర్, మల్లేశం నాయకులు నరసింహులు పాల్గొన్నారు. రైతుల అభిప్రాయం లేకుండా భూసేకరణ ఎలా సేకరిస్తారని ఆయన డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతు కూలీలకు పునర్వాసం కల్పించవలసిందే అన్నారు.

# మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలి





**- ప్రతి మీసేవా కేంద్రంలో సిటిజన్ చార్టర్ ఏర్పాటు**

**- మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ డి వేణు**

పెద్దపల్లి, ప్రతినిధి మే27 ( తెలంగాణ పత్రిక ) మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సంబంధిత అధికారులు,మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో అవసరమైన పెయింటింగ్, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు వివరాలను ఏర్పాటు చేసుకోవాలని అదనప కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇతర ముఖ్యమైన పత్రాల జారీ అంశంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విధులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.మీసేవా కేంద్రాల నిర్వహణ పట్ల ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎవరైనా ఆకస్మికంగాతనిఖీ నిర్వహించ వచ్చన్నారు.మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసు కు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజులలో సర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజన్ చార్టర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మీ– సేవా కేంద్ర నిర్వాహకులు సరిగ్గా పని చేస్తే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రజల నుంచి సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న మేరకు మాత్రమే నగదును తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి...

**- బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్**



కరీంనగర్ టౌన్,మే27(తెలంగాణ పత్రిక)పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ పాలకుల తరహాలోనే విద్యార్థులకు కాంగ్రెస్ అన్యాయం చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు నిలిపివేసి ముందుగా పేద బడుగు బలహీన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంటర్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ వృత్తి విద్యా కోర్సుల సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు చెల్లింపులు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాయక,మరి కొంతమంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు కళాశాలల చుట్టూ తిరుగుతూ మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర ఫీజుల వసూలు చేయలేక ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ రాక కళాశాల సిబ్బందికి జీతాలు ఇవ్వలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. విద్యార్థుల, కళాశాల యాజమాన్యం లను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. లోగడ టిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులను హరి గోస పెట్టింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంతాలో కొనసాగుతున్నట్టు కనిపిస్తుందని,అధికారంలోకి వచ్చిన 18 నెల నుండి విద్యార్థుల ఉసురు పోసుకుంటుందని ఘాటుగా విమర్శించారు.రియంబర్స్మెంట్లు రాకపోవడంతో చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నాలుగు వేల కోట్ల ఫీజు బకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎన్నం ప్రకాష్ డిమాండ్ డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, మెస్ చార్జీలు, బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని, ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు అందరీని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి






**- యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి.**

**- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**

ఏటూరునాగారం(ములుగు) మే27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. అన్నారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం ను నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ బి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సూపరింటెండెంట్ హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్,జిల్లా మైనారిటీ వాల్ఫేర్ ఆఫీసర్, జిల్లా నిషేధం ఎక్సైజ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు:ఏ డిఏ



ఎల్లారెడ్డి, మే27(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలకేంద్రంలోని ఎరువులు,విత్తన విక్రయ దుకాణాలను ఏడిఏ రత్న మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతితో కలసి మంగళవారం తనిఖీ చేశారు.మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర,శ్రీరామ రైతు రాజ్యం విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు.వానకాలం సీజన్లో రైతులకు విక్రయించడానికి తీసుకువచ్చిన వి త్త నా లు , ఎ రు వు ల ను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని షాపుల నిర్వాహకులకు సూచించారు.ప్యాకింగ్ తీసిన విత్తనాలు,గడువు ముగిసిన విత్తనాలను విక్రయించవద్దన్నారు. నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఆత్మవిశ్వాసమే అసలైన ఆస్తి..

ఆత్మవిశ్వాసం.. పిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అసలైన ఆస్తి. కాన్ఫిడెంట్‌గా ఉంటేనే.. వారి భవిష్యత్తు బాగుంటుంది. ఎలాంటి సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ఎదుర్కొనే 'శక్తి' లభిస్తుంది. అయితే.. ఇది రాత్రికి రాత్రే వచ్చేదికాదనీ, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వారిపై వారికి నమ్మకాన్ని కలిగించాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. వారిపై మీరు చూపించే ప్రేమ, విశ్వాసం, ఇంట్లో వారిని ఎలా చూసుకుంటున్నారు? అనే విషయాలే.. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయనీ అంటున్నారు. చిన్నచిన్న విషయా ల్లో.. నిర్ణయాలను పిల్లలకే వదిలేయండి. బయటికి వెళ్లేటప్పుడు ఏ డ్రెస్ వేసుకోవాలో.. సాయంత్రం స్నాక్స్ కోసం ఏం సిద్ధం చేయాలో.. వారినే నిర్ణయించుకోమని చెప్పండి. వారి నిర్ణయాల ను గౌరవించండి. ఈ చిన్న అలవాటే.. పిల్లల్లో సొంతంగా ఆలోచించు కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో పెద్దపెద్ద నిర్ణయాలు సులువుగా తీసుకోగలిగే విశ్వాసాన్ని అందిస్తుంది. చదువుల్లోనైనా, ఆటల్లోనైనా ఫలితం ఎలా ఉన్నా.. పిల్లల ప్రయత్నాన్ని ప్రోత్సహించండి. వారు ఎంత శ్రమిస్తున్నారనేదే ముఖ్యమని గ్రహిం చండి. చదువుల్లో గ్రేడ్‌లు తెచ్చుకోవడం.. ఆటల్లో కప్పులు కొట్టేయడం మాత్రమే 'విజయం సాధించినట్టు' కాదన్న విషయం వారికి బాల్యం నుంచే నేర్పించండి. ఓడిపోయినప్పుడు కూడా వారి వెన్ను తట్టండి. ఇలాంటి ప్రోత్సాహం.. పిల్లల్లో సానుకూల మనస్తత్వాన్ని పెంచుతుంది. ఎలా గెలవాలో.. సమస్యలు ఎదురైతే ఎలా పోరాడాలో వారికి నేర్పు తుంది. ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండలేమనే విషయాన్ని కూడా పిల్లలకు బోధపరుస్తుంది. పిల్లలు స్కూల్‌నుంచి వచ్చినప్పుడో.. మీరు ఆఫీస్‌నుం చి ఇంటికి వెళ్లినప్పుడో.. మీ చిన్నారులను దగ్గరికి తీసుకొని కౌగిలిం చుకోండి. దీనివల్ల వారు భావోద్వేగానికి లోనవుతారు. వారిలో ఆక్సి టోసిన్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయి. వారి మానసిక స్థితిని మెరుగుపర్చడంలో ఇది సాయపడుతుంది. దాంతో పిల్లలు మానసిక ంగా మరింత బలంగా తయారవుతారు. రోజూ ఇలా చేయడం వల్ల పిల్లల్లో జీవితం పట్ల సానుకూల దృక్పథం పెరుగుతు ంది. ఏ సందర్భంలోనైనా కుటుంబం తనకు అండగా ఉంటుందనే భరోసా కలుగుతుంది. ఇంట్లో సురక్షితంగా ఉన్నామని భావించే పిల్లలు.. మరింత ఆత్మవిశ్వాసంతో పెరుగుతారు. ఒక చిన్న అభినం దన.. వారికి కొండంత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది.

# గుండెపోటుతో మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ కన్నుమూత

## శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

### నియోజకవర్గానికి పెద్దదిక్కును కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు





**తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా,మే27:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. ఈ నెల 23వ తేదీన మదన్ లాల్ కడుపు నొప్పి రావడంతో హైదరాబాద్ లోని ఏఐజి ఆస్పత్రిలో చేర్చారు. గత నాలుగు రోజులుగా ఆసుపత్రిలోనే ఆయన చికిత్స పొందుతున్నారు. సోమవారం ఆయనను పరీక్షించిన వైద్యులు ఒకటి రెండు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని స్పష్టం చేశారు. అయితే అకస్మాత్తుగా మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆసుపత్రిలోనే ఆయన మృతి చెందారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత వైరా నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యేగా మదన్ లాల్ పని చేశారు. 2014 ఎమ్మెల్యే గెలుపు పొందారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

నియోజకవర్గంలో తన అనుచరులకు అండగా ఉంటూ వారి సమస్యల ను తన సమస్యగా భావించి పరిష్కారానికి విశేష కృషి చేశారు. వైరా నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఇతర రాజకీయ అంశాల్లో కూడా తాను అనుకున్నది సాధించేంతవరకు పట్టువీడని విక్రమార్కుడు లా పనిచేశారు. మదన్ లాల్ కుటుంబ నేపథ్యం. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన బానోత్ గోపాల్ నాయక్, లక్ష్మి రంగమ్మ దంపతుల మూడో కుమారుడు మదన్ లాల్. మదన్ లాల్ కు భార్య మంజుల,కొడుకు మృగేందర్ లాల్, కూతురు మనిషా లక్ష్మి ఉన్నారు. మృగేందర్ లాల్ కోయంబత్తూర్ లో జీఎస్టీ కమిషనర్ గా పనిచేస్తు న్నారు. మృగేందర్ లాల్ భార్య శ్వేత కోయంబత్తూర్ లో జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

కూతురు మనీషా లక్ష్మి కి అశోక్ తో వివాహం అయింది. అశోక్ నాగపూర్ లో సింగరేణి లో ఉద్యోగం చేస్తున్నారు. ఇప్పటికీ వైరా నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. ఇటీవల కూడా ఆయన వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.

నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను పరామర్శించారు. ఆయన ఆకస్మికంగా మృతి చెందారు. ఖమ్మంలోని తన నివాసంలోని సుమారు ఐదు గంటలు పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు సందర్శ నార్థం మదన్ లాల్ మృతదేహాన్ని 5 గంటల సమయంలో తమ పుట్టిన ఊరు అయినా ఈర్లపూడి గ్రామానికి మృతదేహాన్ని తీసుకె ళ్లారు. అక్కడే బుధవారం అంత్యక్రియలు జరుపుతామని కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు తెలియజేశారు.

# అంజన్న భక్తులను పట్టించుకోని అధికారులు..?

## అంతా అంజన్న దయ అంటున్న భక్తులు..



భక్తులు సేద తీరే షెడ్లలో విఐపి ల కార్ పార్కింగ్

జగిత్యాల జిల్లా,మల్యాల/ కొండగట్టు (తెలంగాణ పత్రిక)మే 27: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం లో గల ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని భక్తులు ప్రతి రోజు అధిక సంఖ్యలో దర్శించుకుం టారు. మంగళవారం రోజున భక్తుల తాకిడి అధికం కావడం తో దర్శనానికి వచ్చిన భక్తులకు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులకు గురయ్యారు. కనీసం ఎండ తీవ్రత తట్టుకోలేక నీడకు సేద తీర్చుకునే అవకాశం కూడా లేకుండా పోయింది . భక్తులు సేద తీరడం కోసం ఏర్పాటు చేసిన నీడలో వాహనాలు పార్కింగ్ చేయడం పట్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. భక్తులు సేద తీరే చోట విఐపి ల వాహనాలు పార్కింగ్ చేయడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవ్యవహారం అంతా అధికారుల కనుసన్నుళ్ళు జరుగుతున్న పై అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని. ఇకపై పై అధికారులు అయినా చొరవ తీసుకుని అక్కడి నుండి వాహనాలు పార్కింగ్ చే యకుండా భక్తులకు షెడ్లను అందుబాటులోకి తీసుకురావాలని అలాగే గుండం లో ఉన్న నీరు చాలా మురికి నీరుగా మారిందని కోనేటిలో స్నానం చేసే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోనేటిలో నీటిని శుభ్రం చేయాలి అని జిల్లా కలెక్టర్ ఇది వరకే అదేశాలు జారి చేసిన అధికారులు చూసి చూడ నట్లుగా వ్యవహరిస్తు న్నారు అని భక్తులు వాపోతున్నారు. అదే విధంగా కనీసం శానిటేషన్ అయినా చేయాలని భక్తులు కోరుతున్నారు.



మురికి నీటుగా మారిన కోనేరులో భక్తుల స్నానాలు

# అద్దెకు హరితవనం





పచ్చని మొక్కలు నాలుగు ఉంటే%ా% ప్రతి లోగిలీ బృందావనమే! కానీ, మొక్కలు తెచ్చి పెంచే ఓపిక, వాటిని నిర్వహించే తీరిక ఎందరికి ఉంది? ఇలాంటి వారికోసమే మొక్కలు అద్దెకిచ్చే సేవలు మొదలయ్యాయి. ఈ కొత్తరకం విధానం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నగరాల్లో జనాలను ఆకర్షిస్తున్నది. ఇంటిని అందంగా, చల్లగా మార్చే ట్రెండ్‌కు యువత గ్రీన్ కార్పెట్ పరచి స్వాగతిస్తున్నది. నచ్చిన మొక్కలను ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే చాలు.. మీ ఇంటికి చేరిపోతాయి. సీజన్ తర్వాత వచ్చి తీసుకెళ్తారు. నగరాల్లో ఊపందుకుంటున్న అద్దె మొక్కల సేవలు లాంటి వెబ్‌సైట్లు, స్థానిక నర్సరీలు అందిస్తున్నాయి. మొక్కల ఎంపికను బట్టి నెలకు రూ.200 నుంచి రూ.1000 వరకు కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. వినియోగదారులు కావాలనుకున్నప్పుడు వాటిని తిరిగి ఇచ్చేయొచ్చు. దీంతో స్థల సమస్య ఉండదు, నిర్వహణ భారమూ పడదు. పైగా ఈ మండువేసవిలో మీ లోగిలి పచ్చదనంతోపాటు చల్లదనంతో మురిసిపోతుంది. మొకలు ఇంటిని స్టయిలిష్‌గా మార్చడమే కాదు, గాలిని శుద్ధి చేసి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇంటి అందాన్ని రెట్టింపు చేసే జాస్మిన్, వక్క జాతి చెట్టు, వెదురు లాంటి మొక్కలను ఎక్కువగా అద్దెకు తీసుకుం టున్నారట. ఈ నయా ట్రెండ్‌కు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాల్లో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో చ%+తీవవఊాఱజఱఅస్త్ర, చూశ్రీఖతూాశీజవతీం% ట్యాగ్‌లతో రీల్స్ వైరల్ అవుతున్నాయి. మొకలతో అలంకరించిన ఇళ్లను యువత సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఈ ట్రెండ్‌ను బూస్ట్ చేస్తున్నారు. పర్యావరణహిత జీవనం, తకువ బడ్జెట్‌లో ఫ్యాషనబుల్ డెకర్ కోసం ఈ సర్వీస్ టాప్ చాయిస్‌గా నిలిచింది. హైదరాబాద్‌లో కొండాపూర్, మాదాపూర్ నర్సరీలు, కొన్ని గ్రీన్ స్టార్టప్‌లు ఈ సేవలను జోరుగా అందిస్తున్నాయి. అద్దెకు తరలివచ్చే వసంత సంతసాన్ని మనమూ ఆస్వాదిద్దాం.



# ఉధృతంగా వెనక్కి..!

సమాజం అభివృద్ధి చెందే క్రమంలో ఎన్నో ఆచార వ్యవహారాలు కాలగర్భ ంలో కలిసిపోయాయి. ఆచరణలో నిలవని ఆ 'తంతు'లన్నీ ఎప్పటి నుండో కనిపించకుండా పోయాయి. కొన్ని సమాజాల్లో తూతూ మంత్రంగా సాగుతూ, ఎప్పుడో ఒకప్పుడు అవి కూడా కనుమరుగయ్యే దశలో ఉన్నాయి. అలాంటి ఈ కాలంలో పశ్చిమ బెంగాల్‌లోని ఓ గిరిజన తెగ 250 ఏళ్ల క్రితం ఆచరించిన ఓ అనాగరిక వ్యవహారాన్ని పాలకులు నెత్తికెత్తుకున్నారు. మేమంటే మేము గొప్పగా జరిపిస్తామం టూ పోటీలు పడి మరీ దాన్ని నడిపిస్తున్నారు. సమాజాన్ని అభివృద్ధి పరచడంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేని వారు సమాజాన్ని వెనక్కి నెట్టేసే పాఠ్యాంశాలతో దర్జాగా అక్కడ ఓ స్కూలు కూడా నడిపిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ కుర్మసాల్‌లో నిద్రాణంగా సాగే 'బ్రాహ్మణ్ బంధన్' అనే ఓ ఆచారం, ఇప్పుడు స్థానిక పండుగల్లో భాగంగా నిర్వహిస్తు న్నారు. పురులియా నుండి మన్బజార్‌కి మూడు గంటల బస్సు ప్రయాణం చేస్తే కుర్మసాల్ గ్రామం చేరుకుంటారు. అక్కడ 300 కుటుంబాలు నివసిస్తున్నాయి. వారిలో 35 ముస్లిం కుటుంబాలు ఉన్నాయి. అక్కడ నిర్వహించే ఈ ఆచారం ఏడాదికేడాది కొత్త రూపాలు సంతరించుకోవ డంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఎప్పటి నుండి అంటే: 2015 నుండి ఇది మొదలైంది. ఆచారం గురించి తెలుసుకునేముందు, ఈ గ్రామ వాస్తవ పరిస్థితిని పరిశీలిం చాలి. లెఫ్ట్‌ఫ్రంట్ కాలం నాటి ఏకైక ప్రాథమిక పాఠశాల ఇప్పుడు శిథిలావస్థకు చేరుకుంటోంది. ఉన్నతపాఠశాల, ఆరోగ్య కేంద్రం, బస్సు కనెక్టివిటీ లేక గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రవాణా కోసం గ్రామస్తులు రెండు కిలోమీటర్లు నడవాలి. వర్షపు నీరే వారికి జీవనాధా రం. ఈ కరువు ప్రాంతంలో తిండిగింజలు, కూర గాయ పంటలు ఎప్పుడూ ఎండిపోయే వుంటాయి. తరతరాలుగా ఈ గ్రామంలోని హిందూ, ముస్లింలు నీరు, పండుగలు, కష్టాలు కలిసి పంచుకున్నారు. కానీ ఇప్పుడు అక్కడ ఏదో భిన్నంగా కనిపిస్తోంది. ఇంతకు ముందు ఎప్పుడూ లేని ఏదో తెలియని ఉద్రిక్తత ఆ ప్రాంతంలో నిద్రాణ స్థితి నుండి మేల్కొంటోంది. గిరిజన జనాభాలో ఒకప్పుడు ఆచరించే ఈ నిద్రాణమైన ఆచారం దశాబ్దకాలంలో కొత్త పుంతలు తొక్కింది. కులతత్వ ధోరణిని పెంచేలా రాజకీయ జోక్యం పెరిగింది.

బెంగాలీ సంవత్సరం చివరి రోజు అయిన చైత్ర సంక్రాంతి నాడు కూర్మసోల్, పొరుగు గ్రామాల బ్రాహ్మణేతరులు సాష్టాంగ నమస్కారాలు చేస్తూ బ్రాహ్మణ పూజారికి మార్గంలా కాళ్లు, చేతులు వెనక్కి వంచి భూమిపై ఆనించి సిద్ధంగా ఉంటారు. వారిపై అంటే కింద ఉన్న మనుషుల గుండెలపై కాలు, నేలని తాకకుండా పూజారి నడుచుకుంటూ వెళతాడు. ఆ పాద స్పర్శ కోసం పసిపిల్లలను ఆ దారిలో పడుకోబెట్టడం కూడా చేస్తారు. ఈ మొత్తం తంతు సుమారు గంటపాటు జరుగుతుంది. ఇలా చేస్తే రాబోయే కొత్త సంవత్సరమంతా వారికి మంచే జరుగుతుందని గ్రామస్తులు నమ్ముతారు.

వారం క్రితం ఈ తంతు ఎలా జరిగిందంటే..: ఈ ఏడాది ఏప్రిల్ 14న జరిగిన ఈ ఆచారాన్ని చూసేందుకు, పాల్గొనేందుకు 18 గ్రామాల ప్రజలు హాజరయ్యారు. పూజారి నడిచేందుకు 200 మంది గిరిజనులు చెరువులో స్నానం చేసి కొత్త దుస్తులు ధరించి, తమ శరీరాలతో మార్గాన్ని సిద్ధం చేశారు. చెరువులో స్నానం చేసి వచ్చిన పూజారి, వారిపై నడుస్తున్నప్పుడు చుట్టూ ఉన్న జనం వెర్రిగా కేకలు వేశారు. చప్పట్లు కొట్టారు. అయితే ఈ ఆచారంలో పాల్గొన్న యువకుల్లో కొంతమంది దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

'ఎప్పుడో తాతముత్తాతల కాలం నాటి ఈ ఆచారం ఇప్పుడు కూడా పాటించడం ఏంటి? ఒకవేళ మేము దీన్ని వ్యతిరేకించి పాల్గొనకపోతే సమాజం నుండి మమ్మల్ని దూరం పెడతారు. కాబట్టి ఇష్టం లేకపోయినా ఇందులో పాల్గొనాల్సి వస్తోంది' అని పూజారి నడిచేందుకు సిద్ధమైన కొంతమంది యువకులు చెప్పారు.

రాజకీయ జోక్యం: ఈ మొత్తం తంతు ఇప్పుడు రెండు వర్గాలుగా చీలిపోయింది. ఒకదాన్ని 0తృణమూల్ కాంగ్రెస్, రెండోదాన్ని బిజెపి నిర్వహిస్తున్నాయి. 250 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ క్రతువులో మహిళల సంఖ్య అంతంతమాత్రంగానే కనిపిస్తున్నా పురుషుల్లో మాత్రం ఇదొక క్రేజ్‌లా మారిపోయింది. ప్రతి కుటుంబం నుండి ఒకరు తప్పనిసరిగా ఇందులో పాల్గొంటున్నారు. 2017 నుండి బిజెపి ఈ ఉత్సవంలోకి ప్రవేశించింది. అప్పటి నుండే ఇక్కడ ఘర్షణలు జరగడం మొదలైంది. ఉత్సవం కూడా రెండుగా చీలిపోయింది. అయితే దీన్ని నిస్సిగ్గుగా సమర్థించుకునే బిజెపి పెద్దలు ఏమన్నారంటే, 'మేము సనాతన విలువలను కాపాడుతున్నాం. సమాజ శ్రేయస్సు కోసం ఈ సంప్రదాయాన్ని చేస్తున్నాం. సనాతన విశ్వాసులకు ఈ మతపరమైన ఆచారాన్ని అనుసరించమని ప్రోత్సహిస్తున్నాం' అని బిజెపి తరపున జాతర నిర్వహించే ఓ విశ్వాసకుడు ఎంతో బలంగా తన ధోరణిని చెప్పాడు.

ఆర్ఎస్ఎస్ పాఠాలతో స్కూలు: అనాదిగా నిమ్నవర్గాలను అణిచివేసే ఈ బ్రాహ్మణ ఆధిపత్య ధోరణిని ఇంత పెద్దఎత్తున విస్తరించడం వెనుక ఆధ్యాత్మిక గురువు స్వామి జపానంద స్థాపించిన కూర్మసోల్ శారద విద్యాపీఠ్ పాఠశాల ప్రభావం కూడా ఉంది. ఈ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ రూపొందించిన పాఠ్యాంశాలు బోధిస్తారు. గ్రామంలో ఉన్న ఏకైక ప్రభుత్వ బడి మూతబడడంతో గ్రామస్తులు ఈ స్కూలుకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. స్కూలు నిర్వహణపై గ్రామంలోని ఓ యువకుడు మాట్లాడుతూ, 'శారదా పీఠాన్ని పిల్లల బ్రెయిన్ వాష్ చేసే కేంద్రంగా వినియోగిస్తున్నారు. దళితులను బ్రాహ్మణుల కాళ్లకింద ఉంచే వ్యవస్థగా చిత్రీకరిస్తున్నారు. ఇది ఒక్క కూర్మసోల్‌లోనే కాదు, చుట్టుపక్కల గ్రామాలకు కూడా వ్యాపించింది. శారదాపీఠాన్ని అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేస్తున్నారు. నెమ్మదిగా బిజెపి తన స్థావరాన్ని ఇక్కడ పదిల పర్చుకుంటోంది. ఆ మాయలో గ్రామంలోని యువత పడిపోతున్నారు. నేను మాత్రం దాన్ని నుండి జాగ్రత్త పడుతున్నాను' అని కాంతిప్రసాద్ అనే ఓ యువకుడు ఎంతో ఆవేశంగా చెప్పాడు. ఒకప్పుడు చాలా మామూలు గా :ఈ క్రతువును తరతరాలుగా చూస్తున్న గ్రామపెద్ద కూడా దీనిపై అసహనం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడు తూ 'ఈ సాంప్రదాయం చాలాపాతది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ఖరీఫ్ సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి

**- రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన బేషరతుగా కొనుగోలు చేయాలి**

**- ఎంసిపిఐ పేరుతో కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం కలిగించే పద్ధతులు మానుకోవాలి**

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**నర్సంపేట మే 27 (తెలంగాణ పత్రిక)**ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న ప్రభుత్వం కనీస వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా తక్షణమే వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి, యాసంగి సీజన్ రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన బేషరతుగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య)-ఎంసిపిఐ(యు) ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రెడ్డి హంసా రెడ్డి అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతు రాజ్యం అని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని రైతాంగం ఆరుగాలం కష్టించి యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని సరైన పద్ధతుల్లో కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై కొనుగోలు కేంద్రాలపై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్క వేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలతో రైతుల ధాన్యాలు తడిసి నష్టపోతున్నారని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటారని సర్కులర్ జారీ చేసి చేతులు దులుపుకుంది తప్ప ఎక్కడ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. మిల్లర్లు అధికారులు కొనుగోలు కేంద్రాల బాధ్యులు కుమ్మక్కై రైతులను నిండా ముంచుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రుతుపవనాలు వస్తున్నాయని తెలిసినా ప్రభుత్వ యంత్రాంగం నేటికీ క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు భూ సమస్యలు పరిష్కారం చేయకుండా సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకుండా ఏమీ పట్టనట్లు సిగ్గుచేటు అన్నారు. రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు, రుణాలు పరికరాలు అందుబాటులో ఉంచి నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కుంటి సాకులతో ఆపిన రైతుల రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతుల ఎకౌంట్లో డబ్బులు వేయాలని అలాగే పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా డబ్బులను తక్షణమే రైతులకు అందించే ఆదుకోవాలని కోరారు.కమ్యూనిస్టుల ఐక్యతకు ఓంకార్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న ఎంసిపిఐ(యు) ప్రయత్నాలను అందరూ హర్షిస్తుంటే ఎంసిపిఐ పేరుతో ప్రథమ మహాసభలంటూ ప్రజలను కమ్యూనిస్టు శ్రేణులను గందరగోళపరిచే విధంగా కొంతమంది ద్రోహులు ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. ఓంకార్ ఆశయాల పైన కమ్యూనిస్టుల ఐక్యత పైన నీతిగా నిజాయితీగా ముందుకు సాగాలనే కనీస చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎంసిపిఐ(యు) తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య నర్ర ప్రతాప్ గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మహమ్మద్ రాజా సాహెబ్ మాలి ప్రభాకర్ సంగం రాజన్న ఎగ్గని మల్లికార్జున్ పెరబోయిన ఐలోని తదితరులతోపాటు ఉమ్మడి జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు..



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక)**మే 27 సదాశివపేట లోని విశేష మహిమగల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమావాస్య సందర్భంగా ఆలయ పూజారి బసవరాజ్ స్వామి బగిలి శివకుమార్ అర్చన దంపతులచేత ఆ లింగరూపుడైనా మల్లికార్జున స్వామికి పంచామృతాలతోనే కాక భస్మం కుంకుమ పసుపు గంధం నాణేలు బంగారం మొదలగు వాటి చేత కూడా అభిషేకం చేయించారు. అమావాస్య రోజున పరమశివుడిని దర్శించుకోవడం వలన కుటుంబంలో శాంతి అందరికీ మంచి జరుగుతాయని పూజారి బసవరాజ్ స్వామి అన్నారు. మంగళ హారతులు తీర్థ ప్రసాదము అన్న ప్రసాదము భక్తులకు పూర్వ విద్యార్థుల మిత్రబృందం ం వారు అందించారు. ఈ భగవత్ కార్యంలో గంట శివయ్య పృథ్వీరాజ్ సంగమేశ్వర్ రవి వీరేశం శంకర్ నందు రాధాకృష్ణ శంకరప్ప ప్రమోద్ శ్రీనివాస్ రెడ్డి సంగీత సావిత్రి కనిగిరి అనురాధ తుమ్మలపల్లి అనురాధ మొదలగు వారు పాల్గొన్నారు

## దొంగతనం కేసులో ఇద్దరికి 10 నెలల జైలు శిక్ష

**-200 రూపాయల జరిమానా**

స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని గుంపుల గ్రామంలో శ్రీ రామభద్ర ఆలయంలోని హుండీ దొంగతనం కేసులో 10 నెలల జైలు శిక్ష 200 రూపాయల జరిమానా విధిస్తూ సుల్తానాబాద్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి డి గణేష్ తీర్పు ఇచ్చారు. అనంతరం పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.గుంపుల రామభద్ర ఆలయ చైర్మన్ వేల్పుల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో 16.07.2024 న ఫిర్యాదు చేయగా అప్పటి పోత్కపల్లి ఎస్.ఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి,దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి శ్యాం ప్రసాద్ రావు సీ.డీ.ఓ జె. రాజు పీసి2332 అండ్ లైజనింగ్ ఆఫీసర్ కోటేశ్వరరావు సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితులు బొబ్బిలి సదానందం తండ్రి పేరు నర్సయ్య (45) గుంపుల గ్రామం పొన్నాల శివశంకర్ తండ్రి పేరు వీరభద్రం (45) పాల్వంచ జిల్లా భద్రాద్రి కొత్తగూడెంలకు 10 నెలల జైలు శిక్ష 200 రూపాయల జరిమానా విధిస్తూ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫోర్ట్ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, లను పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐ.పి.ఎస్ అభినందించారు.

# అసభ్యంగా ప్రవర్తించిన... ఆర్ఎంపిపై చర్యలు లేనట్టేనా..!?

**- ఆర్ఎంపిలు ఏది చేసిన జిల్లా అధికారులు పట్టించుకోరా..?**

**గజ్వేల్ ప్రతినిధి, మే 27, (తెలంగాణ పత్రిక):**తన వద్దకు వైద్యం కోసం వచ్చిన ఒక మహిళ పట్ల ఒక ఆర్ఎంపి అసభ్యంగా ప్రవర్తించడానే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నాలుగు రోజుల క్రితం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఒక ప్రయివేట్ ఆర్ఎంపి హాస్పిటల్ కి ఒక మహిళ వైద్యం కోసం వెళ్ళింది. వైద్యం కోసం వెళ్లిన ఆ మహిళతో ఆ డాక్టర్ అసభ్యంగా మాట్లాడి, ఇంజక్షన్ ఇస్తానని అసభ్యంగా ప్రవర్తించడంతో ఆ మహిళ అరుపులు, కేకలు వేయడంతో ఒక్కసారి ఆమె కుటుంబ సభ్యులు ఉలిక్కిపడ్డారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు ఆ డాక్టర్ తో వాగ్వాదానికి దిగడంతో అక్కడికి పోలీసులు కూడా చేరుకున్నారని విశ్వసనియ సమాచారం. ఒక్కసారిగా అక్కడకు జనాలు కూడా గుమిగూడ సాగారనే తీవ్రమైన చర్చ జరుగుతుంది. గొడవ పెద్దగా అవుతుండడంతో అక్కడకు చేరుకున్న మాజీ సర్పంచ్ ఒకరు గొడవను శాంతింపచేశారనే వినికిడి ఉంది. ఇలా వైద్య చికిత్స కోసం వచ్చిన ఆ పెషేంట్ తోని స్వయంగా ఒక డాక్టర్ ఇలా ప్రవర్తించడం పట్ల ప్రజలందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఆర్ఎంపి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి, కేవలం రోగికి గోళీలు మాత్రమే అందించాలనీ ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కానీ ఆర్ఎంపి లు మాత్రం ఇంజక్షన్ ల పేరుతో ఇలా చేయడం ఏంటనే ప్రశ్న రేకేత్తుతుంది. ఒక్క ఆర్ఎంపి ఇలా చేయడం ద్వారా మిగితా ఆర్ఎంపీలకే చెడ్డ పేరు వచ్చే పరిస్థితి. ఇలా పుట్టగొడుగుల్లా ఆర్ఎంపీ హాస్పిటళ్ళు రోజుక్కటి పుట్టుకొస్తున్న వైద్య అధికారులు మాత్రం నిద్ర వ్యవస్థలో ఉన్నట్టున్నారు. ఏ మహిళ కూడా తన ఆత్మగౌరవం విషయం లో ఇబ్బంది కలిగితే రాజీ పడదు. ఆ రోజు రాత్రి ఆ ఆసుపత్రి వద్ద గొడవ జరగడానికి ఆ డాక్టర్ అసభ్య ప్రవర్తనే కారణమే కావచ్చు. "నిప్పు లేనిదే పొగ రాదు "అన్నట్టు అకారణంగా ఒక మహిళ గొడవ చేయడం అనేది ఉండదు. కొన్ని సందర్భాలు తప్ప. ఒక మహిళ తనతో డాక్టర్ ఆ రకంగా ప్రవర్తిస్తున్నాడని ధైర్యంగా బయటకు వచ్చి తన కుటుంబ సభ్యులకు చెప్పింది. ఇలా బయటకు రాకుండా ఆ డాక్టర్ తో అసభ్య ప్రవర్తనకు గురై బయటకు చెప్పుకోని మహిళలు మరేందరున్నారో!?. అంతుచిక్కని ప్రశ్న. ఆ మహిళతో ఉన్న ఇంకో మహిళ ఇంజక్షన్ ఇచ్చే సమయంలో తాను కూడా తోడుగా పెషేంట్ తో ఉంటాను అని చెప్పిన ఆ మహిళను ఆ డాక్టర్ వద్దని



వారించడం వెనుకాల ఉన్న ఆంతర్యమేమిటి!?.. అక్కడ ఆ సమయంలో ఏం జరిగిందో తెలియాలంటే అక్కడ ప్రత్యక్షంగా ఉన్న జనాలు, ఆ హాస్పిటల్ వద్ద గొడవ సమాచారం అందుకొని అక్కడికి చేరుకున్న పోలీసులే చెప్పాలి. ఇంతకు ఆ డాక్టర్ ఎవరు!? ఆ ఆసుపత్రి పేరేమిటో!? తెలియాలంటే మరికొంత సమయం వేచి చూడాల్సిందే. ప్రభుత్వం, పోలీసు శాఖ నిరంతరం మహిళలకు, ఆడపిల్లలకు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి అవగాహనా కల్పిస్తున్న ఇలాంటి సంఘటనలు పురావృతం అవుతూనే ఉన్నాయి. షీ టీమ్స్ ఏర్పాటు చేసి పోలీసులు మహిళల కు ప్రత్యేకమైన భద్రత, ప్రత్యేక మహిళా పోలీసు స్టేషన్ లు ఏర్పాటు చేసిన అసభ్య ప్రవర్తన ఎదుర్కొన్న మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు చెప్పని సంఘటనలు ఎన్నో సమాజంలో ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు, పోలీసులు మహిళలకు మరింత అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలనే వాదన బలంగా వినిపించడం గమనార్హం. చూడాలి ఈ కథనం ద్వారా పలు శాఖల అధికారులు దీని పూర్తి సమాచారం కోసం ఎలాంటి విచారణ చర్యలు చేపడతారో.

## తెలంగాణ ఉద్యమకారుడు నరేష్ కు ఆర్థిక సహాయం



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 27): ఖమ్మం** : వైఎస్ఆర్ నగర్ కు చెందిన మంచికంటి నరేష్ (55) కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి దెబ్బలు తగిలి చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు వైఎస్ ఆర్ నగర్ లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం చేసి మీకు మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన తోటి ఉద్యమకారుడు, బిసి సంఘ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ వారి వెంట నాయి బ్రాహ్మణ నగర కమిటీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క



**నిర్మల్ జిల్లా: ప్రతినిధి ( సాయన్న )మే 27 తెలంగాణ పత్రిక**ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం ముధోల్ మండలం బ్రాహ్మణగావ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రి సీతక్కకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, భవనంలోని గదులను పరిశీలించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. అనంతరం దౌనెల్లి నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు, తానూర్ బిటి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులకుగాను శిలాఫలకాలు ఆవిష్కరించారు .అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, దాదాపు రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.1.90 కోట్లతో కుంటాల%-%దౌనెల్లి బీటీ రోడ్, రూ.5.90 కోట్లతో తానూర్%-%హుండా బీటీ రోడ్ రినివల్, రూ.10 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించబడ్డాయని, అర్హులైన నిరుపేదలందరికీ విడతలవారీగా ఇండ్లు అందజేస్తామన్నారు.అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల మహిళా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శాసనసభ్యులు రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో అమావాస్య సందర్భంగా కాళికామాతకు ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి, మే 27, (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నె వారి జలాల్ పూర్ గ్రామంలో మంగళవారం కాళికామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు, అమావాస్య సందర్భంగా అమ్మవారికి తైలాభిషేకం, ఆలయ ప్రాంగణంలో చండి హోమం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు

# బాణోత్ మదన్ లాల్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

**- మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు- మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా, మే27):** వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి

**తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని,ప్రజా సమస్యలపై నిరంతరం ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్.రషీద్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మోడీఫైడ్ సైలెన్సర్ లు బిగించి వాహనాలు నడిపితే..... ఇక అంతే సంగతులు

**- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1989 తో కేసుల నమోదు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

ఆదిలాబాద్ పట్టణంలో యువత తమ వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నెల రోజులుగా పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు పట్టణంలో దాదాపు 160 మోడీ సైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి కంపెనీ నుండి కేటాయించబడిన సైలెన్సర్లను మాత్రమే బిగించి వాహనదారులకు విడిచిపెట్టడం జరిగింది. ఇలా సేకరించిన 160 మోడిఫైడ్ సైలెన్సర్లను స్థానిక కలెక్టర్ చౌరస్తా నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సమక్షంలో రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగింది. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూడదని సూచించారు. ఇకనుండి మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన, పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. స్థానిక మెకానిక్ లకు తెలియజేస్తూ ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించమని విజ్ఞప్తి చేస్తే బిగించకుండా ఉండాలని తెలియజేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మాడిఫైడ్ సైలెన్సర్లపై కఠినంగా వ్యవహరిస్తూ అధిక శబ్దాలను చేసే పటాకా శబ్దాలు వచ్చే సైలెన్సర్లను తొలగించి వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ పట్టణంలో స్థానిక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం



జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ప్రణయ్ కుమార్, ఎస్ఐలు మహేందర్, దేవేందర్, ట్రాఫిక్ సిబ్బంది రాజేష్,రామకృష్ణ, రమేష్, ఫిరోజ్, విజయ్, సతీష్, రామకృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వలన కౌలు రైతు మృతి



**ఇల్లంతకుంట మే 27 తెలంగాణ పత్రిక** ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో ప్రమాద వశాత్తు ట్రాక్టర్ కింద పడి నర్సక్క పేట గ్రామానికి చెందిన చికోటి నర్సయ్య(60) కౌలు రైతు మృతి. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సక్క పేట గ్రామానికి చెందిన నర్సయ్య వంతడుపుల గ్రామంలో భూమి కౌలుకు తీసుకొని జీవిస్తున్నాడు. అట్టి భూమిలో మొక్కజొన్న కంకులను మంగళవారం ట్రాక్టర్ లోడు చేసుకొని వస్తుండగా ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన డ్రైవర్ పక్కన కూర్చున్న నర్సయ్య కింద పడిపోగా ట్రాక్టర్ యొక్క పెద్ద టైర్ నర్సయ్య పొత్తి కడుపు పై వెళ్ళగా నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడని బంధువులు పోలీసులు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ సురేందర్ కుమార్ బీహార్ కు చెందినవాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# బండి సంజయ్ ను విమర్శించడం సరికాదు

**- కాంగ్రెస్ నాయకుల వినతి పత్రం ఇవ్వాల్సింది బండి సంజయ్ కి కాదు మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇవ్వండి**



**హుజురాబాద్ మే 27 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలో మంగళవారం రోజు జరిగిన ప్రెస్ మీట్ లో గట్టు సాయిరాం మాట్లాడుతూ నిన్న కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగతిన నిర్మాణం ప్రారంభించాలని వినూత్నంగా వినతి పత్రం అందజేశామని చెప్పుకునే కొందరు నాయకులకు మేము చెప్పేదొకటే బండి సంజయ్ అన్న జమ్మికుంట రైల్వే స్టేషన్ కి ఎనలేని నిధులు కేటాయించి చాలా బాగా అభివృద్ధి చేశారు అలాగే జమ్మికుంటలో గత సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గానీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గానీ ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఇవ్వలేనటువంటి నిధులు ఆగనటువంటి రైళ్లు బండి సంజయ్ అన్న వచ్చినాక ఎన్నో రైళ్లు జమ్మికుంటలో ఆల్టింగ్ ఉంటుంది మరియు జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతుంది కానీ వీటి గురించి తెలుసుకోలేని కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు వారికి ఏం చేయాలో అర్థం కాక ఏదో ఒక రకంగా బిజెపి ప్రభుత్వం పైన మరియు బండి సంజయ్ అన్న పైన వ్యతిరేకత రావాలని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అంతే కాకుండా ఈ యొక్క తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి బండి సంజయ్ అన్న ఏ విధంగా అభివృద్ధి చేశారో తెలుసు అని ఆయన అన్నారు కనీసం ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా అభివృద్ధి ఏడ కనపడట్లేదు ఇప్పటికీ కొన్ని శాఖలలో మంత్రులను నియమించకపోవడం ఆ యొక్క శాఖలకు అవమానకరం అలాగే ఎలక్షన్లు రాకముందుకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ నాతో ప్రభుత్వం నడపడం అయితలేదని చెప్పడం చాలా హాస్యాస్పదం మీరు వినతి పత్రం ఇవ్వాల్సింది బండి సంజయ్ అన్నకు కాదు మీ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇవ్వాల్సిందని ఆయన హేద్దేవా చేశారు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అన్న మా ప్రభుత్వం ఉన్నప్పటికీ మా ప్రభుత్వ లో ఉన్న అధికారులతోనే మాట్లాడి ఎన్నో అభివృద్ధి పనులు చేపిస్తున్నారు కానీ మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మంత్రులు మరియు ఎమ్మెల్యేల కు వాళ్లకు వాళ్లకే అధికారం కోసం పోరాడుకుంటున్నారు తప్ప రాష్ట్ర ప్రజానీకానికి ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో గాలికి వదిలేసి పదుల కోసం కొట్టుకుంటున్నారు అని ఆయన అన్నారు కానీ ఇంకొకసారి బండి సంజయ్ అన్నని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి ,దేవులపల్లి నవీన్ ,వంశీ,రమేష్ ,గణేష్ ,యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను గిరిజనులను అడవికి దూరం చేసేందుకే బసవరాజు ఎన్కౌంటర్

**- బ్రిటిష్ ప్రభుత్వం కంటే హీనంగా వ్యవహరించిన మోడీ ప్రభుత్వ చర్యలు ఖండించండి- మావోయిస్టు శవాలనుచూసి భయపెడుతున్న మోడీ ప్రభుత్వం**



**గోదావరిఖని:మే 27(తెలంగాణ పత్రిక ప్రతినిధి).** గోదావరిఖనిలో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సి పి ఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీలను గిరిజనులను అటవీకి దూరం చేసి అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే నరహంతక మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కేశవరావు అలియాస్ బసవరాజ్ దాదా ను ఇతర కామ్రేడ్స్ ను బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసింది. కుటుంబ సభ్యులకు కనీసం శవాలను కూడా ఇవ్వకుండా దహనం చేయడం అత్యంత పాషవికమైన చర్య. బ్రిటిష్ ప్రభుత్వం కూడా భగత్ సింగ్ ను ఉరితీత సమయంలో వ్యవహరించిన విధంగా మోడీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాల రాసింది. మరణించిన మావోయిస్టు శవాలను చూసి మోడీ ప్రభుత్వం భయపడుతోంది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బసవరాజు దాదా శవాన్ని ఇవ్వకుండా ఛత్తీస్గఢ్ ప్రభుత్వం మోడీ ప్రభుత్వం కలిసి ప్రజల గుండెలను గాయపరిచింది. ఈ విధానాలను భారత ప్రజలంతా ఐక్యంగా ఖండించాలని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆదివాసీ గిరిజనులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి,టియూసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ జిందం రాంప్రసాద్, జిల్లా నాయకులు జాడి దేవరాజ్ , గొల్లపల్లి చంద్రయ్య ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మీ కలువల రాయమల్లు, బాబన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించాలి

**- శిథిలావస్థలో 80ఏండ్ల క్రితం నిర్మించిన ఆలయం..- ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన రజకులు..**



**చిగురుమామిడి,మే27 (తెలంగాణ పత్రిక)**:మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని రజక కులస్తులు కోరుతున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ శివారులోని కట్టపై గల మడేలేశ్వర స్వామి ఆలయం వద్ద వరుకొలు రవీందర్ ఆధ్వర్యంలో రజకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజక కులస్తులు మాట్లాడుతూ తాక్కల్లా కుంట కట్టపై గత 80ఏళ్ల క్రితం తమ పూర్వీకులు నిర్మించిన మడేలేశ్వర స్వామి ఆలయం పూర్తి శిథిలావస్థకు చేరిందని,దీంతో తాము పునర్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు రజకులు తెలిపారు.గ్రామంలోని అన్ని కులాల వారు,అన్ని పార్టీల నాయకులు సహకరించినట్లయితే మడేలేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని వారు ఆకాంక్షించారు.వీలైనంత త్వరలో ప్రభుత్వం సహకారంతో,గ్రామస్తుల అందరి సహకారంతో మడేలేశ్వర స్వామి ఆలయాన్ని పునర్ నిర్మిస్తామని రజక కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక కులస్తులు వరుకొలు సారయ్య,వరుకొలు కనకయ్య, వరుకొలు వెంకటయ్య, వరుకొలు సమ్మయ్య, వరుకొలు కనకయ్య,వరుకొలు పర్శయ్య, వరుకొలు రవి,వరుకొలు రవీందర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నరసింహ**




**తెలంగాణ పత్రిక**చారకొండ విలేకరుల సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నరసింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చారకొండ, వంగూరు ఉమ్మడి మండలాల సిపిఐ మూడవ మహాసభను సిపిఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ సూచికగా సిపిఐ ఎర్రజెండాను ఆ పార్టీ నాయకులు ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని అన్నారు. నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజలను విరుస్తుందని అన్నారు. భారతదేశ పౌరులైన మావోయిస్టులను మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కాగారు పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కాగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకై సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నూనె వెంకటేష్, గోపాల్, మల్లేష్, తిరుపతమ్మ, పరుశురాం, మొగిళ్ళ శ్రీను, మద్ది నారాయణరెడ్డి, నరసింహ, జంగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టుల

**- సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి**






**నర్సంపేట మే 27 (తెలంగాణ పత్రిక)**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట ,మంగళవారం రోజు హైదరాబాదు ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమంలో సర్పంచ్లు పెండింగ్ బిల్లుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసే కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కలవడానికి వెళుతున్న క్రమంలో తెల్లవార ముందుకే ఇంటికి వచ్చి ప్రజలకు సేవ చేసిన సర్పంచ్ అనేది కూడా చూడకుండా దొంగలాగా అక్రమ అరెస్టులు చేయడం మంచి పద్ధతి కాదు నెక్కొండ మండల సంఘం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మాదాసు రవి మాట్లాడుతూ ప్రజా పాలనలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులను అరెస్టులు నిర్బంధాలు ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరేంది కాదు అన్నారు 17 నెలల నుంచి ప్రభుత్వాన్ని అనేకసార్లు వినతి పత్రాల ద్వారా బిల్లులు చెల్లించమని ప్రాధేయపడ్డాం అయినా కనికరం చూపించకుండా కక్షగట్టి బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం గ్రామపంచాయతీలకు సర్పంచ్ల పెండింగ్ బిల్లులు 153 కోట్లు విడుదల అనేది అవాస్తవం ఇప్పటికైనా ప్రభుత్వం బిల్లులు చెల్లించి స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎన్నికలు పోవాని మాట్లాడడం జరిగినది

# మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు



**నంగునూరు, మే 27 (తెలంగాణ పత్రిక)**:పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడానికి హైదరాబాద్ వెళ్లకుండా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీసు స్టేషన్ కు తరలించారు. మంగళవారం ఉదయమే మండలంలోని మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకొన్నారు. వారిని రాజగోపాలపేట పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి కోరుతూ వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న తమను అదుపులోనే తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులను మంజూరు చేయాలని అడిగేందుకు వెళ్లాలని నిర్ణయించుకుంటేనే ప్రభుత్వం అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్ట్ అయిన సర్పంచులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో శ్రీమంతుల వెంకటేశం, భూక్య బిక్షపతి నాయక్, గట్టు శ్రీనివాస్, అనగోని పరశు రాములు గౌడ్, మయోజు చక్రపాణి, అయిలయ్య, సతీశ్, పంగ కుమార్ తదితరులున్నారు.

# కరెంట్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి....



**కోనరావుపేట మే 27 (తెలంగాణ పత్రిక):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి రైతు కూస రాంరెడ్డి యొక్క రెండు పాడి గేదెలు పొలాలలో గడ్డిమేస్తుండగా అక్కడే ఎప్పుడో కరెంట్ స్తంభంపై నుండి తెగిపడ్డ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. పాలిచ్చే రెండు గేదెలు కళ్ళ ముందే మృతి చెందడంతో రైతు బోరున విలపించాడు. మృతిచెందిన గేదెల విలువ లక్ష రూపాయలు వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరాడు.

# దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ వర్ధంతి

**- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో నివాళులు**



**గజ్వేల్ టౌన్,మే27,(తెలంగాణ పత్రిక)**:భారత తొలి ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి పిలుపు మేరకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం ఆయన నివాసంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్ధార్ ఖాన్, ఏఎంసి డైరెక్టర్లు, గజ్వేల్ టౌన్ ప్రెసిడెంట్ మోహనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గుంటుకు మహేష్, వూడెం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, కొండలు రెడ్డి, జాకీర్, చెప్యాల శేఖర్, భద్రయ్య, కన్నా యాదవ్, లక్ష్మణ్, అరుణ్, శ్రావణ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కీర్తిని ప్రపంచానికి చాటిన

# విశ్వనాథ్ కార్తికేయ పడకంటి

### 16 సంవత్సరాలకే ఎవరెస్టు 7 శిఖరాలను అధిరోహించిన చరిత్ర



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 27 తెలంగాణ పత్రిక: బోయినపల్లి సెయింట్ పీటర్స్ స్కూల్ కు చెందిన విశ్వనాథ్ కార్తికేయ పడకంటి ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడు. ఏప్రిల్ 7న హైద్రాబాద్ నుంచి బయల్దేరిన విశ్వనాథ్ కార్తికేయ పడకంటి 8న నేపాల్ కాట్మండుకుచేరుకునాడు అక్కడ వివిధ రాష్ట్రాలకు చెందినమరో ఆరుగురుతో కలిసి ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. అనంతరం ఈ నెల 14 న ఎవరెస్టు అధిరోహణకు బయల్దేరి మంగళవారం ఉదయం 7:30 గంటలకు విశ్వనాథ్ కార్తికేయ పడకంటి తోపాటు మరో ముగ్గురుఎవరెస్టు శిఖరంపైకి చేరుకున్నారు. దీంతో16సంవత్సరాలు నిండిన అతి చిన్న వయసులోఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించిన కార్తికేయశుక్రవారం తిరిగి కింద ఉండే బేస్ క్యాంపునకు తిరిగి చేరుకోనునాడు. అయితే గత సంవత్సరమే అధిరోహించాలని పట్టుదలతో వున్నా అతనికి 16 సంవత్సరాలు నిండాలి అనే ఆంక్షలు ఉండటంతో అపుడు వీలు కాలేదు,విశ్వనాథ్ కార్తికేయ పడకంటి తండ్రి పడకండి రాజేంద్రప్రసాద్ ఓ సాధారణ బట్టల వ్యాపారస్తుడు, కార్తికేయ తల్లి పడకండి లక్ష్మి తండ్రి తోపాటు వ్యాపారంలో ఆసరాగా ఉంటుంది. అయితే 2021 లో ఎవరెస్టును అధిరోహించాలని సంకల్పంతో గత ఐదు సంవత్సరాలుగా విశ్వనాథ్,భరత్,భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞుడైన మంటెనియర్ లెఫ్టెన్ రోమిల్ బార్త్వాల్ శిక్షణలో ఉన్నందునే పట్టుదల తో ఆసియా మౌంట్ ఎవరెస్ట్ ,సౌత్ అమెరికా ఏకంకాగా,నార్త్ అమెరికా దెంగాలి,ఆఫ్రికా కిలిమంజారో,యూరప్ మౌంట్ లాబర్స్ అంటార్కిటికా మౌంట్ విన్సన్,ఆస్ట్రేలియా మౌంట్ కొస్కిస్కో ఆరు ఎంత్తైనా శిఖరాల లను అధిరోహించాడు, అయితే ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ని అధిరోహించడానికి ఈ సంవత్సరం మార్చ్ నెలలో 16 సంవత్సరాలు నిండిపోవడంతో అవకాశం వచ్చింది. ఈ క్రమం లో 16 సంవత్సరాలు నిండిన అతిచిన్న వయసుకే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ని అధిరోహించి అత్యంత పిన్న వయస్కుడైన పర్వతారోహకునిగ రికార్డు సృష్టించి ప్రపంచంలోని ఏడు అత్యంత ఏత్తైన పర్వతాలను అధిరోహించి ఔరా అనిపించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం బోయినపల్లి సెయింట్ పీటర్స్ హై స్కూల్ డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో కార్తికేయ తల్లిదండ్రులను అభినందిం చారు. కార్తికే యకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు అల్ఫోన్స్ రెడ్డి తెలియజేశారు.. శిక్షకులు అందించిన మార్గ దర్శకత అతని నైపుణ్యాలను తీర్చిదిద్దటం లో కీలక పాత్ర పోషించిందని డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రిన్సిపాల్ సువర్ణ , ఉపాధ్యాయులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ మంత్రి

# కుమారుడు జన్మదిన వేడుకలు



జగిత్యాల పట్టణం తెలంగాణ పత్రిక మే 27:
జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నివాసమైన ఇందిరా భవన్ లో జీవన్ రెడ్డి పెద్ద కుమారుడైన రాంచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన జీవన్ రెడ్డి.
ఈ జన్మదిన వేడుకల్లో కుటుంబ సభ్యులు నాయకులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు వరి పంటను కొనుగోలు చేయాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి,మే 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):చివరి గింజ వరకు వరి పంటను కొనుగోళ్లు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం బీబీపేట్ మండలంలోని తుజ్జాపూర్ గ్రామంలోని వారిందను కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వరి కోతలు పూర్తవడంతో కొనుగోళ్లు ఈసారి 15 రోజులకు ముందుగానే పూర్తి అయ్యాయని కేంద్రం ఇంచార్జ్ తెలిపారు. బీబీపేట్ మండలంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో యాడారం కొనుగోలు మరో వారం రోజులు తెరిచి ఉంటుందని, మిగతా కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. రైతుల పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యత గల విత్తనాలు, ఎరువులు అమ్మాలని కలెక్టర్ తెలిపారు. బీబీ పేట్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ ట్రేడ్స్ ఫెర్టిలిసర్స్, పెస్టిసైడ్స్, విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు, ఎరువులను మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు. దుకాణంలో రికార్డులు, ఈ పాస్ మిషన్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా నిర్మించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బీబీపేట్ గ్రామంలోని దుబ్బల స్వరూప ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి, మంజూరు పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తిగా త్వరగా చేయాలని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. పలువురు సిబ్బంది హాజరుబ్రెజిస్టర్లో సంతకాలు చేయలేదని, విధుల్లో లేని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపర్ వైజర్ అనధికార సెలవులో ఉండడం వలన అతనిని సస్పెండ్ చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విధుల్లో లేరని వారికి నోటీస్ లు జారీచేయాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని వాక్సిన్ రూమ్, ఐపి రూమ్, ఐపివార్డ్ లను, ఆసుపత్రి వెనుక గలఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఖాళీ స్థలంలోని చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.
ఈకార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారిరామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్ర శేఖర్, మెడికల్ ఆఫీసర్ భాను ప్రియ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ పూర్ణ చందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే27: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26నుండి సుమారు 50 పనిదినాల పాటు 269 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణను ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో ప్రభుత్వ అవసరాల సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన వారికి సర్వే పనులు లభిస్తాయని తెలిపారు. గత రికార్డులను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సర్వే విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణ పొందుతున్న సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్ కు నిమ్స్ కు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డిమే 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.: రీజనల్ రింగ్ రోడ్డు నిమ్స్ పూర్తిఅయితే జిల్లాలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ నిమ్స్ ప్రత్యేక అధికారులతో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్స్, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నిమ్స్ కు 1250 0 ఎకరాలకి 7500 ఎకరాలు భూసేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రావణాసులో తరం అవుతుంది విద్య వాణిజ్య వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేమ్స్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జయరాబాద్ నియోజకవర్గం మారిపోతాయి అన్నారు. నిమ్స్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలోఉద్యోగ ఉపాధిఅవకాశాలు మెరుగుపడతాయి ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం నిమ్స్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారంఅందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాల్లో ప్రజలు అవగాహన కల్పించే భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.
ఇంకా ఎంత సేకరణ చేయవలసి ఉంది అన్నా వివరాలను కలెక్టర్ ఆయామండల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి మీన్స్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, న్యూస్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీవోలు తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకోవాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక)ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ పర్యవేక్షకులు జగన్ మోహన ప్రసాద్ ఆధ్వర్యంలో 30 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగికి ఉండవలసిన లక్షణాలపై రెవెన్యూ విశ్రాంత ఉద్యోగి సురేష్ తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ ఉద్యోగి విధి విధానాలను తెలియజేసారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు విధులు నిర్వర్తించాల్సి ఉన్నా 24 గంటలపాటు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లేనని, పనుల విషయంలో నావల్ల కాదు, లేదు, నేను చేయలేను వంటివి మరచిపోవాలన్నారు. నిత్య విద్యార్థిగా ప్రతిదీ తెలుసుకుంటునే, తోటి వారికి కూడా తెలియజేస్తూ పరిణితి సాధించాలని,ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు.
రెవెన్యూ అధికారిగా ముద్ర పడాలంటే రెవెన్యూలోని సెక్షన్స్ అన్ని తెలుసుకొని ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పి.ఆర్.రిజిస్టర్ నిర్వహించాలని తద్వారా ప్రతి ఫైల్ పై పట్టు సాధించగలుగుతారన్నారు. ప్రభుత్వ ఉద్యోగి హుందాగా ఉంటూ వ్యతిరేక భావనలు విడనాడుతూ, పాజిటివ్ దృక్పథం పెంపొందించు కోవాలన్నారు. రెవెన్యూ యాక్ట్లపై పూర్తి అవగాహన పొందాలని, తెలియని విషయాలు అడిగి తెలుసుకోవాలని, పొరపాట్లు చేయరాదన్నారు.

# 184 కోట్ల రూపాయల మంజూరుపై బీసీ మహాసభ హర్షం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ మహాసభ నాయకులు



షాద్ నగర్,మే27(తెలంగాణ పత్రిక): చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జ్ నిర్మాణానికి 184 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను తెలంగాణ బీసీ మహాసభ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం షాద్ నగర్ క్యాంపుకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పూలమాలలతో ఘన సన్మానం జరిగింది. తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్, జిల్లా యువత విభాగం అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ మహాసభ నాయకులు మాట్లాడుతూ "చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జ్ కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు వేచివున్న పరిస్థితి ఇది. ఇప్పుడు ఈ ప్రాజెక్టుకు 184 కోట్ల రూపాయలు మంజూరు చేయబడటం ద్వారా షాద్ నగర్ పట్టణం మరియు చటాన్‌పల్లి పరిసర గ్రామాలకు పెద్దగాను సౌకర్యాలు లభించనున్నాయి. ఇది ప్రాంత అభివృద్ధికి మహత్తరమైన అడుగు" అని అన్నారు. కార్యక్రమంలో స్కూల్స్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరాటే చెన్నయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొడిచెర్ల యాదయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కూతలి వేణుగోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# 18 కోట్ల బ్యాంక్ రుణాల చెక్కును మండల సమైక్య సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మే27 (తెలంగాణ పత్రిక): నర్సంపేట, ఖానాపూర్ మండలాల మహిళా సమాఖ్య మహాజన సమావేశాలు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రూ. 18కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను నర్సంపేట మండలం సమాఖ్య సభ్యులకు అందించిన ఎమ్మెల్యే ఖానాపూర్ మండల సమాఖ్య సభ్యులకు రూ. 10 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ....
నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించగా



ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మహిళలకు రూ. 18 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు. అనంతరం ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు



## నూతన ఏసి సర్వీస్ సెంటర్‌ని ప్రారంభించిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 27): ఖమ్మం నగరంలోని ఎస్పీ ఆఫీసు రోడ్ నందు మిస్టర్ కూల్ ఏసీసర్వీస్ సెంటర్ ని ప్రారం భించిన ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య గన్నోజు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యనమల విజయ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి మే27 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన ప్రముఖ ఆంధ్రజ్యోతి విలేకరి యనమాల విజయ్ నువారి నివాసానికి వెళ్లి పరామర్శించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ జర్నలిస్టు విజయ్ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని పలుసూచనలు చేసి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో అడుగుపెట్టి ప్రజలకు ప్రభుత్వానికి వారధిల పనిచేయాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఎనిమిది లారీలకు 55 క్వింటాళ్ల తరుగు

### తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు రైతుల ఫిర్యాదు - ఫోన్ చేసి ఎంపీకి ఫిర్యాదు - వెంటనే స్పందించిన ఎంపీ

నంగునూరు, మే 27 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట మార్కెట్ యార్డులో నంగునూరు వ్యవసాయ ప్రాథమిక సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి నెలరోజులు దాటుతున్నప్పటికీ డబ్బులు జమ కాకపోవడంతో పాటు ఎనిమిది లారీల ధాన్యంలో 55 క్వింటాళ్ల ధాన్యాన్ని తరుగు చూపిస్తున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు మంగళవారం మండల తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. స్థానిక బీజేపీ నేతల ద్వారా మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ కొనుగోలు కేంద్రంలో నెల కిందట 13 మంది రైతులు 939 సంచులలో 373.6 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించారు.

రైతుల అకౌంట్లో డబ్బులు చేయడానికి అవసరమైన ఓటిపి కూడా రైతుల ఫోన్‌నెంబర్ కు వచ్చి నెల దాటుతోంది. అయినప్పటికీ రైతుల ఖాతా ల్లో డబ్బులు జమ కాలేదు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లారు.

**స్పందించిన ఎంపీ ... సమస్య పరిష్కరించాలని ఆదేశం**

సిద్దన్నపేట మార్కెట్ యార్డులో నంగునూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన వడ్ల తూకం(వెయిట్ లాస్) విషయంలో స్థానిక మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్



రావు దృష్టికి రైతులు స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తీసుకెళ్లారు. ఫోన్ కాల్ తో స్పందించిన ఎంపీ రఘునందన్ రావు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారితో పాటు, స్థానిక తహసీల్దార్ తో మాట్లాడి ఎనిమిది లారీల ధాన్యంలో 55క్వింటాళ్ల వడ్ల తూకం తరుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

ఓటీపీ వచ్చిన రైతులకు మంగళ వారం సాయంత్రం వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఓటీపీ రాని రైతులకు రెండు రోజులో ఓటీపీ పంపి, డబ్బులు జమ చేసేలా కృషి చేస్తానన్నారు. ఫోన్‌కాల్‌కు స్పందించి సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ రఘునందన్ రావుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రైతులు పరకాల తిరుపతి రెడ్డి, గజ్జెల మధుసూదన్ రెడ్డి,ఉల్లిచిన్నమల్లయ్య,వెంకట్ రామ్ రెడ్డి,పుల్లగూర్ల కనకా రెడ్డి, వస్తాదుల బాబురావు,కత్తుల సత్తిరెడ్డి, గోరబోయిన శ్రీనివాస్, సొప్పరి సారయ్య,బొల్లు రాజు, దేవర మహిపాల్,నాంపల్లి రాజయ్య, గుండబోయిన రవి, మల్కి రాజు, గొట్టంరాజు,కొంగరి రాజు, వడ్డేపల్లి శ్రీధర్, తాటి కొండ రాజు, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల కోసం సహాయం చేసిన ప్రజా సేవకునికి కృతజ్ఞతలు



పరకాల నియోజకవర్గం మే 27 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామంలోని నమిండ్ల రవి కూతురు సుష్మ స్వరాజ్ కి 2024 లో ఎంబిబిఎస్ సీట్ రావడం జరిగింది కానీ సీటు వచ్చిన తర్వాత కాలేజీలో ఎంబిబిఎస్ ఫీజు కోసం దాతల సహాయం కోరగా మనసున్న మహారాజు అల్లం బాలకిషోర్ రెడ్డి నిరుపేద కూలి కార్మికుడైన నామిళ్ళ రవికి నీ కూతురిని చదివించడానికి భయపడకు నేనున్నానంటూ అండగా నిలిచి మానవత్వం చాటుకున్న అల్లం బాలకిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్ నామిళ్ళ రవి కుటుంబ సభ్యులు. ఎంబీబీఎస్ చదువుల కోసం ఇటీవల కాలంలో 50,000వేల రూపాయలు ఆర్థిక సహాయంగాఅందజేసిన ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డిఈ సందర్భంగా కిషోర్ అన్న ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన సుష్మ స్వరాజ్ ఆ చిన్నారిని మంచి మనసుతో ఆశీర్వదించి ఎంబిబిఎస్ నాలుగు సంవత్సరాలు పూర్తయ్యే ఖర్చులను నేనే భరిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లంమరెడ్డి వీరగోని రాజ్ కుమార్ డోలే చిన్నిమంద రమేష్ కూనూరు వీరభద్రం ఎంబాడి పరమేష్ ఎంబడి మహేందర్ బత్తిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమ శాతం రాగానే తూకం వేసి లోడ్ చేయాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను, అధికారులను ఆదేశించిన కలెక్టర్



సిద్దిపేటజిల్లా ప్రతినిధి,మే 27 (తెలంగాణ పత్రిక):వరిధాన్యం తేమశాతం రాగానే వెంటనే తూకం వేసి లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశం చారు. మంగళవారం కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామంలో గల వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 9 వేల క్వింటాళ్ళ వరిధాన్యం కొనుగోలు చేసి... లోడ్ చేసిన ధాన్యాన్ని దుద్దెడ-వరలక్ష్మి రైస్ మిల్లులో దిగుమతి చేస్తున్నట్లు సెంటర్ నిర్వాహకులు

కలెక్టర్ కు తెలిపారు. అకాల వర్షాల బారిన ధాన్యం తడవకుండా టార్పాలిన్ సీట్లు ఎక్కువ మొత్తంలో ఉంచుకోవాలని మిగిలిన ధాన్యాన్ని సైతం తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం గజ్వేల్ మండలంలోని సింగాటం గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 12,342 క్వింటాల్ వరి ధాన్యం కొనుగోలు చేసి వడ్డేపల్లి-శివసాయి బాలాజీ మిల్ లో దిగుమతి చేసినట్టు సెంటర్ నిర్వాహకులు కలెక్టర్‌కి తెలిపారు.

కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, అడిషనల్ డిఆర్డిఓ మధుసూదన్, ఆయా మండల తహశీల్దార్లు సుజాత, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# శంకుస్థాపనలు చేశారు..! రోడ్డు పనులు మరిచారు..!

### శంకుస్థాపన చేసిన రోడ్ పనులు వెంటనే ప్రారంబించాలి. గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలకు ఇబ్బందులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి

హుస్నాబాద్ ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ పట్టణంలో పలు వార్డులలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేసి పనులు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని దీంతో ప్రజలకు గుంతలు పడ్డ రోడ్లపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందికరంగా మారిందని బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు నెలలు గడుస్తున్న పనులు మాత్రం ప్రారంభించడం



లేదని గుంతల పడ్డ సిసి రోడ్ లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు పట్టణం లో కొన్ని వార్డుల్లో గతంలోవేసిన సిసి రోడ్లు గుంతలుగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే శంకుస్థాపనలు చేసిన రోడ్ల పనులను ప్రారంభించి అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు.


రాబోయే వర్షాకాలంలో రోడ్లన్నీ చిత్తడిమయంగా మారే అవకాశం ఉందని ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసి రోడ్ల పనులను పూర్తి చేయాలని అధికారులను మల్లికార్జున్ రెడ్డి కోరారు.

# ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు- కఠిన చర్యలు

### వ్యవసాయ అధికారి డి.సైదా నాయక్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 27: మిర్యాలగూడ మండల పరిధిలో నిర్వహిస్తున్నవిత్తనాల షాపులు,ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారితో కలసి మిర్యాలగూడ పోలీసు అకస్మిక తలిఖీలు నిర్వహించి.. రికార్డులు, బిల్ బుక్ లను ఇన్వాయిస్ లను తనిఖీ చేసి నకిలీ విత్తనాల నిర్మూలనకు,ఎవరైనా విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బిల్ బుక్కులు రికార్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి,సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు.డీలర్లు ఎంఆర్పి కి మించి విత్తనాలు విక్రయించరాదని, ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపరమైనచర్యలు తీసుకొనివారి యొక్క లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారి డి.సైదా నాయక్ వెంట వన్ టౌన్ సిఐ



మోతి రాము, టూ టౌన్ సిఐ రాంనర్సయ్య,రూరల్ ఎస్సై లక్ష్మయ్య తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా:-ప్రతినిధి మే 27తెలంగాణ పత్రిక: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూ మ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్,పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

### తక్షణ సహాయం అందజేసిన మాజీ జెడ్పీటీసి బుజ్జి మోతిలాల్

పాలకవీడు:-మే 27 తెలంగాణ పత్రిక: జాన్ పహాడ్ దర్గా వద్ద అగ్నికి ఆహుతైన దుకాణదారులను, చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ జెడ్పీటీసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం బాధితులను కలిసి పరామర్శించి స్వయంగా ఆర్థిక సహాయం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూజా సామాగ్రి మొత్తం దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లిందని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని సంఘటన స్థలం నుండే జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఇదేవిషయమై రాష్ట్ర మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు.

తక్షణ సహాయం క్రింద స్వయంగా బాధితులు ఎస్కే భాష,ఎస్.కె అ



బ్దుల్ రహమాన్,బానోతు సైదాలకు ఒక్కొక్కరికి రూ 5 వేలు, సపావత్ నంద కు రూ 3 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో నీమా నాయక్, షరీఫ్, బుల్లబ్బాయి, రాము శోభన్, ప్రేమ్ కుమార్, శ్రీను, కిషన్, నాగేందర్, విక్రమ్ తదితరులున్నారు.

# రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తుల ఇబ్బందులు..!

### వర్షపు చినుకులతో అధ్వానంగా మారిన రోడ్డు.!! పట్టించుకోని అధికారులు

హుస్నాబాద్ ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక) అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో హనుమాన్ గుడి వద్ద నుండి బొత్తలగడ్డకు వెళ్ళే రోడ్డు అద్వానంగా మారింది.వర్షపు చినుకులతో రోడ్డు మొత్తం బురదమయమై ప్రయాణించడానికి ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రైతులు, బాటసారులు ప్రయాణించే వారికి రోడ్డు అధ్వానంగా మారడంతో మొరం పోయించకుండా కొయ్య కాలు పోయడంతో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అటుగా ద్విచక్ర వాహనం, సైకిల్ పై ఎదురెదురుగా గ్రామస్థులు ప్రయాణిస్తుండగా రోడ్డు మార్గంపై గుంతలు ఏర్పడి అదుపుతప్పి కిందపడడంతో ఇరువురికి చిన్నపాటి గాయాలయ్యాయి. రోడ్డు మార్గాన్ని అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరిగిందని రైతులు, ప్రయాణికులు



ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు గెలుచుకోవాలి: ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుచుకునేలా పార్టీ శ్రేణులు పని చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం బోధన్ టౌన్, బోధన్,సాలూరు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక సీట్లు గెలుచుకునేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి: మంత్రి సీతక్క

- లోకేశ్వరం మండల కేంద్రంలో కొమురం భీమ్ విగ్రహావిష్కరణ
- ఐకమత్యంతోనే హక్కుల సాధన సాధ్యం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- నియోజకవర్గ నలు మూలల నుంచి అధిక సంఖ్యలో హాజరైన నాయక్ పోడ్ కులస్తులు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 27 (తెలంగాణ పత్రిక): మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటేనే సమాజంలో మనుగడ సాధ్యమని ఆదివాసీలకు అత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కోమురం భీం అని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం లోకేశ్వరం మండల కేంద్రంలో ఆదివాసి నాయకపోడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోమురం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చౌరస్తా నుంచి నాయక్ పోడ్ కులస్తులు సంస్కృతి సంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ గేయాలు ఆలపిస్తూ ర్యాలీగా కొమురం భీం నూతన విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం లక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభ వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆదివాసి నాయక పోడ్ లోకేశ్వరం మండలాధ్యక్షుడు అట్టోలి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయుకోప్డ్ నాయుకులు మాట్లాడుతూ.. కొమురం భీమ్ జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి నిజాం పాలను ఎదిరించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమురం భీం పోరాటంతోనే హక్కులు సాధించబడ్డా యన్నారు. ఆయన స్ఫూర్తితోనే మనమంతా ముందుకెళ్లాలని నినాదాలు చేశారు. అనంతరం ఆదివాసి నాయకపోడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాయకపోడు కులస్తులు ఎంతో వివక్షకు గురవుతున్నారని అన్నారు. కనీసం కుల ధ్రువీకరణ పత్రం పొందాలన్నా ఎన్నో అవస్థలు పడవలసి వస్తుందన్నారు. జిల్లాలో మినీ ఐటీడీఏ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్కతో విన్నవించారు. నాయక్ పోడ్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో, అలాగే జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో స్థలం ఉందని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసి నాయకోప్డ్ కులస్తులంతా ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి సంఘటితంగా ఉంటేనే తమ హక్కులు సాధించుకోవచ్చని ఐక్యంగా పోరాడితేనే ఏ ప్రభుత్వమైనా సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో కాకుండా మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి నాయక్ పోడ్ కులస్తులకు ముఖ్యంగా పోడు భూముల సమస్య ఉత్పన్నం అవుతుందని అన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతోనే చూస్తుంద న్నారు. అదేవిధంగా కొందరు ప్రభుత్వ శాఖలలోని అధికారులు బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా పనిచేస్తూ పేద ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి వారి జాబితా తన దగ్గర ఉందని త్వరలోనే వారికి తగిన గుణపాఠం ప్రభుత్వం చెప్తుందన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసిలలో అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వాల హాయంలో తెలంగాణ మహనీయుల జయంతోత్సవాల ను అధికారికంగా జరిపిన దాఖలాలు లేవు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా జరుపుతుందని పేర్కొన్నారు. భిన్న జాతుల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలను పాటించి ముందు తరాలకు అందించాలని హితవు పలికారు. పోడు భూముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండడం ఉండడంతో పాటు దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, నిధులు నియామకాలు, విధిగా ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. నాయక్ పోడ్ నాయకుల విజ్ఞప్తి మేరకు మండల కేంద్రంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధుల మంజూరకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**అర్లీ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి**

**-ఎమ్మెల్యే రామారావు పటేల్**

అర్లీ ఎక్స్ రోడ్ నుండి లోకేశ్వరానికి వచ్చే ప్రధాన రహదారిలో ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ముధోల్ నియోజకవర్గంలో గిరిజన బిడ్డలు అధికంగా ఉన్నారని వారి సౌకర్యార్థం ముధోల్ మండల కేంద్రంలో గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విగ్రహ దాత జై సాగర్ రావును నాయక్ పోడు సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పి అవినాష్ కుమార్, ఎస్సై అశోక్ కుమార్, లు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు భోస్లే నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సోయం బాపూరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, ముధోల్ కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసేల్ అధ్యక్షులు సంగెమ్ నర్సయ్య, మండల అధ్యక్షుడు అట్టోలి రాజేశ్వర్, ఆయా గ్రామాల ఆదివాసి నాయకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘన, ద్రవ, వ్యర్థ పదార్థాల యాజమాన్య కేంద్రము దోమకొండలో ఏర్పాటు

## - వ్యర్థాల నిర్వహణలో ఆదర్శ జిల్లాగా మార్చే ప్రయత్నం



కామారెడ్డి, మే 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ పీడీ డీఆర్‌డీఓ మార్గదర్శకాల మేరకు, స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ దోమకొండ యూనిట్‌కి అనుమతి లభించింది. ఈ యూనిట్‌కు రూ.43 లక్షల మేర నిధులు మంజూరయ్యాయి. అదనంగా, ఇంటి ఇంటికీ వ్యర్థాలను సేకరించే పనిని సులభతరం చేయడానికి విద్యుత్ సరఫరా మరియు రవాణా సదుపాయాల కోసం రూ.20 లక్షలు కేటాయించబడ్డాయి. ఈ యూనిట్ నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీ, ఎంపీడీవో, ఐకేపీ%-%వీవోలు, మహిళా సంఘాలతో సమన్వయం చేస్తూ దోమకొండ కోట మరియు గ్రామ అభివృద్ధి ట్రస్ట్ వారిని చూడవలసినదిగా తెలియ చేసారు. ఈ ప్రాజెక్ట్ అమలుపై చర్చించేందుకు ఒక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ఎన్. ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి రాజు హాజరయ్యారు. పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ వారు, యూనిట్ నిర్మాణాన్ని చేయవలసినదిగా, విద్యుత్ శాఖ వారు విద్యుత్ సౌకరాన్ని కల్పించడం, దీనికి దోమకొండ ట్రస్ట్ వారు 9.45 లక్షలను ఏర్పాటు చేయాలని, ఆటోలను చెత్త సేకరణకు ఏర్పాటు చేయాలని తెలియ చేసినారు. ఈ యూనిట్ యాజమాన్య నిర్వహణ పంచాయతీ మరియు దోమకొండ ట్రస్ట్ వారు సంయుక్తమగా నిర్వహించాలని, సాంకేతిక సహాయాన్ని అందించాలని ఎంపీడీవో ప్రవీణ్ తెలియ చేసినారు. మరొక్క మారు సభ్యులను హైదరాబాద్ లోని చెత్త నిర్వహణా సంస్థలకు తీసుకొని వెళ్ళి అందరికీ అవగాహన కలిగేట్లు చూడాలని స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తెలియ చేసినారు. చెత్త సేకరణకు ప్రతి ఇంటి నుండి రూపాయలు నెలకు 30 అనగా రోజుకు ఒక్క రూపాయి ఇవ్వాలని ప్రజలను చైతన్య పరచాలని పంచాయతీ సెక్రెటరీ యాదగిరి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రాజు తెలియజేసినారు. ఇది కామారెడ్డి జిల్లాలో ఈ తరహాలో మొదటిసారి అమలు చేయబడుతున్న ప్రాజెక్ట్. ఇందులో ప్రభుత్వంతో పాటు దోమకొండ కోట మరియు గ్రామ అభివృద్ధి ట్రస్ట్ పెట్టుబడులు మరియు నిర్వహణలో భాగస్వామ్యంగా పనిచేస్తున్నాయి. ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో ఆదర్శ మోడల్ ప్రాజెక్టుగా రూపుదిద్దుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా కామారెడ్డి జిల్లాను స్థిరమైన వ్యర్థాల నిర్వహణలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయనున్నారు.

# ముందస్తు అప్రమత్తం : నుడా చైర్మన్ కేశవవేణు

**వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అలర్ట్ అయిన యంత్రాంగం.....**

**నగరంలో వరద ముప్పు లేకుండా జాగ్రత్తల దిశగా చర్యలు....**

**డ్రైనేజీల్లో పూడిక తొలగింపు.. నూతన మురుగు కాలువ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**

**నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ హనుమంతు, నుడా చైర్మన్ వేణు**

**మురుగు కాలువలపై ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27: ముందస్తు వర్షాలు పాలకులను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాయి. వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలు, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నుడా చైర్మన్ కేశ వేణు, రైతు కమిషన్ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడుగు గంగాధర్ తోపాటు ఉన్నతాధికారులు మంగళవారం నగరంలో పర్యటించారు. బైపాస్ రోడ్డులోని ఉర్దూ మీడియం స్కూల్ సమీపంలో ఉన్న డ్రైనేజీతోపాటు నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, బోధన్ రోడ్డులోని రిలయన్స్ పెట్రోల్ బ్యాంకు సమీపంలో ఉన్న మురుగు కాల్వను, రాజరాజేంద్ర చౌరస్తా నుంచి పీఎఫ్ కార్యాలయం వరకు ఉన్న డ్రైనేజీని, సాయినగర్ రోడ్-నెంబర్ 1లో ఉన్న మురుగు కాల్వను, తీన్ కమాన్ నుంచి ఐడీఓసీ వరకు ఉన్న డ్రైనేజి, వినాయకనగర్ లోని బస్వా గార్డెన్ సమీపంలో గల మురుగు కాల్వను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా నిర్మించాల్సిన మురుగు కాల్వల ప్రతిపాదిత స్థలాలను సందర్శించి మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక'పై అభిప్రాయ సేకరణ



కామారెడ్డి, మే 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఒకే దేశం- ఒకే ఎన్నిక అంశంపై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీజేఆర్? స్ఫూర్తి కళాశాలలో బీజేపీ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగాహోకేంద్ర ప్రభుత్వం యోచిస్తున్న ఒకే దేశం-ఒకే ఎన్నికపై మేధావుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విధమైన ఎన్నికలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రకాలుగా దేశానికి ఉపయోగపడుతుందని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 'ఒకే దేశం ఒకే ఎన్నిక' తెలంగాణ రాష్ట్ర ఇన్?ఛార్జి అవనికాంత్ పాండే మాట్లాడుతూ.. కేంద్రం నిర్ణయంపై కొన్ని పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశంపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఒకే దేశం ఒకే ఎన్నిక జిలా ఇంచార్జి లింగారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, నాయకులు వేణు, సంతోష్, రవీందర్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు భూముల రక్షణ కోసం అఖిలపక్ష ధర్నా

## రైతుల హక్కుల కోసం గొంతెత్తిన నేతలు
## వేరే నియోజకవర్గాల అవసరం కోసం మా భూములు ఇవ్వం



కామారెడ్డి ,మే 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): పక్క నియోజకవర్గాల అవసరాల కోసం తమ నియోజకవర్గంలోని భూములను ఇచ్చేది లేదని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నిజాంసాగర్ మండలంప్రజలు అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. నిజాంసాగర్ రైతుల హక్కుల పరిరక్షణ కోసం మంగళవారం నాడు నిజాంసాగర్ మండలంలో అఖిలపక్ష ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అనుభవజ్ఞులైన సీనియర్ నాయకులు పాల్గొని రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ ధర్నా ప్రధాన ఉద్దేశ్యం నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని భూములను పక్క నియోజకవర్గాల అవసరం నిమిత్తం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. వేరే నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం అడవి భూమిని తీసుకున్న ప్రభుత్వం దానికి బదులుగా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట రెవెన్యూ శివారులో గల నిజాంసాగర్ ప్రాజెక్టు భూమిని అటవి శాఖకు కేటాయిస్తున్నారని సమాచారం మేరకు రైతులు వినతులు చేస్తున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకతాటిపైకి వచ్చి ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... రైతుల హక్కులు అనేది రాజకీయాలకు అతీతమని, భూముల రక్షణ కోసం అన్ని పార్టీలు కృతనిశ్చయంతో ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు. ధర్నా ప్రాంతంలో శాంతియుతంగా నిరసనలు కొనసాగుతూ, ప్రభుత్వాన్ని జ్ఞాపింపచేసే విధంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అఖిలపక్ష ధర్నా రైతుల సమస్యల పట్ల సమాజం చూపవలసిన చైతన్యాన్ని ప్రతిబింబించిందీ. భవిష్యత్తులో కూడా ఈ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పిట్ల మార్కెట్ కమిటీ చైర్మన తోపాటు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారూ జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మే 27 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 2 న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఇందిరాగాంధీ ఆడిటోరియం లో నిర్వహించాలని, జిల్లాలో ప్రభుత్వ శాఖలు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశం సిద్ధం చేయాలని తెలిపారు. అమరవీరుల స్థూపం ను శుభ్రపరచి ముస్తాబు చేయాలని తెలిపారు. డయాస్, టెంట్లు, విద్యుత్, కుర్చీలు, మైక్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే సంక్షేమ శాఖల అబివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముఖ్య అతిథి సందేశం తయారు చేయడానికి శాఖల నుండి నోట్స్ సి.పి.ఒ.కు పంపించాలని , విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు తెలిపే విధంగా శకటాల ప్రదర్శన, స్టాల్ ల ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యులు, ప్రముఖులు, ఆడియన్స్, మీడియా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, ఆర్డీఓ వీణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27 తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజెఎఫ్) రజతోత్సవ సంబురాల పోస్టర్లను నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజెఎఫ్.. 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలి దశ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని వారు గుర్తుచేశారు.

ఈ నెల 31న జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవాలకు నిజామాబాద్ జిల్లా నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో టియుడబ్ల్యూజే 143 జిల్లా బాధ్యులు జి.సాయి ప్రసాద్, పంచరెడ్డి శ్రీకాంత్, బాల కుమార్, దివాకర్, ఆంజనేయులు, భానుతేజ, అజ్మత్, సాయి కులకర్ణి, అరుణ్ గౌడ్, సురేష్, సితార కృష్ణ, రాజేష్, మోహన్, శ్రీనివాస్, కృష్ణ, పులగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా

## – రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి




ఇబ్రహీంపట్నం మే 27 (తెలంగాణ పత్రిక):–తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి,తులే కలాన్ మాజీ సర్పంచ్ చిలకల యాదగిరి అన్నారు.గ్రామాల లో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే,అక్రమ అరెస్టులు,గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవా రం ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ కు తరలించడం దారుణమని అన్నారు.వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు.సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతోఉద్యమాలను ఆపలేరని,పెండింగ్‌బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ



సిరిసిల్ల, మే 27(తెలంగాణ పత్రిక) జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో గొల్ల కాపరి మృతి



ఇల్లంతకుంట మే 27 తెలంగాణ పత్రిక: ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ (26)అనే గొల్ల కాపరి పిడుగుపాటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు వొగ్గు నర్సయ్య యాదవ్ తో పాటుగా గాలిపెల్లికి చెందిన కేశవని శ్రీనివాస్ , పత్రి అంజయ్య, రామస్వామి తదితరులు వెల్లి మృతదేహం పరిశీలించారు. వెంటనే పోలంలో మృతి చెంది వున్న మృత దేహాన్ని రోడ్డు మీదకు తీసుకవచ్చి, ప్రైవేటు అంబులెన్స్ ను మాట్లాడి సిరిసిల్ల కు పోస్ట్ మార్టం కోసం పంపించారు. ప్రభుత్వం మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

## తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ భూములు కాపాడుతాం తహశీల్దార్ బిక్షపతి: ఆక్రమిస్తే చర్యలు తప్పవు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 27 తెలంగాణ పత్రిక: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూముల అక్రమణ చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తిరుమలగిరి తహశీల్దార్ ఏం.బిక్షపతి స్పష్టం చేశారు. తిరుమలగిరి మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో జోక్యం చేసుకోవద్దని సాధారణ ప్రజలకు సూచించారు. తిరుమలగిరి మండలం పరిధిలో ప్రభుత్వ భూములలో ఎవరైనా ఆక్రమణలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టినట్లు సమాచారం అందితే కేసులు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా చట్టాన్ని ఉల్లంగించి అక్రమ బోరుబావి తవ్వినా,బోర్లు వేసినట్లు గుర్తిస్తే వారిపై చట్టపరంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని బిక్షపతి స్పష్టం చేశారు.తహశీల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అయన ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని బిక్షపతి అన్నారు..

## రోడ్లు,డ్రైనేజీ లు నిర్మించాలని

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన శ్రీ జనప్రియ కాలనీ వాసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27 నిజామాబాద్ నగరంలోని శ్రీ జనప్రియ కాలనీ వాసులు రోడ్డు,డ్రైనేజీలు నిర్మించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు కాలనీ సభ్యులు వినతి పత్రం అందజేశారు.కమిటి సభ్యులు మాట్లాడుతూ...మా కాలనీ ఏర్పడి పదిహేను సంవత్సరాలు అవుతోంది,కాని అప్పటినుండీ రోడ్లు,డ్రైనేజీలు లేకా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము.వర్షకాలం వచ్చిందంటే డ్రైనేజీ నీళ్లు ఇండ్ల పైకి వచ్చి రోడ్లన్నీ జలమయ మై,బురద అవుతుం దని,స్కూల్‌కు వెళ్లే పిల్లలు,నడుచుకుంటువెళ్లి ప్రజలు రోడ్లన్నీ బురద చేరి గుంతలుగా అయ్యి ప్రజలు నానా ఇబ్బందు లు పడుతున్నారు.కాలనీ లో ఉన్న రోడ్డు నెంబర్ ఒకటి,రెండు,మూడు, నాలుగు లు సాధ్యమైనంతగా త్వరగా స్పందించి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని అధ్యక్షులు సురేష్,ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు,కోశాధికారి గోపాల్,లింగం,రాజిరెడ్డి. రామేశ్వర్,లింబాద్రి,ప్రవీణ్ భూమారెడ్డి,రాజన్న,గోపి,రాకేష్ కోరారు.


## కార్మికుల సంక్షేమం కోసమే సింగరేణి జాగృతి: ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్‌జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) మే 27:ఎమ్మెల్సీ కవిత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సింగరేణి జాగృతి ని ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో మాట్లాడుతూ... టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం పని చేస్తామని,సంస్థను కాపాడటమే సింగరేణి జాగృతి ధ్యేయమన్నారు. ఇందుకు గాను 11 ఏరియాలకు కో–ఆర్డినేటర్లను నియమించినట్లు తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని, అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కోసం పని చేస్తున్నాడని ఆరోపించారు.అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ పై ఒక్కమాట కూడా మాట్లాడటం లేదన్నారు. తాము కార్మికులకు అండగా ఉంటామన్నారు.

## 29నుండి ఇంటర్ సప్లిమెంటరీ మూల్యాంకనం

### – జిల్లా ఇంటర్ విద్యా అధికారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 27: ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల. జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 29వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్ ల మూల్యాంకనం విధులలో పాల్గొనేందుకు గాను ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో పని చేస్తున్న ఆయా సబ్జెక్ట్ ల లెక్చరర్ ల ఆర్డర్ కాపీలు కళాశాల లాగిన్ లలో నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని తెలియజేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ లు మూల్యాంకన విధుల్లో పాల్గొనేందుకు వీలుగా అధ్యాపకులను రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నుండి వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 29వ తేదీన ఉదయం పది గంటలకు నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఆయా గురుకుల కళాశాల ల ప్రిన్సిపాల్‌లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. నాట్ అప్పాయింటెడ్ లిస్టులో ఉన్న అధ్యాపకుల ను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు

## కోటగిరిలో మాజీ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి.



కోటగిరి తెలంగాణ పత్రిక మే 27 కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ వర్ధంతి సందర్భంగా జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. భారత తొలి మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పిల్లల పక్షపాతి అని కొనియాడారు. విద్య రంగంతో పాటు వ్యవసాయ పారిశ్రా మిక రంగాలను జవహర్లాల్ నెహ్రూ అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన గుర్తు చేశారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా కార్యదర్శి వాహీద్ హుస్సేన్ ఎండి. అయూబ్ అహ్మద్ యాయ్య ఖాన్ జుబెర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పోరాట సమితి యూనియన్ బలపరుద్దాం పులి గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మిక సోదరులకు కె పి ఎస్ కోరుతుంది




సదాశివపేట మే 27 తెలంగాణ పత్రిక: మంగళవారం నాడుఎంఆర్ఎఫ్ గేటు మీటింగ్ లో కొత్తగొల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల ఉద్యోగ భద్రత కూడుకున్నవి కాబట్టి కార్మికులు ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ప్రతి ఓటు 1600 మంది కార్మికుల కుటుంబాల ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆలోచించి ఓటు వేయండి కొన్ని యూనియన్లు చట్టాల పేరు చెప్పి కార్మికులను మోసం చేసే ప్రయత్నం మరోసారి చేస్తున్నాయి. నిజంగానే వాళ్లకి 1947 పరిశ్రమ విధాల చట్టం పోయిన వాహన ఉండి ఉంటే 2007లో ఈ చట్టం పనిచేయలేదా అగ్రిమెంట్ ఆరు నెలల ముందు ఎన్నికలు జరిగినప్పటికీ ఎందుకు మూడు నెలలు పీరియడ్లో పోయిందో కార్మికులు తెలియజేయాలి. 16 సంవత్సరాల సర్వీస్ ఉన్న కార్మికునికి 16 వేల రూపాయల జీతం చేస్తామన్న మాటే వాసం కాదా 16 వేల జీతం చేయడానికి 1947 చట్టం పనిచేయలేదా, ఇప్పటివరకు అంటే 18 సంవత్సరాలు ఎంత నష్టం జరిగిందో మీకు తెలుసా,
అధికారంలో ఉన్న బిఎంఎస్ యూనియన్ 2023 జనవరిలో సిఓడి ఇచ్చి ఉండేది ప్రధాన మార్చి నెల ఆఖరి వరకు చర్చలు పూర్తి అయ్యే అగ్రిమెంట్లు పీరియడ్ పోకుండా కార్మికులకు లాభం జరిగేది, కార్మికులకు ఏదో విధంగా మభ్య పెట్టడం మాయ చేయడం వీరికి వెన్నుతో పెట్టిన విద్య అలాగే మరో యూనియన్ 2021 లో గెలిచి బి ఎం ఎస్ గురించి మాట్లాడుతూ అధికారికంగా కమిటీ మెంబర్ మీటింగ్లో చెప్పి ఒక కార్మికులు పదివేల రూపాయలు అంటే కోటి 73 లక్షల రూపాయలు ఎవరి అకౌంట్లోకి వెళ్లారు ఇప్పటి కార్మిక సోదరులకు చెప్పలేదు అలాంటి వాళ్ళు మళ్లీ ఇప్పుడు అవలెన్స్ పేరుతో కార్మికులకు మోసం చేయడం మరో వస్తున్నారు. ఎన్నికల అయిపోయిన తర్వాత బోనస్ గురించి మాట్లాడరు కొట్టు పరిధిలో ఉంది వస్తుంది చూద్దాం అంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ కార్మిక పోరాట సమితి కార్మికులు పాల్గొన్నారు

# రేపటి నుంచి కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాలు...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 27: పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,నుడా చైర్మన్ కేశ వేణు తెలిపారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనల మేరకు డివిజన్ వారీగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు.
డివిజన్ అధ్యక్షులుగా పని చేయాలనుకునే వారితోపాటు ఇప్పటికే డివిజన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న వారు తమ బయో డేటా,ఆధార్ కార్డు, ఎలక్షన్ కార్డు వెంట తీసుకొని నిర్ణీత తేదీల్లో సమావేశానికి హాజరు కావాలని వేణు సూచించారు.ప్రతి డివిజన్ నుంచి ముఖ్య కార్యకర్తలు 15 మంది హాజరు కావాల్సి ఉంటుందన్నారు.
సమావేశాలు ఇలా.. ఈ నెల మే 28వ తేదీన నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ హౌజింగ్ బోర్డులో బుధవారం 19,20,21,35,36,41,42,43 అలాగే బాబన్ సహబ్ పహాడ్ ప్రాంతంలోని మెహబూబ్ ఫంక్షన్ హాలులో 9,10,11,12,13,14,15,27,30,31,32
డివిజన్ ఈ సమావేశాలను నిర్వహించనున్నారు. 29వ తేదీన కోటగల్లీలోని గోనెరెడ్డి కల్యాణ మండపంలో 6,7,8,22,23,24,25,26, 28,45,50 కాంగ్రెస్ భవన్ డివిజన్ 29,33,34,51,53,54,55,56, 57,58,59,60 సమావేశాలను,30వ తేదీన బొబ్బిలి వీధిలోనిమున్నూరు కాపు సంఘంలో 44,46,47,48,49 డివిజన్ ల,గౌతంనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో 16,17,37,38,39,40 డివిజన్ ల సమావేశాలను నిర్వహించనున్నారు.

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా మే 27 (తెలంగాణ పత్రిక): విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర వితన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు.గీసుగొండలో మండల కేంద్రంలోని రాశి సీడ్స్ కంపెనీ గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ స్టోరేజ్ పాయింట్ నుండి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియ ను స్టాక్, రసీదులు,బిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.

# విత్తనాల నాణ్యత పై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) మే 27: ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు విత్తన దుకాణాలలో మంగళవారం టాస్కోఫోర్స్ అధికారులు విత్తనాల నాణ్యత,కల్తీ విత్తనాల నివారణకై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ,సీడ్స్ సర్టిఫికేషన్,పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు చేసి స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,విత్తన ప్యాకెట్లు లాట్ నంబర్స్,సర్టిఫికేషన్, వాలిడిటీ తేదీ తదితర వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో ఈ తనిఖీలను చేపట్టగా,లాభాపేక్షతో కల్తీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు లైసెన్సు పొందిన ఆధికృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. డీలర్లు రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు.రైతులు విత్తన రసీదు బిల్లులు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ తనిఖీల్లో ఏడీఏ ఎంఏ.హలీం హైమద్,మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి,సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ నాగేష్,ఏఎస్ఐ లయాక్ అలీ,పోలీస్ సిబ్బంది శ్రీనివాస్,ఏఈఓ చక్రపాణి పాల్గొన్నారు.

# శ్రీకాలభైరవ స్వామి సన్నిధిలో మాజీ మంత్రి హరీష్ రావు



ఎల్లారెడ్డి, మే27(తెలంగాణ పత్రిక): రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీకాలభైరవ స్వామి ఆలయంలో వైశాఖమాసం చివరి మంగళవారం సందర్భంగా మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకోగానే ఆలయ పూజారులు ఈఓ ప్రభు మాజీమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరినట్లు ఆయన తెలిపారు. మంగళవారం కాలభైరవ స్వామి ఆలయంలో ఉండే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం ఐదున్నర గంటలకు ఆలయానికి చేరుకొని ఆరు గంటలకు పూజ ప్రారంభించి 45 నిమిషాలలో పూజ ముగించుకుని హైదరాబాద్ కి తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు,మాజీ ఎంపీపీదశరథ్ రెడ్డి,గాంధారీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యంరావు,గాంధారీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివాజీరావు, కాలభైరవ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్ గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్,బీసీ నాయకులు సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ దేవాలయంలో అమావాస్య మంగళవారం విశేష పూజలు



గొల్లపల్లి మే 27 (తెలంగాణా పత్రిక): గొల్లపల్లి మండలం కోసనపల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన కాలభైరవ దేవాలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. శని దేవుడి జన్మదినం, అమావాస్య మంగళవారం విశేష దినాన్ని పురస్కరించుకొని కాలభైరవ దేవాలయంలో భక్తులు స్వామి వారికి కూష్మాండ హారతి సమర్పించారు. జగిత్యాలజిల్లా తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కాలభైరవుడికి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు సాయి మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలిసిన కాలభైరవ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే నరఘోష,శత్రు బాధలు తొలగి భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయిని తెలిపారు. ప్రతి ఆదివారం, మంగళవారం, అమావాస్య, అష్టమి రోజులలో స్వామివారికి విశేష పూజలను నిర్వహిస్తామని తెలిపారు.

## ఇంటిపై పడ్డ పిడుగు – మహిళ గాయపడిన ఘటన



మల్యాల, మే 27 (తెలంగాణ పత్రిక): మల్యాల మండలంలోని తాటిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి భారీ వర్షానికి ఇంటిపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న జెరిపోతుల సుమతి (30) గాయపడింది. పిడుగు ప్రభావంతో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడగా, ఆమెకు చేతిపై బొబ్బలు ఏర్పడి, చెవులకు వినపడడం లేదని సమాచారం. సంఘటన జరిగిన వెంటనే మల్యాలఎస్ఐ నరేష్ కుమార్ స్పందించి 108 అంబులెన్స్ ద్వారా సుమతిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన సమయంలో సుమతితో పాటు ఆమె కుమారుడు ప్రణీష్ (5), కూతురు ఆరాధ్య (8) ఇంట్లోనే ఉన్నారని ఎస్ ఐ తెలిపారు.

## పరస్పర సహకారంతో మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి ప్రజావాణిలో ఫిర్యాదుపై ఇందుర్తిలో ఎఫ్డిఓ విచారణ...




చిగురుమామిడి,మే27 (తెలంగాణ పత్రిక): మత్స్యకారులు పరస్పర సహకారంతో ఆర్థికాఅభివృద్ధి సాధించాలని, ఐకమత్యంతో సంఘాన్ని ఆదర్శంగా నిలుపుకోవాలని జిల్లా మత్స్య అభివృద్ధి శాఖ అధికారి (ఎఫ్ డి ఓ) మంజుల పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని మత్స్య పరిశ్రమక సహకార సంఘం భవనంలో మాజీ అధ్యక్షులు గౌరవేనీ కనకయ్య,లింగమూర్తి, తిరుపతి,కూన కృష్ణం రాజులు ఈనెల 19న ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం మత్స్యకారుల అందరి సమక్షంలో ఎఫ్డిఓ మంజుల విచారణ చేపట్టారు. అనంతరం ఎఫ్ డి ఓ మంజుల మాట్లాడుతూ సంఘంలో తప్పకుండా సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని,సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికి చేపలు విక్రయించగా వచ్చిన వాటాదనాన్ని పంపిణీ చేయాలని అధ్యక్షులకు ఆదేశించినట్లు చెప్పారు. వాటా దనం పంపిణీ చేశాకే మెజార్టీ సభ్యుల ఆమోదమేరకే చేపలను పట్టే కార్యక్రమానికి తీర్మానం చేయాలన్నారు. సంఘం డబ్బులతో కొనుగోలు చేసిన 2గుంటల భూమి విషయమై మరొకసారి మాజీఅధ్యక్షులు,పాలకవర్గ సభ్యుల సమక్షంలో సమావేశమై చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని వారికి చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకృష్ణ,సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,కార్యదర్శి కూన ముత్తయ్య,ఉపాధ్యక్షులు బొల్లి రాజయ్య, మాజీ అధ్యక్షులు కునచ్చుల మహేందర్,సంఘం డైరెక్టర్లు,మత్స్యకారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమంశీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27: ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 6వ రోజు కార్యక్రమం లో భాగంగా రైల్వే స్టేషన్ లో ని ఫలహార శాలలు, ఇతర వాణిజ్య సముదాయలో వ్యాపారస్థుల అవగాహనా నిమిత్తమ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్లాస్టిక్ కవర్లు వినియోగం పూర్తిగా నిషేదించటం జరిగిందని అందుకు వ్యతిరేకంగా వ్యవహరించిన దుకాణ యజమానులకు పెద్ద మొత్తములో అపారధ రుసుము చెలించవలసి ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో , స్టేషన్ మేనేజర్ సదా శివుడు, హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్ రైల్వే, టెలీకామ్ ఇంజనీర్ జనార్ధన్, రైల్వే రక్షక దళ ఉప ఇన్స్పెక్టర్ హరిబాబు, సిబంది, ఎలక్ట్రికల్ ఇంజనీర్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




ఇల్లంతకుంట మే 27 తెలంగాణ పత్రిక: సిరిసిల్లలో కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్య కర్తలు దాడి చేయడానికి యత్నిం చగా బిఆర్ఎస్ నాయకులు ధైర్యం గా అడ్డుకున్నారు. అయితే వారి పై దాడి చేసిన చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని కేటీఆర్ సేన మనకొండూర్ సోషల్ మీడియా అధ్యక్షులు ఓరుపులరాములు యాదవ్ ఒక ప్రకటనలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన అని చెప్పుకుని గద్దె ఎక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రౌడీ పాలన చేస్తూ ప్రశాంతంగా ఉన్న నాయకులపై దాడులకు దిగడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే దాకా ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని నిరంతరం నిలదీస్తామని అన్నారు

## స్విస్ లో బురఖా బ్యాన్

న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్ని ముస్లిం సంస్థలు, హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడంనిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్ లో 2021 ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది. 2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది. బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య,కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇది కాకుండా, మతపరమైన ప్రదే శాలు, ఇతర పవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తన ముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతారు. ఆరోగ్యం, భద్రతా కారణాలు, సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది.

# పెరుగుతున్న.. భార్య.. బాధితులు..!

న్యూఢిల్లీ: దేశంలో భార్య బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. బెంగళూరులో టెకీ అతుల్ సుభాశ్ ఆత్మహత్య ఘటన మరిచిపోక ముందే ఢిల్లీలోమరో భార్య బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఢిల్లీలో ప్రముఖ కేఫ్ యజమాని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం రేపింది. ఉడ్‌బాక్స్ కేఫ్ వ్యవస్థాపకుడు పునీత్ ఖురానా తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. . కళ్యాణ్ విహార్ ప్రాంతం మోడల్ టౌన్‌లో నివాసం ఉంటోన్న పునీత్.. తన గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. ఈ ఘటనపై కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పునీత్ ఖురానా,ఆయన భార్య మానికా జగదీశ్ పహ్వా మధ్య విడాకుల కేసు నడుస్తుండగా.. వ్యాపారం విషయంలో ఇద్దరి మధ్య గొడవలు నడుస్తున్నాయిఉడ్‌బాక్స్ కేఫ్ యాజమాన్యం విషయంపై పునీత్, మానికా మధ్య గొడవలు జరుగుతున్నట్టు పోలీసులు తెలిపారు. భార్య వేధింపులతోనే తమ కుమారుడు బలవన్మరణానికి పాల్పడినట్టు పునీత్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. పునీత్, మానికాకు 2016లో పెళ్లి జరిగింది. ఖురానా, మానికా మధ్య జరిగిన ఫోన్ సంభాషణకు సంబంధించిన 16 నిమిషాల ఆడియో క్లిప్ ఒకటి బయటకు వచ్చింది. ఈ ఆడియోలో ఇరువురిమధ్య బిజినెస్ ప్రాపర్టీ గురించి జరిగిన వాగ్వాదం రికార్డయ్యింది. 'మనం విడాకులు తీసుకున్నాం.. కానీ, నేను ఇంకా వ్యాపార భాగస్వామినే.. నాకు రావాల్సిన మొత్తం చెల్లించాల్సిందే' అని పునీత్‌ను మానికమె డిమాండ్ చేయడం స్పష్టంగా వినిపిస్తోంది. పునీత్ ఆత్మహత్య ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు.. ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పునీత్ భార్యను విచారణకు హాజరుకావాలని నోటీసు పంపారు. తమ కుమారుడిని మానికా చాలా వేధించినట్టు పునీత్ పేరంట్స్ ఆరోపిస్తున్నారు.

# మదన వేణుగోపాల స్వామికి పంచామృత అభిషేకాలు

**- కన్నుల పండుగగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం**

**- సాయంత్రం స్వర్ణగిరి శ్రీనివాసునికి తిరువీధి ఉత్సవ సేవ**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 27 (తెలంగాణ పత్రిక) అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అమావాస్య ని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో కృత్తికా నక్షత్రం పురస్కరించుకొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి పంచామృత అభిషేకాన్ని ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీవేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# అధికారుల అందరి సహకారంతో టీబీని అంతమొందిస్తున్నాం



కామారెడ్డి,మే 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): టీబీముక్త్ భారత్ అభియాన్ అందరు లైన్ డిపార్ట్‌మెంట్ వల్లతో సమావేశం ఏర్పటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ ముక్య వుద్దేశం 2025 వరకు టీబీ నిర్మూలన చేయాలి అన్నా వుద్దేశం తో కామారెడ్డి జిల్లాలలో వున్న వోలునరుబులే జనాభా వల్లను ప్రమాదానికి దగ్గరవున్నా ,అనగా చక్కెర వ్యాధి గ్రామస్తులు హెచ్ఐవి 5 సంవసరాల క్రితం వ్యాధిగ్రస్తులు ,వారి కుటుంబ సభ్యులు, ధూమపానం చేసేవారు,మందు తాగేవారు, 60సంవస్సారాలపై పడిన వారు, మాల్ న్యూట్రిషనల్, ఇటుక బట్టి, లారీ డ్రైవర్లు, పారిశ్రామిక శాఖ వాళ్లు, రైస్ మిల్లర్, సిమెంట్ కార్మికుల బీడీ కార్మికులు, స్వయం సహాయక సంఘాల వల్లు వీలందరు. కవున ఆయ లైన్ డిపార్ట్మెంట్ వల్లతో సమావేశం ఏర్పటు చేసి ఇ కార్యక్రమం ప్రతి విలేజ్ లో ఇంటింటి సర్వే నిర్వహించి అందులో

పాజిటివ్ వచిన్వాళ్లకి ఉచిత చికిత్స ఉచిత మందులు అలాగే పోషకాహార సపోర్ట్ గా నెలకు 500 రూపాయలు ఎవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఆయ డిపార్ట్మెంట్ వల్లతో మీటింగ్యేర్పాటు చేయడాన్ జరిగింది . అలాగే ఈ టిబి యెవరికైనా రావచు కవునా అందరు తేమద పరీక్ష నిర్వహించుకోవాలి,మనకి కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బిచ్కుంద ఆసుపత్రుల్లో పరీక్ష కేంద్రం అందుబాటులో ఉంది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా.చంద్రశేఖర్, టీబీ ప్రోగ్రాం అధికారి డా.రాధికరాణి పీఓ ఎన్‌సీడీ డా.శిరీష, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ విద్యా,

1.పంచాయతీ రాజ్ శాఖ 2.విద్యా అభివృద్ధి, 3.మునిసిపాలిటీ విభాగం,

4.ఐఎంఏ విభాగం

5 కార్మిక అధికారి విభాగం, 6.పారిశ్రామిక విభాగం.

7.డిడబ్ల్యుడి డిపార్ట్‌మెంట్, 8.ఇందిరాక్రాంతి పథం డిపార్ట్‌మెంట్

9.ఎన్జిఓలు తదితరులు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర డ్రగ్ రాకెట్ ముఠా గుట్టు రట్టు

**రూ.3 కోట్ల విలువైన అలా, జోలం పట్టివేత**

**అంతర్రాష్ట్ర డ్రగ్ రాకెట్ ముఠా గుట్టు రట్టు**

**వివరాలు వెల్లడించిన సీపీ సాయి చైతన్య...**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 27: అంతర్రాష్ట్ర డ్రగ్ రాకెట్ ముఠాను జిల్లా పోలీసులు గుట్టు రట్టు చేశారు. వీరి నుంచి రూ. 3 కోట్ల విలువైన అల్ఫా జోలంను స్వాధీనం చేసుకున్నారు ఈ కేసుకు సంబంధించిన వివరాలను సీపీ.సాయి చైతన్య మంగళవారం తన కార్యాలయంలో వెల్లడించారు. ఈకేసులో ప్రధాన నిందితులు అమర్ సింగ్, బాబు బస్వరాజ్ లు కెమికల్ ఇండస్ట్రీ పేరిట అనుమతి తీసుకొని అల్రాజోలం తయారు చేసి రవాణా చేస్తున్నారు. వీరి నుంచి లక్ష్మణ్ గౌడ్ అల్రాజోలం తీసుకొని కల్లు డిపోలకు సప్లయి చేస్తున్నాడు. ఈక్రమంలో బోధన్ మండలం సాలూర గ్రామంలో 2.5 కిలోల అల్రాజోలం డెలివరీ ఇస్తూ.. ఈనెల 15/16న లక్ష్మణ్ గౌడ్ పోలీసులకు పట్టుబట్టాడు. అనంతరం పోలీసులు లక్ష్మణ్ గౌడ్ తో పాటు అమర్ సింగ్,బాబు బస్వారాజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విచారణపై జరిపిన పోలీసులు వీరి చెప్పిన వివరాలతో అల్ఫా,జోలం, నగదు స్వాధీనంచేసుకున్నారు. మహారాష్ట్రలోని ఉమెర్గా నుంచి షోలాపూర్ వరకు రూ. 3 కోట్ల విలువైన అలాజోలం స్వాధీనం చేసుకున్నారు. సతారాలో రూ:12,00,000,సతారా లో ఎంఐడీసీ కంపెనీ కార్యాలయంలో రూ 4 కోట్ల విలువైన కెమికల్స్,ఓ కారును బోధన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా పోలీసులను సీపీ అభినందించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీ పిలుపునిచ్చారు.

# మైత్రివనం కాలనీలో కార్పొరేటర్ ముద్దం పాదయాత్ర





సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 27 తెలంగాణ పత్రిక : ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ మైత్రివనం కాలనీలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రజా సమస్యలు తెలుసుకునుట కోసం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మైత్రివనం కాలనీ వాసులు పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంబంధిత అధికారులకు వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ,కాలనీ అధ్యక్షులు జగన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సెక్రెటరీ హనుమంతరావు, జావీద్ బేగ్, నాగేశ్వరరావు, చరణ్, మిస్సెస్ సతీష్ కుమార్,మురళి గౌడ్, సత్యనారాయణ, లక్ష్మణ్ యాదవ్,రాంకీ సూపర్వైజర్ అరుణ, శానిటేషన్ జవాన్ రాజు, ఎలక్ట్రిసిటీ కృష్ణ, ప్రకాష్, మైపాల్ రెడ్డి తదితరు పాల్గొన్నారు. లికనకదుర్గమ్మను దర్శించుకున్న నరసింహ యాదవ్ అమావాస్య పురష్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో అంజయ్య నగర్ రిటైల్ మార్కెట్ లో కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తీర్థ ప్రసాదలు స్వీకరించ ం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్రె జంగయ్య రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ,బుర్రి యాదగిరి,కోమటి బాలరాజ్,నాగేష్,మక్కల నర్సింగరావు, మక్కల అశోక్, డి.నర్సింగ్,డి.రమేష్ తదితరు పాల్గొన్నారు.